

## ఘనంగా ఎన్టీఆర్ శతజయంతి ఉత్సవాలు

వివరాలు లోపలి పేజీల్లో




# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

సోమవారం 29, మే 2022 16 పేజీలు


## ఆ ఎంపీడీఓకి

# ఆత్రమెక్కువ?

అవినీతి సొమ్ము ఆయన చుట్టే తిరుగుతూ ఉండటంతో పైసల మీదున్న ఆత్రుతతో నైతికతను సైతం తాకట్టు పెట్టేస్తున్నారు ఓ ఎంపిడిఓ. ఇసుక రీచ్‌లు అధికంగా ఉన్న మండలంలో కొలువుతీరిన ఆయన అడ్డదారిలో సంపాదించే దిశగా వస్తున్న అవకాశాలను ఏమాత్రం వదులుకోవడంలేదు. జరిగేవి అక్రమాలు అని తెలిసినా అధికారుల ఆదేశాల పేరుతో పైసలు తీసుకొని మరీ అడ్డదారి వ్యవహారాలకు మద్దతుగా నిలుస్తున్న ఆయన ఆదివాసీల మధ్య వైషమ్యాలకు కారణం అవుతున్న పరిస్థితి నెలకొంది.

ప్రభాతవార్త ప్రతినిది, ములుగుజిల్లా



పైకి భయస్తుడిలా నటిస్తూనే అడ్డదారి వ్యవహారాలకు సంపూర్ణ మద్దతును ఇచ్చేస్తూ బాగానే వెనకేసుకుంటున్న ఓ ఎంపిడిఓ తాజాగా టాక్ ఆఫ్‌ది టౌన్‌గా మారిపోయారు. జిల్లాలోనే అత్యధికంగా ఇసుక రీచ్‌లు ఉన్న మండలంలో పనిచేస్తున్న సదరు ఎంపిడిఓ ఇసుక మాఫియాకు మద్దతుగా ఉంటూ ఓ అవినీతి సామ్రాజ్యాన్ని విస్తరించుకుంటూ పోతున్నారు. ఏజెన్సీలో ఇసుక రీచ్‌లకు సంబంధించిన గ్రామసభ నిర్వహణ

2 లో..

- అడ్డదారి సంపాదనపై మక్కువ
- కాసులు కురిపిస్తున్న గ్రామసభ
- సభకు ముందే రూ.50వేలు ఇవ్వాలట
- ఆపై వివాదాలతో ఆయనకు పనిలేదట
- ఆదివాసీలు కొట్టుకు చచ్చినా..
- గిరిజనుల మధ్య చిచ్చురేగినా..
- అక్రమాలు జరుగుతూ ఉన్నా...
- మాఫియాతోనే ఆయన జత..
- తీసుకున్న పైసలకు న్యాయంచేసే దిశగా..
- అడ్డదారి వ్యవహారాలకు మద్దతుగా..
- లక్షల్లో వెనకేసుకోవడమే ఆయన ఘనత



## అభివృద్ధి పథకం రూపంలో ప్రతి ఇంట్లో సిఎం ఉంటారు

### రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు

తొర్రూరు రూరల్, మే28, ప్రభాతవార్త

సంక్షేమ, అభివృద్ధి పథకాల రూపంలో ప్రతి ఇంట్లో సిఎం కేసీఆర్ ఉంటారని రాష్ట్ర పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖమంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు అన్నారు. ఆదివారం మండలంలోని పలు గ్రామాల్లో నిర్వహించిన ఆత్మీయ సమ్మేళనాల్లో మంత్రి పాల్గొని మాట్లాడుతూ.. అంతకుముందు చెర్లపాలెంలో రూ.20లక్షలతో నిర్మించిన గ్రామపంచాయతీ భవనాన్ని ప్రారంభించాడు. అనంతరం అంబేద్కర్ విగ్రహాన్ని ఆవిష్కరించాడు. సిసిరోడ్డు పనులను ప్రారంభించాడు. రాష్ట్రంలో సిఎం కేసీఆర్ అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలు ఇంటింటికి అందాయని వాటిని కార్యకర్తలే ఇంటింటికి తీసుకపోవాలన్నారు. కాంగ్రెస్, బిజెపి పార్టీల కుట్రలను తిప్పికొట్టాలన్నారు. కాళేశ్వరం లాంటి ప్రాజెక్టుల నిర్మాణంతో సాగునీరు పుష్కలంగా లభించి బాగా పంటలు పండాయని దీంతో సిఎం కేసీఆర్ పాలనలో రైతులు రాజుగా మారుతున్నారన్నారు. తెలంగాణ ఏర్పాటైతే కరెంటు ఉండదని, దీపాలు పెట్టుకోవాల్సి వస్తుందని హేళన చేసిన పార్టీల నోరు మూయించేలా 24గంటల ఉచిత కరెంట్ ఇస్తున్న ఘనత సిఎం కేసీఆర్‌కే దక్కుతుందన్నారు. కేంద్రంలో మోడీ సర్కార్ తెలంగాణపై అడుగడుగునా వివక్ష చూపుతుందని మండిపడ్డారు. దేశవ్యాప్తంగా 157మెడికల్ కాలేజిలను మంజూరు చేస్తే తెలంగాణకు ఒక్కటి కేటాయించలేదన్నారు. ప్రతిపక్షాలు సిఎం కేసీఆర్ చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక అడ్డగోలుగా మాట్లాడుతున్నాయని ధ్వజమెత్తారు.

2లో...

రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతు వేదికలను మండల పరిధిలో ఉన్న అన్ని ప్రభుత్వ శాఖలు ఉపయోగించుకోవచ్చు. రైతు సదస్సులు, సమావేశాలకే పరిమితం చేయకుండా వివిధ శాఖల అధికారులు కూడా సమావేశాలు నిర్వహించుకునే విధంగా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని వ్యవసాయశాఖ అధికారులు పేర్కొన్నారు. ఇంత వరకు రైతు వేదికల్లో వ్యవసాయ శాఖకు సంబంధించిన సదస్సులు మాత్రమే నిర్వహించారు. ఇక నుండి మిగిలిన శాఖలకు కూడా వెసులుబాటు కలిగింది.

ప్రభాతవార్త ప్రతినిధి, వరంగల్

2వ పేజీలో...



## శాఖలన్నీ రైతు వేదికలను వినియోగించుకునేలా

# ఆదేశాలు

ఇంత వరకు వ్యవసాయశాఖకే పరిమితం

అన్ని శాఖల అధికారులు సమావేశాలు నిర్వహించుకోవచ్చు

## నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు

8లో...

ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :

నేడు (సోమవారం) జరిగే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు.



8లో...

## ఘనంగా రాష్ట్ర మాజీ సైనికుల ఆత్మీయ సమ్మేళనం

# ఆ ఎంపిడిఓకి ఆత్రమెక్కువ.?

(మొదటి పేజీ తరువాయి..)

ప్రక్రియలో కీలకంగా వ్యవహరించే ఆవకాశం ఉన్న ఆయన అక్కడ అడ్డదారిలో వచ్చే సంపాదనపై మక్కువ పెంచుకున్నారు.ఒక్కో గ్రామసభ నిర్వహణకు సంబందించి ఇసుక మాఫియా ద్వారా రూ.50వేలు తీసుకుంటారనే ఆరోపణలు ఎదుర్కొంటున్న ఆయన ఆయా సభలకు సంబందించిన సమాచారాన్ని దాదాపు గోప్యంగానే ఉంచేందుకే మొగ్గుచూపుతారనే అపవాదును ఎదుర్కొంటున్నారు.

ఇటీవలె ఆ మండలంలో నిబందనలకు విరుద్దంగా అనేక ఇసుక రీచ్‌లకు గ్రామసభలు నిర్వహించేందుకు కొందరు అవినీతి అధికారులు తీసుకున్న అడ్డదారి నిర్ణయం నేపధ్యంలో ఎంపిడిఓ వ్యవహరించిన తీరు ఆయన కలెక్షన్ బాగోతాన్ని వెలుగులోకి తెచ్చింది.పూర్తిస్దాయిలో ఇసిల అనుమతుల ప్రక్రియ జరకుండానే టిఎస్ఎండిసికి చెందిన ఓ అధికారి ఏకపక్షంగా మాఫియాకు అనుకూలంగా తీసుకున్న ఇసుక గ్రామసభల నిర్ణయం వివాదాస్పదం అయింది.అయితే ఆయా గ్రామభల నిర్వహణ విషయంలో అధికారుల ఆదేశాలు ఉన్నాయనే పేరుతో ఎంపిడిఓ హడివిడిగా గ్రామసభలను మమ అనిపించేందుకు పడిన తాపత్రేయం వెనక ఆయన లక్షల్లో వెనకేసుకున్నారనే విషయం పూర్తిస్దాయిలో ప్రచారంలోకి వచ్చేసింది.కొన్ని గ్రామసభల నిర్వహణ పూర్తిగా నిబందనలకు విరుద్దంగా ఉందనే విషయంపై జిల్లా కలెక్టర్‌కు పిర్యాదులు వెళ్లినా ఆ విషయం ఆదివాసీ నేతలు ఎంపిడిఓ దృష్టికి పలుమార్లు తీసుకెళ్ళినా ఆయన అంటీముట్టనట్లుగానే వ్యవహరించారట.

వివాదాస్పద గ్రామసభ సభలకు సంబందించిన సమాచారం ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళే ప్రయత్నం ఏమాత్రం చేయకుండానే మాఫియా వద్ద తీసుకున్న అవినీతి సొమ్ములకు న్యాయంచేసేదిశగా వారికి అనుకూలంగా గ్రామసభలను నిర్వహించేందుకు శతవిధాలుగా ప్రయత్నాలు చేసారు.సామరస్యంగా ఉన్న ప్రాంతాల్లో ముందుగా గ్రామసభలు చేసి వివాదాస్పంగా ఉన్న ప్రాంతాల్లో తర్వాత వీలునుబట్టి చేయాలనే అధికారుల సూచనలు సైతం విస్మరించి కేవలం గ్రామసభకు రూ.50వేలు తీసుకున్నాననే విశ్వాసంతో అక్కడ ఆదివాసీల మద్య వివాదాలు వచ్చినా పర్వాలేదు అనే దోరణితో ఎంపిడిఓ వ్యవహరించిన తీరు అమానవీయం అనే అభిప్రాయాలు వ్యక్తమైయ్యేలా చేసింది.వివాదాస్పదంగా ఉన్న గ్రామసభలు ఉన్నాయనే విషయం తెలిసిన తర్వాతైనా ఎంపిడిఓనే పెద్దన్న పాత్రపోషించి విషయాన్ని జిల్లా కలెక్టర్ ఇతర ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్ళ భాద్యతను విస్మరించి గ్రామసభలు ఎలాగైనా నడపాలనే తాపత్రేయాన్ని ప్రదర్శించడం వల్ల ఇంతకాలం గ్రామసభల మాటున గుట్టుగా సాగిన ఆయన కలెక ్షన్ వ్యవహారం బహిర్గతమైందనే చెప్పాలి.ఏదిఏమైనా గ్రామసభల పేరుతో సదరు ఎంపిడిఓ లక్షలు గడించారు అనేది ప్రచారంలోకి వచ్చింది.

# శాఖలన్నీ రైతు వేదికలను వినియోగించుకునేలా ఆదేశాలు

(మొదటి పేజీ తరువాయి..)

మారుతున్న పరిస్థితులకు అనుగుణంగా వ్యవసాయ రంగంలో అనేక మార్పులకు ప్రభుత్వం శ్రీకారం చుట్టింది. దేశానికి వెన్నుముక రైతు. రైతులు నిరంతరం శ్రమిస్తేనే పంటలు పండుతాయి. తద్వారా ప్రజలకు ప్రయోజనం కలుగుతుంది. పాలకులు రైతులను అన్ని విధాలుగా మంచిగా చూసుకున్నప్పుడే నాలుగు మెతుకులు తినే భాగ్యం ప్రతి ఒక్కరికీ కలుగుతుంది. ఈ నేపథ్యంలో రైతులను సంఘటితం చేసేందుకు రైతులంతా ఒక చోట చేరి వ్యవసాయం, పంటల సాగు తదితర అంశాలు చర్చించుకునే నిమిత్తం తెలంగాణ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా రైతు వేదికలను నిర్మించింది. శాస్త్రవేత్తలతో రైతులకు రైతు వేదికల్లో శిక్షణా కార్యక్రమాలు నిర్వహించి పంటల సాగుపై అవగాహన కల్పిస్తున్నారు. ఎరువులు, క్రిమిసంహారక మందులు ఏ ఏ మోతాదులో వాడాలి, పంటల సాగులో అంతరించాల్సిన పద్ధతులు, పంటల అధిక దిగుబడి సాధనకు సూచనలు తదితర అంశాలపై రైతు వేదికల్లో శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తున్నారు. వ్యవసాయశాఖకు సంబంధించిన కార్యక్రమాలన్నీ మండలాల స్థాయిలో రైతు వేదికల నుండి జరుగుతున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్ర ప్రభుత్వ ఆదేశాల మేరకు రైతు వేదికలను మండల పరిధిలో ఉన్న అన్ని ప్రభుత్వ శాఖలు ఉపయోగించుకోవచ్చు. రైతు సదస్సులు, సమావేశాలకే పరిమితం చేయకుండా వివిధ శాఖల అధికారులు కూడా సమావేశాలు నిర్వహించుకునే విధంగా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసిందని వ్యవసాయశాఖ అధికారులు పేర్కొన్నారు. ఇంత వరకు రైతు వేదికలో ్ల వ్యవసాయ శాఖకు సంబంధించిన సదస్సులు మాత్రమే నిర్వహించారు. ఇక నుండి మిగిలిన శాఖలకు కూడా వెసులుబాటు కలిగింది. వానాకాలం, యాసంగి సీజన్‌లు ప్రారంభమయ్యే సమయంలో, ఆ తరువాత కొద్ది రోజులు మాత్రమే రైతు వేదికలను రైతులు ఉపయోగించుకునే వారు. మిగిలిన రోజుల్లో రైతు వేదికలతో అంతగా పని ఉండడం లేదని గమనించిన ప్రభుత్వం వివిధ శాఖల అధికారులు రైతు వేదికల్లో శాఖాపరమైన సమావేశాలు నిర్వహించుకోవచ్చని ఆదేశించడంతో పూర్తి స్థాయి వినియోగంలోకి రానున్నాయి. రాష్ట్రంలో ఒక్కొక్క రైతు వేదికను రూ. 22 లక్షల వ్యయంతో నిర్మించారు. ముఖ్యమంత్రి కెసిఆర్ 31 అక్టోబర్, 2020న జనగాం జిల్లా కొడకండ్లలో తొలి రైతు వేదిక భవనాన్ని ప్రారంభించారు. ఆ తరువాత రాష్ట్రమంతటా 2604 రైతువేదికలను నిర్మించి ఆయా క్లస్టర్లలో ప్రారంభించారు. ప్రతి ఐదు వేల ఎకరాల సాగు విస్తీర్ణాన్ని వ్యవసాయ క్లస్టర్‌గా విభజించి ఏఈవోలను నియమించి రైతు వేదికలను ప్రభుత్వం ప్రారంభించింది. రైతులు సమావేశాలు నిర్వహించేందుకు వీలుగా వేదికలను నిర్మించి సౌకర్యాలు కూడా కల్పించారు. వీటిల్లో రైతు సమన్వయ సమితి సమావేశాలు కూడా నిర్వహిస్తున్నారు. భూసార పరీక్షలు నిర్వహించి వాటి ఫలితాలు కూడా ఈ వేదికల ద్వారా వెల్లడిస్తారు. పంటల సాగులో రైతుల సందేహాలను నివృతి చేయడంతో పాటు అధిక దిగుబడి సాధనకు అవగాహన కల్పిస్తారు. అంతే కాకుండా ఈ వేదికల నిర్వహణకు గాను ప్రభుత్వం నెలకు రూ. 9 వేలు ఏప్రిల్, 2022 నుండి అందజేస్తుంది. విద్యుత్ బిల్లుల చెల్లింపు, రైతు సదస్సుల నిర్వహణ తదితర ఖర్చుల నిమిత్తం ఈ పైకాన్ని వినియోగిస్తారు. మండల కేంద్రాల్లో వివిధ ప్రభుత్వ కార్యాలయాలు ఉన్నాయి. సమావేశాల నిర్వహణకు పలు సందర్భాల్లో ఇబ్బందులు కలుగుతున్నాయి. ఈ క్రమంలో విశాలంగా ఉన్న రైతు వేదికల్లో సమావేశాలు నిర్వహించుకునేందుకు వీలుగా ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. కుర్చీలు, ఫ్యాన్లు, మరుగుదొడ్లు తదితర సౌకర్యాలు ఉండడంతో వివిధ శాఖల అధికారులు పూర్తి స్థాయిలో రైతు వేదికలను ఉపయోగించుకోవచ్చు. వ్యవసాయ విస్తరణాధికారులు(ఏఈవో) రైతు వేదికల వద్ద నిత్యం అందుబాటులో ఉంటారు. రైతులకు సూచనలు, సలహాలు ఇస్తూ వ్యవసాయశాఖ కార్యక్రమాలను నిర్వహిస్తున్నారు.

# అభివృద్ధి సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

**-పోడు భూముల పేరుతో రాజకీయాలు**

**-సీఎం కేసీఆర్ కృషితో జూన్ 24 నుండి పోడు పట్టాలు**

**-ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే రేగా కాంతారావు**

**మణుగూరు, ప్రభాతవార్త, మే 28ః**

అన్ని రకాల అభివృద్ధి, సంక్షేమమే బీఆర్ఎస్ ప్రభుత్వం ధ్యేయం అని, కొంత మంది పోడు భూముల పేరుతో జిల్లాలో రాజకీయాలు చేస్తున్నారని, సీఎం కేసీఆర్ కృషితో జూన్ 24 నుండి గిరిజనులకు పోడు పట్టాలు పంపిణీ చేయడం జరుగుతుందని ప్రభుత్వ విప్, పినపాక ఎమ్మెల్యే, బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు రేగా కాంతారావు అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో పాల్గొని మాట్లాడారు. సీఎం కేసీఆర్ అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లలా భావించి అన్ని వర్గాలకు ఆమోదయోగ్యమైన పరిపాలన అందిస్తున్నట్లు తెలిపారు. ఇప్పటికే గిరిజనులు సాగుచేసుకుంటున్న పోడు భూములకు పట్టాలు ఇస్తామని సర్వేలు కూడా పూర్తయిందన్నారు. దేశంలోనే తెలంగాణ రాష్ట్రం అభివృద్ధిలో ముందుందన్నారు. జూన్ 24 నుండి 30 వరకు రాష్ట్రంలో గిరిజనులకు సీఎం కేసీఆర్ చేతుల మీదుగా పోడు భూములకు పట్టాలు పంపిణీ చేయనున్నారు. కొందరు పోడు భూముల పేరుతో కొత్త రాజకీయాలు చేస్తున్నారని, కొత్తగూడెంలో చేసింది పోడుయాత్ర కాదని పాదయాత్ర అని విమర్శించారు. సీఎం కేసీఆర్‌ను విమర్శించే స్థాయి పొంగులేటికి లేదన్నారు. రాష్ట్ర అభివృద్ధిని చూసి ఓర్వలేని నీతిమాలిన మాటలు మాట్లాడుతున్నారన్నారు. జిల్లాలో పోడుదారులకు పట్టా పాసుపుస్తకాలు జిల్లా కార్యాలయంలో సిద్ధంగా ఉన్నాయన్నారు. ఈ విలేకరుల సమావేశంలో మణుగూరు జడ్పీటీసీ పోశం నర్సింహారావు, పీఏసీఎస్ అధ్యక్షులు కుర్రి నాగేశ్వరరావు, మండల, పట్టణ బీఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు ముత్యం బాబు, అడపా అప్పారావు, టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు, రైతు సమన్వయ సమితి అధ్యక్షులు వెంకట్‌రెడ్డి, బొలిశెట్టి నవీన్‌బాబు తదితరులు పాల్గొన్నారు.

# అభివృద్ధిపథకం రూపంలో ప్రతి ఇంట్లో సిఎం ఉంటాడు

(మొదటి పేజీ తరువాయి..)

బిఆర్ఎస్ ప్రభుత్వం తొమ్మిదేండ్ల పాలనలో చేపట్టిన అభివృద్ధి, అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకేళ్లేందుకు, కార్యకర్తల కష్టసుఖాలు తెలుసుకోవడం కోసమే ఈ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు. తెలంగాణ ఉద్యమంలో ఏవిధంగా పాల్గొని రాష్ట్రాన్ని సాదించుకున్నామో అదే తరహాలో బిఆర్ఎస్ పార్టీని మూడోవసారి అధికారంలోకి తీసుకోచ్చేందుకు పార్టీశ్రేణులు కలసికట్టుగా పనిచేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి తూర్పాటా చిన్నఅంజయ్య, జెడ్పిటిసి మంగళపల్లి శ్రీనివాస్, అనుమాండ్ల దేవెందర్, పసుమర్తి సీతారాములు, చిదిరాల చంద్రయ్య, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# రామనామంతో మారుమోగిన భద్రాద్రి

**-నేత్రానంద పర్వంగా రామయ్య కళ్యాణం**

**-అధిక సంఖ్యలో వీక్షించిన భక్తజనం**

**భద్రాచలంకల్చరల్, ప్రభాతవార్త :**



భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారిని దర్శించుకునేందుకు ఆదివారం భక్తులు పోటెత్తారు. ఆదివారం సెలవుదినం కావడంతో అనేక మంది భక్తులు శ్రీసీతారామలక్ష్మణుల దర్శనానికై భద్రాచలం విచ్చేసారు. వీరి రాకతో భద్రాద్రి పురవీధులంతా రామనామంతో మారుమ్రోగింది. కాగా అర్చక స్వాములు ఉదయం నుండే శ్రీసీతారాములకు ప్రత్యేక పూజలు నిర్వహించారు. అర్చకస్వాములు వేకువ జాముననే దేవస్థానానికి చేరుకుని శ్రీస్వామి వారి ఆలయ తలుపులు తెరిచి సుప్రభాత సేవ, విశ్వక్సేన ఆరాధన, పుణ్యాహవచనం తంతును నిర్వహించారు. ముందుగా పవిత్ర గౌతమీ నదీ నుండి మేళతాళాలు, మంగళవాయిద్యాలు, వేదమంత్రాల నడుమ తీర్థపు బిందెలో జలాలను తీసుకుని వచ్చి శ్రీస్వామి వార్ల మూలవరులను శుభ్రపరిచారు. ప్రత్యేక పూజా కార్యక్రమాల అనంతరం శ్రీస్వామి వారి ఉత్సవమూర్తులను భక్తుల జయ జయ ధ్వానాల నడుమ బేడా మండపానికి తీసుకుని వచ్చారు. అర్చకస్వాములు అమరవాది మురళీకృష్ణమాచార్యులు,అమరవాది కృష్ణమాచార్యులు శ్రీకాంత్ కళ్యాణ తంతు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ముందుగా అర్చక స్వాములు భద్రాచల శ్రీసీతారామచంద్రస్వామి వారి జీవిత చరిత్రను, క్షేత్ర మహత్యాన్ని భక్తులకు వివరించారు. కళ్యాణం జరుగుతున్నంత సేపు భక్తజనులంతా కళ్ళార్పకుండా చూస్తూ తరలించారు. కళ్యాణంలో పాల్గొన్న వారికి దేవస్థాన సిబ్బంది కళ్యాణలడ్డూ, శ్రీస్వామి వారి వస్త్రాలు, అక్షతలు పంపిణీ చేశారు.

**-భక్తులతో కిక్కిరిసిన భద్రాచలం**

భద్రాచలం శ్రీసీతారామచంద్రస్వామి వారి ఆదివారం అధిక సంఖ్యలో భక్తులు దర్శించుకున్నారు. అనేక మంది భక్తులు ఉదయం శ్రీస్వామి వారి సన్నిధిలో సుప్రభాత సేవ, అంతరాలయంలో అర్చన, శ్రీస్వామి వారి కళ్యాణ పాదములకు అభిషేకం (భద్రుని కోవెలలో), శ్రీస్వామి వారి మూలవరులకు సువర్ణ తులసీ అష్టోత్తర శతనామార్చన, దేవస్థానం ఆవరణంలోని శ్రీఆంజనేయ స్వామి వారి ఆలయం వద్ద శ్రీరామ రక్షా పూజ, సాయంత్రం పవళింపు సేవా కార్యక్రమాల్లో పాల్గొన్నారు. అదేవిధంగా దేవస్థానం ప్రాంగణంలోని అనుబంధ ఆలయమైన శ్రీలక్ష్మీతాయారమ్మ వారిని భక్తులు దర్శించుకున్నారు. వీరి రాకతో భద్రాద్రి శ్రీసీతారామచంద్రస్వామి వారి దేవస్థానం పరిసర ప్రాంగణం, పురవీధులు శ్రీరామ .. జయ రామ .. జయజయ రామ .. అనే నామస్మరణతో మారుమ్రోగాయి. భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలుగకుండా భక్తులందరూ కూడా శ్రీస్వామి వారిని కన్నులారా దర్శించుకునేందుకు దేవస్థాన అధికారులు, సిబ్బంది ప్రత్యేక ఏర్పాట్లను నిర్వహించారు. శ్రీస్వామి వారి దర్శనానికై క్యూలైన్‌లలో ఉన్న భక్తులకు దేవస్థాన సిబ్బంది మంచినీటి సౌకర్యం కలిస్తూ ఎప్పటికప్పుడు మంచినీటి సరఫరా చేశారు. ఈ ఏర్పాట్లను కార్యనిర్వహణాధికారి (ఈవో) ఆర్.రమాదేవీ పర్యవేక్షించారు. అధికారులందరూ భక్తుల భద్రత దృష్ట్యా ఎప్పటికప్పుడు అప్రమత్తంగా ఉండేలా శ్రీస్వామి వారి అంతరాలయంలో ఉండి సిబ్బందికి పలు సూచనలు చేశారు. కార్యనిర్వహణాధికారి ఆర్.రమాదేవీ భక్తులందరికి సులువుగా దర్శనం కలిగేలా చర్యలు తీసుకోవడం పట్ల భక్తజనం హర్షం వ్యక్తం చేశారు. సుదూర ప్రాంతాల నుండి వాహనాలలో వచ్చే భక్తుల సౌకర్యార్థం ట్రాఫిక్ సిబ్బంది ప్రత్యేక పార్కింగ్ స్థలాన్ని ఏర్పాటు చేశారు. వాహనదారుల వలన పాదచారులకు ఎటువంటి ఇబ్బందులు కలుగకుండా పటిష్ట చర్యలు చేపట్టారు.

# ఉరివేసుకుని యువకుడి ఆత్మహత్య

**రఘునాథపల్లి, మే28 ప్రభాతవార్త :**
ఆన్‌లైన్ గేమ్ వలన ఓ యువకుడు ఉరివేసుకుని నిండుప్రాణాన్ని బలితీసుకున్న సంఘటన మండలకేంద్రంలో చోటుచేసుకుంది. మృతుడి బంధువులు, పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం భువనగిరి యాదాద్రి జిల్లా యాదాద్రి మండలం చిన్నకందుకూరు గ్రామానికిచెందిన నమిలే పాండు కుమారుడు డిగ్రీ మొదటి సంవత్సరం చదువుతున్న నమిలే సాయితేజ(20) గత కొద్దిరోజులుగా ఆన్‌లైన్ గేమ్, లోన్ ఆప్స్‌కు బానిస అయ్యి అప్పులపాలు కాగా తండ్రి పాండు ఈవిషయమై కుమారుడు సాయితేజను మందలించాడు. దీంతో తీవ్ర మనస్థాపానికి గురైన సాయితేజ ఈనెల 25న ఇంట్లోనుంచి బైక్ తీసుకుని బయలుదేరి వెళ్లిపోయాడు. దీనిపై సాయితేజ తండ్రి కుమారుడు కనిపించడం లేదంటూ యాదాద్రి పోలీస్‌స్టేషన్‌లో మిస్సింగ్ కేసు నమోదు చేశారు. కేసు నమోదు చేసుకున్న యాదాద్రి పోలీసులు సెల్‌ఫోన్ ఆధారంగా యువకుడు రఘునాథపల్లి పోలీస్‌స్టేషన్ శివారులో ఉన్నట్లుగా గుర్తించారు. దీంతో మృతుడి తండ్రి, బంధువులతో కలిసి



రఘునాథపల్లి పోలీస్‌స్టేషన్‌కు చేరుకుని పరిస్థితి వివరించగా ఆదివారం ఉదయం పోలీసులు వారి బంధువులతో కలిసి పోలీస్‌స్టేషన్ శివారులోగల జామాయిల్ తోటవద్దకు వెళ్లి చూడగా బైక్ పక్కన పార్క్ చేసి జామాయిల్‌చెట్టుకు ఉరివేసుకుని చనిపోయి ఉంటాడని గుర్తించారు. పోలీసులు యువకుడి మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం జనగామ జిల్లా ఆస్పత్రికి తరలించారు. మృతుడి తండ్రి ఫిర్యాదు మేరకు పోలీసులు కేసునమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

## గోపాలమిత్ర సమస్యల పరిష్కారంకై వినతి పత్రం

### పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్‌ను కలిసిన గోపాలమిత్రలు



**ములుగు, మే 28, ప్రభాతవార్త :**
కరీంనగర్ జిల్లాలో తెలంగాణ రాష్ట్ర పశుగణాభివృద్ధి సంస్థ చైర్మన్ ను వివిధ జిల్లాల గోపాలమిత్రలు కలిసి తమ సమస్యలను పరిష్కరించాలంటూ వినతి పత్రం అందజేశారు. గత 23 సంవత్సరాలుగా రాష్ట్రంలో పశగణాభివృద్ధి సంస్థ ద్వారా గ్రామాలలో పశు పోషకులకు, పాడి పశువులకు రైతుల ఇంటి ముందే కృత్రిమ గర్భదారణ చేస్తూ సేవలందిస్తూ మేలు జాతి దూడల అభివృద్ధి చేస్తూ పాల ఉత్పత్తిని పెంచుతున్నామని తెలిపారు. అలాగే పశువుల అన్ని రకాల అనారోగ్య సమస్యలు తీర్చుడంలో సేవలందిస్తున్నామని వారు పేర్కొన్నారు. ఇంతగా సేవ చేస్తున్న తమకు గౌరవ వేతనం రూ. 3500 ల నుండి రూ. 8500 వరకు పెంచి, 30 శాతం పీఆర్సీ కూడా ప్రకటించినందుకు తామంతా రుణపడి ఉంటామని వారు తెలిపారు. అలాగే 23 సంవత్సరాల అనుభవాన్ని మరియు మా యొక్క వయస్సును మానవతా ధృక్పందంతో ఆలోచించి మమ్మల్ని పశుసంవర్ధక శాఖలో శాశ్వత ఉద్యోగులుగా గుర్తించగలరని కోరుతున్నామని వినతి పత్రంలో పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కమిటీ అధ్యక్షులు మారబోయిన రవీందర్, వివిధ జిల్లాల గోపాలమిత్రలు లక్ష్మీనారాయణ, మధు, చారి, సాంబశివ రావు, నర్సింహ, సుమన్, సత్యనారాయణ, మహేశ్, తిరుమల రాజేశం, తిరుపతి, రాంరెడ్డి, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.

## తండ్రికి తలకొరివి పెట్టిన కూతురు



**ములుగు, మే 28, ప్రభాతవార్త :**
ములుగు మండలంలోని మల్లంపల్లి గ్రామపంచాయతీ పరిధిలోని మంచినీళ్ల పల్లె గ్రామంలో తండ్రి మరణిస్తే కుమార్తె తలికొరివి పెట్టింది. అంకం భాస్కర్ (52) అనారోగ్యంతో గత కొద్ది రోజులుగా బాధపడుతూ ఉండగా ఎంజీఎం లో చికిత్స పొందుతూ శనివారం రాత్రి మరణించింది. మృతుడి భార్య లక్ష్మీతోపాటు కుమార్తె స్వప్న మృతదేహాన్ని స్వగ్రామానికి తరలించి అంత్యక్రియలు నిర్వహించారు. దీంతో ఆ గ్రామంలో కన్న కూతురే తలకొరివి పెట్టడంతో కొడుకు లేని లోటును తీర్చిన ఆడపిల్ల అని సమాజానికి తెలియజేశారు.

## వడదెబ్బతో వ్యక్తి మృతి

**మరిపెడ, మే28, ప్రభాతవార్త**



వడదెబ్బతో ఒకరు మృతిచెందిన సంఘటన మున్సిపాలిటి కేంద్రంలో ఆదివారం చోటుచేసుకుంది. స్థానికులు, కుటుంబ సభ్యులు తెలిపిన వివరాల ప్రకారం.. మున్సిపాలిటి కేంద్రంలోని పూలబజార్‌కు చెందిన మహ్మద్ అబ్దుల్ అజీజ్(40) మున్సిపాలిటి కేంద్రంలో పాన్‌షాప్ నడుపుకుంటూ జివనం కొనసాగిస్తున్నాడు. ఈక్రమంలోనే శుక్రవారం సాయంత్రం ఎండతీవ్రతకు వడదెబ్బ సొకడంతో ఇంటికి వెళ్లి స్పృహతప్పి పడిపొయాడు. అదిగమనించిన కుటుంబ సభ్యులు ఆర్ఎంపి వైద్యుడి వద్దకు తీసుకెళ్లగా సిరియస్‌గా ఉందని ఖమ్మం తీసుకెళ్లాలని సూచించడంతో ఖమ్మం వెళ్లగా అక్కడి వైద్యులు మెరుగైన వైద్యం కోసం హైద్రాబాద్ తీసుకవెళ్లండని తెలుపగా హైద్రాబాద్ గాంధీ హాస్పిటల్‌లో అడ్మిట్ చేపించారు. ఆదివారం 10గంటలకు మృతిచెందారని డాక్టర్లు తెలిపారు. మృతునికి బార్య, ఇద్దరు కుమార్తెలు, ఒక కుమారుడు ఉన్నారు.

## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

**నర్సంపేట, మే 28, ప్రభాతవార్త**



గుండెపోటుతో మృతిచెందిన మున్నూరుకాపు కుల బాంధవులు, వరంగల్ జిల్లా అధ్యక్షులు నర్సంపేట పట్టణ వాస్తవ్యులు దామెరశెట్టి ఉత్తరయ్య సోదరుడు దామెరశెట్టి సోమయ్య(80) మృతి పట్ల ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి సంతాపాన్ని వ్యక్తం చేశారు. వారి భౌతిక కాయాన్ని సందర్శించి నివాళ్లర్పించారు. అనంతరం వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఎమ్మెల్యే వెంట బిఆర్ఎస్ పట్టణ నాయకులు, ప్రజాప్రతినిధులు తదితరులు ఉన్నారు.

## నందమూరి తారక రామారావు శత జయంతి వేడుకలో పాల్గొన్న ఎమ్మెల్యే



**ఖానాపురం, మే 28, ప్రభాతవార్త**
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి వర్యులు,సినీ నటుడు స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు శత జయంతి సంధర్భంగా అశోక్‌నగర్ గ్రామంలోని వారి విగ్రహానికి పూలమాల వేసిన శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో ఓడిపిఎంఎస్ చైరమన్, ఖానాపురం మండల ఎంపిపి,వైస్ ఎంపిపి, స్థానిక సర్పంచ్, ఇతర నాయకులు పాల్గొన్నారు.

**జయంతిని సందర్భంగా అన్నదానం..**

నందమూరి తారకరామారావు శతజయంతి వేడుకల సందర్భంగా మండల కేంద్రంలో గోనుగుంట్ల పెద్దారావు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో నందమూరి అభిమానులతో పాటు తెలుగు దేశం పార్టీ కార్యకర్తలతో పాటు పలువురు పాల్గొన్నారు.

# నేరాలు-దారుణాలు

## ప్రమాదవశాత్తు రైలునుంచి జారిపడి వ్యక్తికి తీవ్రగాయాలు



**జనగామ, మే28 ప్రభాతవార్త :**
జనగామ మండలం పెంబర్తి రైల్వేస్టేషన్‌లో దానపూర్ ఎక్స్‌ప్రెస్ రైలునుంచి ప్రమాదవశాత్తు ఉత్తర్‌ప్రదేశ్‌కు చెందిన ఎండి.అనాస్(18) రైలునుంచి జారిపడగా కాళ్లకు తీవ్రగాయాలు అయ్యాయి. దీంతో జనగామకు చెందిన 108సిబ్బంది అక్కడికి చేరుకుని రైల్వే ట్రాక్‌నుంచి అతడిని సురక్షితమైన ప్లాట్‌ఫామ్ మీదకు చేర్చి ప్రాథమిక చికిత్స అనంతరం అతడిని ఆంబులెన్స్ ద్వారా జనగామ జిల్లా ఆస్పత్రికి తరలించారు. కాగా, అనాస్ పరిస్థితి విషమంగా ఉందని తెలిపారు.

## రైలునుంచి జారిపడి వ్యక్తికి తీవ్రగాయాలు

**చిల్పూర్, మే28 ప్రభాతవార్త :**



చిల్పూర్ మండలం నష్కల్ రైల్వేస్టేషన్ సమీపంలోగల బ్రిడ్జిపై వద్ద రైలునుంచి రాజేంద్ర కజోడికా(28) అనే మధ్యప్రదేశ్‌లోని సాలిపుర మరాతా గ్రామానికిచెందిన వ్యక్తి బ్రిడ్జిలో జారిపడి తీవ్రగాయాలు అయ్యాయి. స్టేషన్‌ఘన్‌పూర్‌కు చెందిన 108సిబ్బంది రైలుపట్టాల నుంచి వెళ్లి తీవ్రంగా గాయపడిన వ్యక్తిని ప్రాథమిక చికిత్సకోసం అంబులెన్స్ ద్వారా వరంగల్ ఎంజీఎంకు తరలించారు. ప్రస్తుతం గాయపడిన వ్యక్తి పరిస్థితి నిలకగడగా ఉందని తెలిపారు.

## రేపు రెడ్‌క్రాస్ ఆధ్వర్యంలో రక్తదానశిబిరం

**జనగామ, మే28 ప్రభాతవార్త :**
ఈనెల 30న మంగళవారం రోజున రెడ్‌క్రాస్ సొసైటీ జనగామ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జనగామ జిల్లా ఆస్పత్రి ఆవరణలోగల రక్తనిధి కేంద్రంలో రక్తదాన శిబిరం ఏర్పాటు చేసినట్లు సొసైటీ చైర్మన్ డా.డి.లవకుమార్‌రెడ్డి తెలిపారు. వేసవికాలంలో అవసరార్తులకు కావాల్సిన రక్తం లభంచని ఈ పరిస్థితులలో రక్తదానం చేయడం త్యాగ నిరతికి తార్కాణం అన్నారు. ఆరోగ్యవంతులైన 18సంవత్సరాల నుంచి 60సంవత్సరాల వయసుగల స్త్రీ, పురుషులు అందరు రక్తదానం చేయవచ్చునని తెలిపారు. రెడ్ క్రాస్ సొసైటీ ప్రెసిడెంట్, జిల్లాకలెక్టర్ శివలింగయ్య శిబిరాన్ని ప్రారంభించి రక్తదాతలకు సర్టిఫికెట్స్ ప్రధానం చేస్తారని ఆయన తెలిపారు. రెడ్‌క్రాస్ సొసైటీ సభ్యులు, అభిమానులు, రక్తదాతలు అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని కోరారు.




# గ్రామీణ వైద్యుల జిల్లా కమిటీలో మండలానికి కీలక పదవులు

మల్హర్‌రావు, మే 28, ప్రభాతవార్త

తెలంగాణ ఆర్ఎంపి, పిఎంపి వేల్ఫేర్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు కత్తి సంపత్ అధ్యక్షతన ఆదివారం జిల్లా కేంద్రంలోని కొమురయ్య భవనంలో మొదటి కార్యవర్గ సమావేశాన్ని నిర్వహించారు. ఈసమావేశంలో జిల్లా అధ్యక్షుడు కత్తి సంపత్ మల్హర్‌రావు మండల గ్రామీణ వైద్యులకు పలు కీలక పదవులను కట్టబెట్టారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఉపాధ్యక్షునిగా రెండవ సారి మండలకేంద్రమైన తాడిచర్ల గ్రామానికి చెందిన చింతల కుమార్ యాదవ్, జిల్లా సంయుక్త కార్యదర్శిగా ముడిత నపెల్లి ప్రభాకర్, మల్లారం గ్రామానికి చెందిన లింగన్నపేట శ్రీనాథ్‌ను జిల్లా కార్యవర్గ సభ్యునిగా నియామకం చేసినట్లు తెలిపారు. ఈకార్యక్రమంలో జిల్లా మాజీ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, మాజీ ప్రధాన కార్యదర్శి దొడ్ల అశోక్, మండల అధ్యక్షుడు కుక్కడపు అశోక్, సీనియర్ వైద్యులు దేవి భూమయ్య, సత్యనారాయణ, సాంభయ్య, చారి పాల్గొన్నారు.





## దేశంలో ఎనలేని పార్టీ బిఆర్ఎస్

-ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి

-బిఆర్ఎస్ బలగాన్ని చాటేందుకే ఆత్మీయ సమ్మేళనం

-బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి

రేగొండ, మే 28, ప్రభాతవార్త

బిఆర్ఎస్ పార్టీ నాయకులు, కార్యకర్తల బలగాన్ని చాటి చెప్పేందుకే తాము ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణా రెడ్డి అన్నారు. రేగొండ మండలకేంద్రంలోని ఎస్ఎల్ఎన్ గార్డెన్‌లో బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షురాలు గండ్ర జ్యోతి అధ్యక్షతన బిఆర్ఎస్ పార్టీ ఆత్మీయ సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ప్రజల్లో బిఆర్ఎస్‌కు ఉన్న ఆదరణను చూసి జీర్ణించుకోలేని స్థితిలో బిజెపి, కాంగ్రెస్ ఇతర పార్టీలు ఉన్నాయన్నారు. ప్రభుత్వం ప్రవేశపెట్టిన సంక్షేమ పథకాలను దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. ఈకార్యక్రమంలో ఎంపిపి పున్నం లక్ష్మీ-రవి, జడ్పీటీసీ సాయిని విజయ, వైస్ ఎంపిపి కుందురు ఉమారాణి-విద్యాసాగర్ రెడ్డి, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు అంకం రాజేందర్, రైతు సమన్వయ కమిటీ మండల అధ్యక్షుడు మటికే సంతోష్, పిఏసిఎస్ ఛైర్మన్ నడిపెల్లి విజ్జన్‌రావు, రైతుబంధు కో-ఆర్డినేటర్ హింగే మహేందర్ రావు, జడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు ఎండి రహీం పాషా, జిల్లా సీనియర్ నాయకులు మోడెం ఉమేష్ గౌడ్, సర్పంచ్‌ల ఫోరం అధ్యక్షుడు దాసరి నారాయణ రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటీసీలు, గ్రామ కమిటీ అధ్యక్షులు, కార్యకర్తలు, అనుబంధ సంఘ నాయకులు కానుగంటి శ్రీనివాస్, అమ్ముల రాజయ్య, పట్టెం శంకర్, స్థానిక అధ్యక్షుడు కోలేపాక భిక్షపతి, రమేష్, కుమారస్వామి, కట్ల మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# విద్య నేర్పిన బడికి విరాళం



మొగుళ్లపల్లి, మే 28, ప్రభాతవార్త

ఓనమాలు నేర్పిన పాఠశాల అభివృద్ధి కొరకు లక్ష్మీపురం గ్రామానికి చెందిన పాఠశాల పూర్వపు విద్యార్థి చందుపట్ల రఘోత్తంత రెడ్డి తన తండ్రి మహేందర్ రెడ్డి జ్ఞాపకార్థం రూ.5లక్షల విరాళం ఇస్తున్నట్లు ప్రకటించారు. ఆదివారం మండలకేంద్రంలోని జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో 1987-88లో 10వ తరగతి చదువుకున్న పూర్వ విద్యార్థులు ఆదివారం పాఠశాలలో కలుసుకొని నాటి జ్ఞాపకాలను గుర్తు చేసుకొని ఆత్మీయతను చాటుకున్నారు. చదువు చెప్పిన గురువులను ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు తిరుపతా చార్యులు, సంపెల్లి మోహన్ రావు, వెంకటరాం నర్సయ్య, వెంకటమల్లు, సాంభయ్య, నాగరాజు, స్థానిక సర్పంచ్ మోటె ధర్మారావు, ప్రధానోపాధ్యాయులు రమేష్, విద్యార్థులు పడిదల బాపురావు, గడ్డం రవి, పడిదల స్వామి రావు, బొల్లేని రాజ్ కుమార్, సదాశివుడు, వెంకటేశ్వర రావు, శ్రీనివాస్‌తో పాటు 80మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# ఓటమి భయంతో ఎన్నికలు నిర్వహించని ప్రభుత్వం

భూపాలపల్లి, మే28, ప్రభాతవార్త

ఓటమి భయంతో సింగరేణిలో గుర్తింపు సంఘం ఎన్నికలు నిర్వహించటం లేదని ఐఎన్‌టియుసి భూపాలపల్లి బ్రాంచి వైస్ ప్రసిడెంట్ జోగ బుచ్చయ్య ఆరోపించారు. భూపాలపల్లి పట్టణంలో ఆదివారం విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సింగరేణిలో కార్మికులు టీబీజీకేఎస్ పట్ల వ్యతిరేకత ప్రదర్శిస్తున్నారని, ఎప్పుడు ఎన్నికలు నిర్వహించినా టీబీజీకేఎస్‌ను ఓడించటకు సిద్ధంగా ఉన్నందున ఎన్నికలు నిర్వహించటకు ముందుకు రావటం లేదని అన్నారు. ఎన్నికల తేదీ ప్రకటించని పక్షంలో జాతీయ సంఘాలకు సమాన ప్రాతినిధ్యం కల్పించాలని యాజమాన్యంను డిమాండ్ చేశారు. దేశంలోని బొగ్గు రంగ పరిశ్రమను కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం అమ్మివేయాలని ప్రయత్నాలను ముమ్మరం చేస్తున్న క్రమంలో సింగరేణి సంస్థను ప్రవేటీకరణ చేసి లాభం పొందాలని తెలంగాణ సర్కార్ చూస్తుందని ఆరోపించారు. రాష్ట్ర ప్రభుత్వం సింగరేణి ఆర్థిక వనరులను ప్రభుత్వ అవసరాలకు వాడుకుంటూ వేలకోట్లు చెల్లించకుండా నూతన గనులను చేపట్టకుండా దివాలా తీయించి ప్రవేట్ వారికి అప్పగించటకు సిద్ధంగా ఉన్నారు. సింగరేణి సంస్థ మనుగడ, కార్మికుల వేతన ఒప్పందంలో జాప్యంను నిరసిస్తూ సమ్మెకు సిద్ధం కావాలని బుచ్చయ్య కోరారు. ఈ సమావేశంలో డిప్యూటీ జనరల్ సెక్రటరి రఘు పతి రెడ్డి, పిట్ సెక్రటరి బండి శ్రీనివాస్, నాయకులు రాములు, శ్రీనివాస్ పాల్గొన్నారు.

## రైతులకు సబ్సిడీపై జీలుగ విత్తనాలు

మహాముత్తారం, మే 28, ప్రభాతవార్త

రైతుల యొక్క భూసారం పెంపొందించుటకు గాను జీలుగ విత్తనాలు సబ్సిడీపై మహాముత్తారం పిఏసిఎస్‌లో 80క్వింటాళ్ల అందుబాటులో ఉంచడం జరిగిందని మండల వ్యవసాయాధికారి కె.సతీష్ ఆదివారం ప్రకటనలో పేర్కొన్నారు. 30కిలోల బస్తా ధర రూ.2,407, సబ్సిడీ రూ.1564.80లు పోను రైతు 842.70 చెల్లించ వలసి ఉంటుందని తెలిపారు. కావలసిన రైతులు ఆధార్, పట్టాపాస్ పుస్తకంతో గ్రామ సమీపంలోని రైతువేదికలో వ్యవసాయ విస్తరణాధికారి(ఏఈఓ) వద్ద పర్మిట్ తీసుకొని, అట్టి పర్మిట్‌తో పిఏసిఎస్ వద్ద డబ్బులు చెల్లించి బస్తాలు తీసుకోవాలని తెలిపారు. పర్మిట్ తీసుకున్న రోజే బస్తాలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. తరువాత రోజున బస్తాల కోసం వెలితే పర్మిట్ నంబర్ పని చేయదన్నారు. కావున సంబంధిత రైతులు ఇట్టి అవకాశాన్ని సద్వినియోగ పర్చుకోవాలని కోరారు.

## ఆకాష్‌ను సన్మానించిన గంగారం యువత



కాటారం, మే 28, ప్రభాతవార్త

పాలిసెట్ ప్రవేశ పరీక్ష 2023 ఎంబైపీసీ విభాగంలో 116/120మార్కులతో రాష్ట్ర స్థాయిలో మొదటి స్థానం సాధించిన గంగారంకు చీర్ల ఆకాష్‌ను గంగారం గ్రామ యువత ఆధ్వర్యంలో శాలువా, పూలబోకేతో ఆదివారం ఘనంగా సన్మానించారు. సన్మాన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా తాటిపాముల స్వామి హాజరై ఆకాష్‌ని అభినందించజేశారు. ఈకార్యక్రమంలో గంగారం గ్రామ యువత అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## జూన్ 10న లోక్ అదాలత్

భూపాలపల్లి, మే28, ప్రభాతవార్త

భూపాలపల్లి పోలీస్‌స్టేషన్ పరిధిలో జూన్ 10వ తారీఖున కోర్టులో నేషనల్ లోక్ అదాలత్ నిర్వహించటం జరుగుతుందని సీఐ రాంనర్సింహారెడ్డి ఆదివారం విడుదల చేసిన ప్రకటనలో తెలిపారు. యాక్సిడెంట్, కొట్టుకున్న, చీటింగ్, భూతగాదాలు, వివాహ బంధాలు, దొంగతనాలు వంటి కేసుల విషయంలో జూన్ 1 నుండి 10వ తారీఖు వరకు ఇరు వర్గాలు రాజీ చేసుకునే అవకాశం ఉందన్నారు. ఈ లోక్ అదాలత్‌లో కేసులను క్లోజ్ చేసుకునే అవకాశం ఉన్నందున ప్రతి ఒక్కరు సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

## పట్టణంలో వాహన తనిఖీలు

భూపాలపల్లి రూరల్, మే 28, ప్రభాతవార్త

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ బొమ్మ వద్ద భూపాలపల్లి సిఐ రామ నరసింహ రెడ్డి ఆధ్వర్యంలో ఆదివారం రాత్రి వాహన తనిఖీలను చేపట్టారు. నంబర్ ప్లేట్లు లేని వాహనాలను స్టేషన్‌కు తరలించి ద్విచక్ర వాహనదారులకు కౌన్సిలింగ్ నిర్వహించారు.



ఈతనిఖీల్లో ఎస్ఐ ప్రశాంత్, హెడ్ కానిస్టేబుల్ శ్రీనివాస్, కానిస్టేబుళ్లు మధుసూదన్, వెంకట్ రెడ్డి, శ్రీను పాల్గొన్నారు.




# వృద్ధునికి అండగా నిలిచిన పోలీసులు



**రాయపర్తి, మే 28, ప్రభాతవార్త**

మండల కేంద్రానికి చెందిన చిన్నాల కొమురయ్య అనే వృద్దుని యావత్ ఆస్తిని తన బావమరుదులు పంచుకొని అర్ధంతరంగా అంగడి సమీపంలోని నిర్మానుష ప్రాంతంలో వదిలేసి వెళ్లగా కొమురయ్య విషాద గాథను తెలుసుకున్న వర్దన్నపేట సిఐ గడ్డం సదన్‌కుమార్ వెంటనే స్పందించి ఘటన స్థలానికి వెళ్లి వృద్దిని ఇంటికి తరళించారు. కొమురయ్యకు సపర్యాలు చేసి కొత్తబట్టలు ఇచ్చారు. తన బావమరుదులు చందు పెద్ద సాయిలు, చందు కొమురయ్య, చందు పర్వతాలకు కౌన్సిలింగ్ ఇచ్చారు. నేటి నుండి వృద్దుని బాగోగుల బావమరుదులు తప్పకుండా చూడాలన్నారు. లేని యెడల శాఖపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తుళ్ల సంపత్, రవీందర్, సత్యం, రఫి, సోమ్లానాయక్ తదితరులు ఉన్నారు.

# స్పీడ్ బ్రేకర్‌లను తక్షణమే తొలగించాలి

**-వార్త కథనాలకు స్పందించిన ఏఎస్పీ పరితోష్ పంకజ్**
**-ప్రమాదాల నివారణపై ఎన్‌హెచ్‌ఏఐ అధికారులకు పలు సూచనలు చేసిన ఏఎస్పీ**




**భద్రాచలం, ప్రభాతవార్త ::**

భద్రాచలం పట్టణంలోని ఫారెస్టు చెక్‌పోస్టు సమీపంలోని బ్రిడ్జి పాయింట్ వద్ద వరుసగా రోడ్డు ప్రమాదాలు జరుగుతున్న నేపథ్యంలో ఆదివారం వార్త పత్రికలో "ఈ పాపం ఎవరిది ..?" అనే శీర్షికన ప్రచురితమైన వార్త కథనానికి భద్రాచలం ఏఎస్పీ పరితోష్ పంకజ్ స్పందించారు. ఆదివారం ఉదయం వెంటనే బ్రిడ్జిపాయింట్ వద్దకు చేరుకుని వరుస ప్రమాదాలకు కారణమైన స్పీడ్ బ్రేకర్‌లను తక్షణమే తొలగించమని ఆదేశించారు. శనివారం తెల్లవారు జామున ఆక్సిడెంట్ అయిన బ్రిడ్జి ప్రాంతాన్ని సందర్శించి ఆక్సిడెంట్‌కు గల కారణమైన స్పీడ్ బ్రేకర్‌లో ఉన్న లోపాలను గుర్తించి నిబంధనలకు విరు ద్ధంగా ఏర్పాటు చేసిన, వాహనదారులకు తీవ్ర అసౌకర్యం కల్పిస్తున్న వాటిని తొలగించాలని ఆదేశించారు. ట్రాఫిక్ ఎస్సైకు తగు సూచనలు చేశారు. రేడియం హెచ్చరిక బోర్డులు ఏర్పాటు చేయమని, ఫారెస్టు చెక్‌పోస్టు నుండి ఇందిరాగాంధీ సెంటర్ వరకు ఇంకా ఇతర ముఖ్యమైన ప్రదేశాలలో జీబ్రా క్రాసింగ్ లైన్స్ ఏర్పాటు చేయమని ఆదేశించారు. అనంతరం




ఇదే విషయంపై నేషనల్ హైవే సంబంధిత అధికారులకు ఫోన్ చేసి రోడ్డు ప్రమాదాలు జరగకుండా అరికట్టడానికి మీ వంతు కృషి చేయాలని సంబంధిత అదికారులకు సూచించారు. అనంతరం వాహనదారులను ఉద్దేశించి ఏఎస్పీ పరితోష్ పంకజ్ మాట్లాడుతూ .. ద్విచక్రవాహనదారులు హెల్మెట్ ధరించకుండా



అతివేగంగా తమ వాహనాలను నడపడం వలన ప్రమాదాలు అధికంగా జరుగు తున్నాయని, ప్రతి ఒక్కరూ హెల్మెట్ తప్పనిసరిగా ధరించాలని, సీటు బెల్ట్ ధరించాలని, మైనర్లకు తల్లిదండ్రులు వాహనాలు ఇవ్వరాదని, మద్యం త్రాగి వాహనాలు నడపరాదని భద్రాచలం, చుట్టుపక్క ప్రజలకు అనేక సూచనలు చేశారు.

# తెలంగాణ అవతరణ దశాబ్ది ఉత్సవాలు ఘనంగా నిర్వహించాలి

**మణుగూరు ఏరియాలో పర్యటించిన సింగరేణి డైరెక్టర్(పీపీ) జి.వెంకటేశ్వరరెడ్డి**

**మణుగూరు, ప్రభాతవార్త, మే 28း**

తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావ దినోత్సవ దశాబ్ది ఉత్సవాలను ఘనంగా నిర్వహించాలని సింగరేణి సంస్థ డైరెక్టర్(పీపీ) జి.వెంకటేశ్వ రరెడ్డి అన్నారు. ఆయన ఆదివారం మణుగూరు ఏరియాలో పర్యటించారు. ఈ పర్యటనలో భాగంగా తొలుత ఏరియా అధికారులు, గుర్తింపు సంఘం నాయకులతో తెలంగాణ రాష్ట్ర అవతరణ దశాబ్ది ఉత్సవా లపై ప్రత్యేక సమావేశం నిర్వహించారు. అనంతరం భద్రాద్రి స్టేడియం సందర్శించి ఏర్పాట్లు పరిశీలించారు. సింగరేణి ప్రగతికి సంబంధించిన ఫొటో గాలరీని ఏర్పాటు చేయాలన్నారు. ఆ తర్వాత పీకేఓసీ-4 వ్యూ పాయింట్‌ను, కేపీయూజీ మైన్ సందర్శించి పరిశీలించారు. కార్యక్రమంలో ఏరియా జీఎం దుర్గం రామచందర్, టీబీజీకేఎస్ బ్రాంచి ఉపాధ్యక్షులు వి.ప్రభాకర్‌రావు, ఎస్వోటూ జీఎం డి.లలిత్‌కుమార్, ఏరియా అధికారులు జి.నాగేశ్వ రరావు, డి.వెంకటేశ్వర్లు, నర్సిరెడ్డి, లక్ష్మీపతిగౌడ్, మధుసూధన్‌రావు, శోభన్, రామేశ్వర్‌రావు, షబ్బీరుద్దీన్, నబీ, టీబీజీకే ఎస్ నాయకులు వీరభద్రయ్య పాల్గొన్నారు.



## భారతీయ పారంపరిక కృషి మేళా-2023 సెమినార్‌కు ఎంపికైన గిరికత్తుల వెంకన్న

**రాయపర్తి, మే 28, ప్రభాతవార్త**



కేంద్ర విద్యా మంత్రిత్వ శాఖ విభాగం ఇండియాన్ నాలెడ్జ సిస్టమ్, కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖలు సంయుక్తంగా గౌహతిలో నిర్వహిస్తున్న భారతీయ పారాంపరిక కృషి-2023 లో భాగంఆ నాలుగు రోజుల పాటు జరిగే సదస్సుకు వరంగల్ జిల్లా రాయపర్తి మండలం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన సకవరాజ్ ఫౌండేషన్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి గిరికత్తుల వెంకన్న ఎంపిక అయ్యారు. జూన్ 3 నుండి 6వ తేదీ వరకు అస్సాంలో గౌహతిలోని తేజ్‌పూర్ విశ్వవిద్యాలయంలో జరిగే సదస్సుకు అఖిల భారత స్థాయిలో సుమారు 1000 మంది రైతులు పాల్గొంటారు. ఈ సెమినార్‌లో సేంద్రియ వ్యవసాయంపై కేంద్ర నప్రభుత్వం ప్రతినిధులు, శాస్త్రవేత్తలు పలు అంశాలపై విస్తృతంగా చర్చిస్తారు. ఈ సందర్భంగా గిరికత్తుల వెంకన్న మాట్లాడుతూ తన ఎంపికకు సహకరించిన బిజెపి పాలకుర్తి అసెంబ్లీ కన్వీనర్ పూసాల శ్రీమాన్, అదిగురు ఫౌండేషన్ రాష్ట్ర కార్యదర్శి మదిపెద్ది గోపిమాధవ్‌లకు కృతజ్ఞతలు తెలిపారు.

## వధూవరులను ఆశీర్వదించిన ఉషా దయాకర్



**రాయపర్తి, మే 28, ప్రభాతవార్త**

మండలంలోని జింకురాం తండ గ్రామ పంచాయతీ పరిధిలోని పిక్లతండాకు చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మాలోతు మంగమ్మ భోజ్యల కుమారుడు మాలోతు రాజేందర్-అనూషల వివాహ వేడుకలో ఎర్రబెల్లి దయాకర్ రావు చారిటబుల్ ట్రస్ట్ చైర్ పర్సన్ ఎర్రబెల్లి ఉషా దయాకర్ రావు పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వారి వెంట ఎంపిపి జినుగు అనిమిరెడ్డి, మండల రైతు బంధు అధ్యక్షులు ఆకుల సురేందర్ రావు, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి పూస మధు, మండల పార్టీ యూత్ అధ్యక్షులు ముత్తడి సాగర్ రెడ్డి, స్థానిక సర్పంచ్ సుందర్ నాయక్, గ్రామ పార్టీ అధ్యక్షులు పున్నమయ్య, ధూమ్ సింగ్, వార్డ్ సభ్యులు పాల్గొన్నారు.

## ప్రజాగర్జన బహిరంగ సభకు భారీగా తరలిరావాలి

**కొత్తగూడెం టౌన్, మే 28 - ప్రభాతవార్త:**

వచ్చేనెల 4వ తేదీన జరిగే ప్రజాగర్జన బహిరంగ సభకు ప్రజలు భారీగా తరలి రావాలని సీపీఐ రాష్ట్ర కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అన్నారు. మున్సిపాలిటీ పరిధిలోని 23వ వార్డు కూలీలైన్‌లో ఆ పార్టీ సీనియర్ నాయకుడు మామిడిపల్లి బుచ్చి రాములు ఇంటి వదనద కూలీలైన్ ఏరియా సీపీఐ ప్రజా సంఘాల ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజా సమ స్యల పరిష్కారం కోసం, సింగరేణి ప్రభుత్వ రంగ సంస్థల పరిరక్షణ కోసం, రాజ్యాంగం, లౌకిక వ్యవస్థల పరిరక్షణ కోసం, కేంద్ర, రాష్ట్ర ప్రభు త్వాలు ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చాలని, అడ్డు అదుపు లేకుండా పెంచిన పెట్రోల్, డీజిల్, వంటగ్యాస్, నిత్యావసర సరుకుల ధరలను తగ్గించాలని అనేక ప్రజా సమస్యల పరిష్కారమే ప్రధాన ఎజెండాగా ఈ ప్రజాగర్జన బహిరంగ సభ కొనసాగుతుందని అన్నారు.

## సభ్యులందరూ ఐక్యంగా ఉండి సమస్యల సాధనకు కృషి చేయాలి



నర్సంపేట, మే 28, ప్రభాతవార్త

సభ్యులందరూ ఐక్యంగా ఉండి సమస్యల సాధనకు కృషి చేయాలని గౌడ సంక్షమ డివిజన్ అధ్యక్షులు గండి లింగయ్య గౌడ్ అన్నారు.ఆదివారం నర్సంపేటలోని పద్మశాలి ఫంక్షన్ హాల్‌లో గౌడ సంక్షేమ పొదుపు సంఘం వార్షికోత్సవ సమావేశం జరిగింది.దీనిలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని మాట్లాడారు.సమస్యలు వచ్చినప్పుడు సభ్యులు ధైర్యంగా ఎదుర్కోవాలని కోరారు.సభ్యులు ఒకరినొకరు సహకారము చేసుకోవాలని కోరారు.సమస్యలు వచ్చిన వారికి మిగతా సభ్యులు అండగా ఉండాల్సిన అవసరం ఉందన్నారు.గౌడుల అభ్యున్నతికి పాటుపడాలని కోరారు.గౌడ కుటుంబాల్లో ఆర్థికంగా వెనుకబడిన వారిని ఆదుకోవాలని తెలిపారు.పిల్లల చదువులకు సహాయం చేయాలని కోరారు. చదువులో ముందున్న పిల్లలకు ప్రోత్సాహాలు అందించాలని తెలిపారు.గౌడులు తమ పిల్లలను చదువుల్లో మందుడేలా ప్రోత్సాహించాలని కోరారు.ఉన్నత చదువులు చదివించాలని కోరారు.సభ్యులు ప్రతి రోజు సంపాదించిన మొత్తంలో కొంతమేరకు పొదుపులు చేయాలన్నారు.పొదుపు సంఘాల్లో డబ్బులను పొదుపులు చేయడం వల్ల ఉపయోగం ఉంటుందని అన్నారు.సంఘంలో పొందిన అప్పులను కుటుంబ అవసరాలకు ఉపయోగించుకోవాలని కోరారు.సభ్యులు సంఘం నియమ నిబంధనలను పాలించాలని తెలిపారు.సంఘంలో సభ్యులు ఏడాది కాలంలో 48 లక్షల రూపాయలు చేశారన్నారు.రానున్న రోజుల్లో సంఘం మరింత అభివృద్ధి చెందేలా కృషి చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో కార్యదర్శి మాచర్ల ఐలుమల్లు గౌడ్, తాళ్లపల్లి నవీన్ కుమార్ గౌడ్, వల్లాల శ్రీహరి గౌడ్, గిరగాని సాంబయ్య గౌడ్, తాళ్లపల్లి చంద్రమౌళి గౌడ్, సోల్తీ సారయ్య గౌడ్, అనంతుల రమేష్ గౌడ్, బత్తిని శ్రీనివాస్ గౌడ్, గంప రాజేశ్వర్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం కప్ రాష్ట్రస్థాయి ఖోఖో పోటీలకు సూరిపల్లి విద్యార్థులు



నెక్కొండ, మే 28, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం నిర్వహిస్తున్న సీఎం కప్ 2023 వరంగల్‌లోని ఓ సిటీలో జరిగిన వరంగల్ జిల్లా స్థాయి సీఎం కప్ పోటీలలో సూరిపల్లి పాఠశాలకు చెందిన విద్యార్థులు బాలికల విభాగంలో ప్రథమ స్థానం సాధించిన మూడు దివ్య, బానోత్ సీత, సింగారపు దీపిక, కట రక్షిత మరియు బాలుర విభాగంలో ద్వితీయ స్థానంలో నిలిచి పరకాల హరికృష్ణలు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికైనట్లు హైస్కూల్ గెజిటెడ్ హెడ్మాస్టర్ మరియు నెక్కొండ మండలం నోడల్ ఆఫీసర్ ఉంద్రాతి సుజన్ తేజ తెలిపారు.ఈ రాష్ట్రస్థాయి సీఎం కప్ పోటీలు హైదరాబాద్‌లోని జింఖానా గ్రౌండ్లో ఈ నెల 29 నుండి 31 వరకు జరుగుతాయని పిఈటి కోట రాంబాబు తెలిపారు.రాష్ట్ర స్థాయి ఖోఖో పోటీలకు ఎంపికైన క్రీడాకారులను సూరిపల్లి గ్రామ సర్పంచ్ సింగారపు గీత భాస్కర్, ఎంపిపి మాదాటి శారద శ్రీనివాస్, సూరిపల్లి హైస్కూల్ ఎస్ఎంసి చైర్మన్, పరకాల వెంకట మల్లు, ఉపాధ్యాయులు ప్రమోద్ కుమార్, రవీందర్, శ్రీనివాస్, జోగయ్య, బాబు, విద్యార్థులను అభినందించారు.

## రాష్ట్ర ప్లీనరి సమావేశాన్ని విజయవంతం చేయండి



నర్సంపేట, మే 28, ప్రభాతవార్త

జూన్ 4వ తేది సూర్యపేటలో జరిగే తెలంగాణ జన సమితి పార్టీ సమావేశాన్ని విజయవంతం చేయాలని పార్టీ ప్రధాన కార్యదర్శి అంబటి శ్రీనివాస్ పిలుపునిచ్చారు. ఎంతో మంది అమరుల త్యాగాలతో ఏర్పడిన తెలంగాణ రాష్ట్రం కేసిఆర్ కుటుంబ పాలనతో చిన్న బిన్నం అయ్యిందని ఇంకా అవుతుందని అన్నారు. త కుటుంబంతో పాటు తన పార్టీ నాయకులు ప్రజాప్రతినిధులు ఎక్కడి వాళ్లు అక్కడ యదేచ్ఛగా దోచుకుంటున్నారని ప్రశ్నిస్తే నేరంగా చూస్తున్నారని అన్నారు. ఎన్నో ఆశలతో కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ రాష్ట్రం ప్రస్తుతం లక్షల కోట్ల అప్పుల ఊబిలో కూరుకుపోయిందని అన్నారు. చదువుకున్న విద్యార్థులకు భరోసా లేదు నిరుద్యోగులకు భరోసా లేదు. అసలు ప్రజలే ఎవ్వరికి ఈ ప్రభుత్వంపై నమ్మకం లేదన్నారు. ఇటువంటి క్లిష్ట పరిస్థితుల్లో తెలంగాణ కోసం కొట్లాడిన జన సమితి తపార్టీ మూడవ ప్లీనరి సమావేశం సూర్యపేట పట్టణంలో జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జిల్లా అధ్యక్షులు గుంటి రామచందర్, పార్టీ రాష్ట్ర కమిటీ సభ్యులు షేక్ జావిద్, బోనగాని రవీందర్, గుంటి సంజీవ, ఎండి. సందాని, సాంబరాతి మల్లేషం, ఎండి. నయిమ్, రాజు, రాకేష్ తదితరులు పాల్గొన్నారు.


## మృతుని కుటుంబాన్ని పరామర్శించిన కాంగ్రెస్ నాయకులు



నర్సంపేట, మే 28, ప్రభాతవార్త

పట్టణంలోని 19వ వార్డుకు చెందిన దామరశెట్టి సోమయ్య మరణించగా కాంగ్రెస్ పార్టీ వారి కుటుంబ సభ్యులను పరామర్శించి మృతదేహానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ కార్యక్రమంలో టిపిసిసి సభ్యులు పెండెం రామానంద్, మాజీ మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, జిల్లా కిసాన్ కాంగ్రెస్ అధ్యక్షులు బొంపెల్లి దేవేందర్‌రావు, పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు బత్తిని రాజేందర్, జిల్లా ఓబీసీ అధ్యక్షులు ఒర్సు తిరుపతి, మున్సిపల్ ఫ్లోర్‌లీడర్ వేముల సాంబయ్యగౌడ్, కౌన్సిలర్లు ఎలకంటి విజయ్‌కుమార్, ములుకల వినోద సాంబయ్య, జిల్లా ఓబీసీ ఉపాధ్యక్షులు మేరుగు సాంబయ్య, పట్టణ కిసన్ కాంగ్రెస్ అధ్యక్షులు ముత్తినేని వెంకన్న, మాజీ వార్డు మెంబర్ గాజుల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సహాయం



చెన్నారావుపేట, మే 28, ప్రభాతవార్త

మృతుని కుటుంబానికి బిఆర్ఎస్ నాయకుడు ఆర్థిక సహాయం అందించారు. అక్కల్‌చెడ గ్రామానికి చెందిన కట్టయ్యపల్లి, గంగిరెద్దుల కాలనీకి చెందిన దిడ్డి సంతోష్(33) కొద్ది రోజులుగా అనారోగ్యానికి గురయ్యారు. ఈ క్రమంలో ఇటీవల ఎండ తీవ్రత రోజు రోజుకు పోరగడంతో ఆరోగ్యం సహకరించక ఇటు ఎండ వేడికి తట్టుకోలేక ఆదివారం ఉదయం మృతిచెందాడు. మృతుడికి భార్య కుమారుడు, కుమార్తె ఉన్నారు. కాగా విషయం తెలుసుకున్న మాజీ జడ్పిటిసి జున్నుతుల రాంరెడ్డి ఆయన మృతిపట్ల విచారం వ్యక్తం చేసి కుటుంబ సభ్యులను పరామర్శించి తనవంతు సహాయంగా రూపాయలు 2వేలు అందించారు.

# నర్సంపేట వార్త

## ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆకస్మిక తనిఖీ చేసిన ఎమ్మెల్యే పెద్ది



ఖానాపురం, మే 28, ప్రభాతవార్త

ఖానాపురం మండలం అశోక్‌నగర్ గ్రామంలోని పిఏసిఎస్ వారి ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ఆదివారం పరిశీలించిన శాసనసభ్యులు పెద్ది సుదర్శన్ రెడ్డి ఆకస్మికంగా తనిఖీ చేశారు.వరి ధాన్యం కొనుగోలు కేంద్రం వద్ద ఉన్న రవాణా మరియు ఇతర సమస్యల గూర్చి రైతులతో మాట్లాడి తెలుసుకున్నారు.ధాన్యం తరలింపు కోసం రైతులు ప్రైవేట్ మరియు స్వంత వాహనాలు ఉపయోగించుకొని ఏజెన్సీల ద్వారా నేరుగా నగదును పొందవచ్చు.ధాన్యం కొనుగోలు విషయంలో అధికారులు,ఏజెన్సీలు ఎలాంటి సమస్యలు తలెత్తకుండా తగు జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు.రైతులు కూడా కొనుగోలు కేంద్రాల వద్ద అధికారులకు,ఏజెన్సీలకు సహకరించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే కోరారు.ఎమ్మెల్యే వెంట ఓడిసిఎంఎస్ చైర్మన్, ఎంపిపి, వైస్ ఎంపిపి, స్థానిక సర్పంచ్, ఇతర ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## పాపయ్యపేటలో పూర్వ విద్యార్థుల సమ్మేళనం



చెన్నారావుపేట, మే 28, ప్రభాతవార్త

మండలంలోని పాపయ్యపేట గ్రామంలో ఆదివారం పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. స్థానిక ప్రభుత్వ పాఠశాలలో 2006-2007 విద్యా సంవత్సరంలో పదో తరగతి పూర్తిచేసిన పూర్వ విద్యార్థులంతా ఒకే చోట కలుసుకున్నారు. వారంతా ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకొని యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. అలాగే నాడు పాఠశాలలో చదివిన రోజులను గుర్తు చేసుకొని ఆనందించారు. కాగా నాటి ఉపాధ్యాయులు రమేష్, పద్మ, రాజిరెడ్డి, సత్యనారాయణ, స్వామి, విజేందర్‌లను శాలువాలతో సన్మానించారు. అనంతరం పలువురు మాట్లాడారు. ఈ కార్యక్రమంలో విద్యాకమిటి చైర్మన్ జాటోతు యాకుబ్, విద్యార్థులు సంతోష్, పెండ్యాల ఉదయ్, శ్యామల, రమేష్, సంతోష్, శ్రీధర్, జగదీశ్వర్, రమేష్, నాగరాజు, రాజ్‌కుమార్, స్వామి, రఫి, కోమల, స్వప్న, తదితరులు పాల్గొన్నారు.

## బాధిత కుటుంబానికి దొంతి పరామర్శ



చెన్నారావుపేట, మే 28, ప్రభాతవార్త

మండలంలోని పాపయ్యపేట గ్రామంలో బాధిత కుటుంబాలను నర్సంపేట మాజీ ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి ఆదివారం పరామర్శించారు. గ్రామానికి చెందిన కాంగ్రెస్ కార్యకర్తలు తాడూరి అంజనేయులు, ముద్రి కొమురయ్య, ఇటీవలే అనారోగ్యంతో మృతి చెందారు. ఈ మేరకు విషయం తెలుసుకున్న మాజీ ఎమ్మెల్యే గ్రామానికి చేరుకొని వారి చిత్రపటాలకు పూలమాల వేసి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ బ్లాక్ స్థాయి, మండల స్థాయి, గ్రామస్థాయి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.




# మేడారం రైతుల మంచికోసమే పాటుపడేది

**-ప్రజాప్రతినిధుల సహాయం ఎంతో ఉందని రైతులు గ్రహించాలి**
**-రైతులు అధైర్య పడొద్దు .. ప్రభుత్వం సానుకూలంగా ఉంటుంది**
**-జడ్పీవైస్‌చైర్మన్ బడే నాగజ్యోతి**



**మేడారం, ప్రభాతవార్త :**

ప్రసిద్ధ పుణ్యక్షేత్రమైన మేడారం జాతర పరిసరాలలో భూములను ప్రభుత్వం తీసుకుంటుందని గడిచిన నాలుగు రోజులుగా ప్రచారం జరుగుతుంది. ఇందులో భాగంగానే ఎండోమెంట్ అధికారులు, రెవెన్యూ అధికారులు రైతులతో పలు దఫాలుగా సమావేశాలు నిర్వహించారు. రైతుల మేలు కోసమే పాటు పడేదని గ్రహించాలని, అధికారులు, ప్రజాప్రతినిధులు తెలుపుతున్నారు. ప్రభుత్వం కూడా ఆలోచనతోనే రైతులకు న్యాయం చేయాలని ప్రజాప్రతినిదులు కోరుతున్నారు. ప్రజాప్రతినిధులు సహాయం ఎంతో ఉందని రైతులు గ్రహించాలని సూచనలు ఇస్తున్నారు. రైతులు కూడా అధైర్యపడకుండా ప్రభుత్వం సానుకూలంగా ఉంటుందని తెలుసుకుని మెదలాలని అంటున్నారు. అంతేకాకుండా గిరిజనులు తొందరపడకుండా అందరితో మంచిగా మెదలాలని కోరుతున్నారు. జడ్పీవైస్ చైర్‌పర్సన్ బడే నాగజ్యోతి ఈ సందర్భంగా మాట్లాడుతూ .. రైతుల దగ్గర తీసుకుంటున్న భూమికి ప్రతిఫలంగా ప్రభుత్వం డబ్బు చెల్లిస్తుందని తగిన విధంగానే ఆర్థిక సహాయం ఉంటుందని తెలుపుతున్నారు. రైతులతో అధికారులు ఇప్పటి వరకు రెండు, మూడు దఫాలుగా చర్చలు జరిపారన్నారు. చివరి దశగా చర్చలు జరిపిన తరువాతనే భూమి విషయం కొలిక్కివస్తుందన్నారు. తమ భూమి లాక్కుంటున్నారని అపోహాలు పెట్టుకోవద్దని అన్నారు. ప్రజాప్రతినిధులు రైతుల కోసమే అధికారులతో చర్చించి పరిష్కరించే విధంగా పాటుపడుతున్నారన్నారు. ఆ విషయాన్ని మేడారం రైతులు, పూజారులు గ్రహించాలని కోరారు. ఎవరో తెలియని వ్యక్తులు అపోహాలు సృష్టిస్తే అవి వినవద్దని సూచించారు.

## తెలంగాణ ఉద్యమకారులకు ఫెంచన్ ఇవ్వాలి

**మేడారం, ప్రభాతవార్త :**



తెలంగాణ ఆవిర్భావంలో భాగంగా ఉద్యమించిన వారికి ఫెంచన్ ఇవ్వాలని తెలంగాణ ఉద్యమకారుల సంఘం ప్రభుత్వాన్ని కోరింది. తాడ్వాయి మండల నాయకులు పత్తిగోపాల్‌రెడ్డి, ఆలేరు జైపాల్‌రెడ్డి మేడారం సందర్శించారు. సమ్మక్క సారలమ్మల దేవతలకు మొక్కులు సమర్పించి అనంతరం విలేకర్లతో మాట్లాడారు. తెలంగాణ ఆవిర్భావంలో ఉద్యమస్ఫూర్తితో ముందుకు సాగి తమతో పాటు ఏజెన్సీ గ్రామాల్లోని యువకులకు వెంటేసుకొని ఉద్యమం బలోపేతం చేయడంలో ముందు నిలిచారని అన్నారు. 2001 నుండి ఉద్యమంలో పాల్గొన్న టీఆర్‌ఎస్ ఉద్యమకారులకు ఫెంచన్ సౌకర్యం కల్పించాలన్నారు. జిల్లా గౌరవ అధ్యక్షులు మురారి, భిక్షపతి ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. నియోజకవర్గం వారీగా ఉద్యమంలో పాల్గొన్న యువకులను గుర్తించి ఫెంచన్ ఇచ్చినట్లు అయితే నిరుపేదరికంలో ఉన్నవాళ్ళు ఉపాదికి ఎంతో దోహదపడతారని అన్నారు. నియోజకవర్గంలోని నాయకులు ఈ విషయాన్ని ప్రభుత్వం దృష్టికి తీసుకుని వెళ్ళి పరిష్కరించాలని కోరారు. ఉద్యమకారులు సామాజికంగా, ఆర్థికంగా ఎంతో నష్టపోయారని ఆవేదన వ్యక్తం చేశారు. ఎన్నో కష్టాలను, అవమానాలకు ఎదుర్కొని కూడా టీఆర్‌ఎస్ పార్టీ బలోపేతానికి తీవ్రంగా కృషి చేశారని తెలిపారు.

## మన్ కీ బాత్ ప్రోగ్రాం వీక్షించిన మండల ప్రజలు



**గోవిందరావుపేట ప్రభాతవార్త:**

ఆదివారం మండల కేంద్రంలో భారత ప్రధానమంత్రి నరేంద్ర మోడీ మన్ కీ బాత్ ప్రోగ్రాంలో భాగంగా భారతీయ జనతా పార్టీ శక్తి కేంద్ర ఇన్చార్జి సామల శ్రీనివాస్ ఇంటి వద్ద పలువురు వీక్షించారు. గోవిందరావుపేట మండల అధ్యక్షులు మద్దినేని తేజరాజు, మండల మహిళా మోర్చా అధ్యక్షురాలు అంతిరెడ్డి రమాదేవి సమక్షంలో ప్రధాని నరేంద్ర మోడి మన్ కీ బాత్ ప్రోగ్రాం వీక్షించడం జరిగింది. ఇందులో భాగంగా గోవిందరావుపేట గ్రామ పార్టీ కార్యకర్తలు అంతిరెడ్డి సత్యనారాయణరెడ్డి, దావుల స్వప్న, నగరపు జగదాంబ, గుగ్గిళ్ళ సమ్మయ్య, మల్లేశం మందాడి సంపత్ రెడ్డి, పుష్ప, గొల్లకట్టయ్య సరోజన, ఎర్రమ్మ, ఈశ్వర్మ, నర్మదా, నాగమణి, మచ్చాపూర్ బూత్ కమిటీ అధ్యక్షులు కార్యదర్శులు నీరటి కుమార్, ఓదెల గణేష్, సామల శ్రీనివాస్‌లు ప్రధానమంత్రి మన్ కీ బాత్ వీక్షించిన వారిలో ఉన్నారు.

## బిఆర్‌ఎస్ యూత్ జిల్లా అధ్యక్షుడిగా కోగిల మహేశ్

**యూత్ ప్రధాన కార్యదర్శిగా బాడిష నాగ రమేశ్**

ములుగు, మే 28, ప్రభాతవార్త : బిఆర్‌ఎస్ యువజన విభాగం ములుగు జిల్లా అధ్యక్షుడిగా కోగిల మహేష్, ప్రధాన కార్యదర్శిగా బాడిష నాగ రమేష్‌లను అధికారికంగా ప్రకటిస్తూ బిఆర్‌ఎస్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షుడు, జడ్పీ చైర్మన్ కుసుమ జగదీశ్వర్ ఆదివారం ప్రకటించారు. ఈ మేరకు వారికి ఆయన నియామక ఉత్తర్వులు అందజేశారు. బిఆర్‌ఎస్ పార్టీ బలోపేతానికి పాటు చేయాలని ఈ సందర్భంగా ఆయన కోరారు. కాగా తమపై ఎంతో నమ్మకంతో నియమించిన పార్టీ జిల్లా అధ్యక్షుడు కుసుమ జగదీశ్వర్‌కు వారు కృతజ్ఞతలు తెలిపారు.

## చిన్ననాటి మిత్రుని కుటుంబానికి ఆర్థిక సాయం



**గోవిందరావుపేట ప్రభాతవార్త:**

మండలంలోని కొత్తనాగారం గ్రామానికి చెందిన సదాశివచారి చనిపోయిన విషయం తెలుసుకున్న చిన్ననాటి మిత్రులు 1992 సంవత్సరం 10వ తరగతి చదువుకున్న మిత్రులు, విషయాన్ని తెలుసుకుని వారి కుటుంబానికి చేయూతను అందివ్వాలని ఉద్దేశంతో రూ.48వేల నగదును వారి కుటుంబానికి అందివ్వడం జరిగింది. అంనతరం రూ.7వేలతో భోజన సదుపాయాలు ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో సూదిరెడ్డి, లక్ష్మారెడ్డి, పూజారి సాంబశివరావు, సమ్మిరెడ్డి లింగారెడ్డి, మల్లికార్జున్‌రావు, బాలబోయిన సమ్మయ్య, అజయ్, కిషన్, రేసు సారయ్య, నరసింహారావు, సోమయ్య, సాంబయ్య తదితర చిన్ననాటి మిత్రులు పాల్గొన్నారు.

## ఇబ్బందుల్లో ఉన్న స్నేహితుడికి చేయూత

**రూ.5 వేలు ఆర్థిక సహాయం చేసిన హరినాథ్**



**ములుగు, మే 28, ప్రభాతవార్త :**

ములుగు జిల్లా వెంకటాపూర్ మండలంలోని లక్ష్మీదేవిపేట గ్రామానికి చెందిన దళిత నిరుపేద కుటంబానికి చెందిన మడిపెల్లి పోషయ్య తీవ్ర ఇబ్బందుల్లో ఉండగా అదే మండలం నల్లగుంట గ్రామానికి చెందిన కొమురవెల్లి హరినాథ్ సహృదయంతో రూ. 5 వేలు ఆర్థిక సహాయం అందజేశారు. పోషయ్య కుమారుడు ఇటీవల ప్రమాదవశాత్తు కాలు విరిగింది. అలాగే ఇటీవల కురిసిన ఈదురు గాలులకు వర్షానికి ఇంటి పై కప్పు లేచిపోయింది. ఈ క్రమంలో మడిపల్లి పోషయ్య తీవ్ర ఆర్థిక ఇబ్బందుల్లో ఉండగా విషయం తెలుసుకున్న అతని స్నేహితుడు ఆపన్న హస్తం అందించాడు. ఈ సందర్భంగా తనకు ఆర్థిక సహాయం అందించిన హరినాథ్‌కు పోషయ్య కృతజ్ఞతలు తెలిపారు.

## ఎన్టీఆర్ శత జయంతి సందర్భంగా పాలాభిషేకం

**సినీ రంగంలో తనకంటూ ప్రత్యేక ముద్ర**
**టిడిపి స్థాపించి ఎన్నో సంక్షేమ పథకాలు**
**తెలుగు జాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిన వ్యక్తి**
**టిడిపి భూపాలపల్లి జిల్లా నాయకులు రాజ్ పురిహిత్ గణేష్**



**గణపురం, మే 28, ప్రభాతవార్త :**

విశ్వవిఖ్యాత నట సార్వభౌముడు, తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకుడు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి స్వర్గీయ ఎన్టీ రామారావు శత జయంతిని పురస్కరించుకొని గణపురం మండల కేంద్రంలోని ఎన్టీఆర్ విగ్రహానికి టిడిపి భూపాలపల్లి జిల్లా నాయకులు రాజ్ పురిహిత్ గణేష్ ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భాన్ని పురస్కరించుకొని ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాల వేసి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగు చలన చిత్ర పరిశ్రమలో ఉన్నత శిఖరానికి ఎదిగి తమ నటనలో తనదైన గుర్తింపు సాధించారని తెలిపారు. వైవిధ్యమైన పాత్రలు పోషించి, విలక్షణమైన నటుడిగా, రాజకీయ నాయకుడిగా, ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రిగా పనిచేసిన మహనీయుడని ఆయన పేర్కొన్నారు. తెలుగు వారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటి చెప్పి, 9 నెలల వ్యవధిలోనే నాటి రాష్ట్రంలో సమాజమే దేవాలయం, ప్రజలే నా దేవుళ్లు అనే నినాదంతో రాష్ట్రంలో అధికారంలోకి రావడం జరిగిందని అన్నారు. కూడు, గూడు, నీడ అనే నినాదంతో పటేల్, పట్వారి వ్యవస్థను కూకటి వేళ్లతో పెకిలించి ప్రజస్వామ్యాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకువచ్చారని తెలిపారు. నిరుపేద ప్రజల ఆకలి తీరేచ్ందుకు రెండు రూపాయలకు కిలో బియ్యం పథకం ప్రవేశపెట్టిందని ఆయన అన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో మండల వ్యవస్థను ప్రవేశపెట్టి ప్రభుత్వ పాలనను ప్రజల వాకిట్లో తీసుకువచ్చిన గొప్ప వ్యక్తని ఆయన వివరించారు. తెలుగు ప్రజలకు ఎన్టీఆర్ చేసిన సేవలు చిరస్మరణీయంగా నిలిచిపోతాయని, ఆయన ప్రజల హృదయాల్లో నిలిచిపోయారని ఆయన పేర్కొన్నారు.

# ఘనంగా రాష్ట్ర మాజీ సైనికుల ఆత్మీయ సమ్మేళనం



**జనగామ టౌన్, మే28 ప్రభాతవార్త :** జనగామ జిల్లాకేంద్రంలోని ఎస్ఎంఆర్ గార్డెన్‌లో ఆదివారం ఏర్పాటు చేసిన మాజీ సైనికుల ఆత్మీయ సమ్మేళనం కార్యక్రమానికి రాష్ట్ర వ్యాప్తంగా వివిధ జిల్లాల నుంచి భారీ ఎత్తున సుమారు 500మందికి పైగా సైనికులు పాల్గొన్నారు. ఈ కార్యక్రమాన్ని కల్నల్ డాక్టర్ మాచర్ల భిక్షపతి, జనగామ జిల్లా మాజీ సైనికుల అసోసియేషన్ ఆధ్వర్యంలో నిర్వహించగా కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా తెలంగాణ శాసన మండలి డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్, ఎమ్మెల్సీ కోటిరెడ్డి, ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి, ఎర్రబెల్లి దయాకర్‌రావు ట్రస్టు అధ్యక్షురాలు ఉషాదయాకర్‌రావు, తెలంగాణ రాష్ట్ర సైనిక్ బోర్డు డైరెక్టర్ కల్నల్ రమేష్, విశ్రాంత కల్నల్ శ్రీనివాస్‌రావు హాజరయ్యారు. ఈసందర్భంగా జరిగిన కార్యక్రమానికి రాష్ట్రంలో కనీవిని ఎరుగని రీతిలో మాజీ సైనికులు అందరు ఉత్సాహంగా పాల్గొని వారి అనుభవాలు, బాధ్యతలు, సమస్యలను పవర్‌పాయింట్ ప్రజంటేషన్ చేసి అనంతరం అధికారులకు వినతిపత్రాలు సమర్పించారు. ఈసందర్భంగా కార్యక్రమానికి హాజరైన ముఖ్య అతిథులు ప్రతీ ఒక్కరూ సానుకూలంగా స్పందించి త్వరలోనే సీఎం వద్దకు తీసుకెళ్లి సమస్యలను తీర్చడానికి కృషిచేస్తామని హామీ ఇచ్చారు. ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరిరెడ్డి మాట్లాడుతూ భావోద్వేగానికి లోనై సైనికుల సమస్యలు న్యాయబద్ధమైనవని, అవి పరిష్కారం అయిన తరువాత కలుస్తానని తెలిపారు. డిప్యూటీ చైర్మన్ బండా ప్రకాష్ సమస్యలను వివరించి తాను ఎప్పుడూ కూడా సైనికుల వెన్నంటి ఉంటానని వాగ్దానం చేశారు. ఎమ్మెల్సీ కోటిరెడ్డి మాట్లాడుతూ ఇది ఒక మహాయజ్ఞం అని ఇందులో తాను పాలుపంచుకున్నందుకు ధన్యవాదాలు తెలియచేశారు. కార్యక్రమంలో ఆదిత్య ఆస్పత్రి యాజమాన్యం జైనరమేష్ ఆధ్వర్యంలో కోలాటాలు, సాంస్కృతిక కార్యక్రమాలు, భోజన ఏర్పాట్లు నిర్వహించారు. కార్యక్రమంలో అధ్యక్షులు మాచర్ల భిక్షపతి, చిర్ర రవీందర్‌రెడ్డి, ఉపాధ్యక్షులు సయ్యద్ యూసుఫ్, జిల్లా ప్రధాన కార్యదర్శి దరిపెల్లి అరవిందచారి, ఎలికట్ట వెంకటేశ్వర్లు, దిడిగం ప్రవీణ్‌కుమార్, దండ్యాల కరుణాకర్‌రెడ్డి పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్ఎస్‌యుఐ నాయకుల ఆత్మీయ సమ్మేళనం



**జనగామ టౌన్, మే28 ప్రభాతవార్త :** జనగామ పట్టణంలోని ఓంసాయి గార్డెన్‌లో ఎన్ఎస్‌యుఐ 1997 నుంచి 2007వరకు కలిసి దాదాపు దశాబ్దకాలం పాటు పనిచేసినటువంటి మిత్రులు పార్టీలకు అతీతంగా ఆదివారం ఆత్మీయ సమ్మేళనంను జరుపుకున్నారు. ఈసందర్భంగా వారితో కలిసి పనిచేసి అకాల మరణం చెందినటువంటి మిత్రులకు శ్రద్ధాంజలి ఘటించారు. అనంతరం మిత్రులు అందరూ ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకుని అప్పటి గత స్మృతులను గుర్తుచేసుకున్నారు. కార్యక్రమంలోజేఎన్‌టీయు జేఏసీ చైర్మన్ డాక్టర్ శాడగొండ కరుణాకర్‌రెడ్డి, ఆలీంపురం ఎంపీటీసీ మహ్మద్ మసూద్, సాదం మధుయాదవ్, జక్కుల వేణుమాధవ్, కౌన్సిలర్ చందర్‌రావు, జ్యోతి భాస్కర్, పత్తి రాజేశ్వర్, దాసరి శేఖర్, వెంకటరమణ, ఐలయ్య, రమేష్, శ్రీను, గిరియాదవ్, సిద్దులు, రాజు బాలాజీ, సరిత తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**రఘునాథపల్లి, మే28 ప్రభాతవార్త :**



రఘునాథపల్లి మండలంలోని కోమల్ల గ్రామంలోని జడ్పీ హైస్కూల్‌లో 2002-03 బ్యాచ్‌కు చెందిన పదవ తరగతి విద్యార్థులు పూర్వ విద్యార్థుల సమ్మేళనం కార్యక్రమాన్ని ఆదివారం జరుపుకున్నారు. పాఠశాలలో చదువుకున్న విద్యార్థులంతా తమ కుటుంబ సభ్యులతో కలిసి పూర్వ విద్యార్థుల సమ్మేళనంలో చదువుకున్న నాటి మధుర స్మృతులను గుర్తు చేసుకుంటూ ఒకరినొకరు ఆప్యాయంగా పలకరించుకున్నారు. నాడు విద్యాబోధన చేసిన ఉపాధ్యాయులు పెండ్లి సత్తిరెడ్డి, శ్రీనివాసరావు, శ్రీహరి, వీరన్న, మోహినిబాయ్‌లను ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు ధనలక్ష్మి, జమున, మమత, మేకల అజయ్, రాజు, అశోక్, రాజు, చిరంజీవి, నరేష్, రాజు, శ్రీనివాస్, సంధ్య, పద్మ తదితరులు పాల్గొన్నారు.

## ఛలో కాకతీయ కార్యక్రమాన్ని జయప్రదం చేయండి

### -ఆర్ట్స్ కాలేజీలో కరపత్రాల విడుదల




**ఎడ్యుకేషన్ కేయూ, మే28 ప్రభాతవార్త :** ఈనెల 30న కాకతీయ యూనివర్శిటీలో కేయూ కాంట్రాక్టు ఆధ్వర్యంలో యూనివర్శిటీలో పనిచేస్తున్న కాంట్రాక్టు అధ్యాపకులు అందరిని రెగ్యులరైజేషన్ చేయాలని కోరుతూ ఛలో కాకతీయ యూనివర్శిటీ పేరిట రాష్ట్రస్థాయి సదస్సును నిర్వహించనున్నట్లు కెయుసీటీఏ జాక్ చైర్మన్ డాక్టర్ పి.కరుణాకర్‌రావు తెలిపారు. ఈసందర్భంగా రాష్ట్ర సదస్సు కరపత్రాలను కేయూలో విడుదల చేయడం జరిగిందన్నారు. సదస్సుకు ముఖ్య వక్తలుగా ప్రముఖ సామాజిక వేత్త హైదరాబాద్ సెంట్రల్ యూనివర్శిటీ మాజీ ప్రొ.జి.హరగోపాల్, మాజీ ఉన్నత మండలి చైర్మన్ ప్రొ.టి.పాపిరెడ్డి, ఉస్మానియా యూనివర్శిటీ ఫార్మర్ ప్రొ.జి.లక్ష్మణ్, అదేవిధంగా రాష్ట్రంలోని 12యూనివర్శిటీలో కాంట్రాక్టు అధ్యాపక సంఘాల నేతలు హాజరు కాబోతున్నారన్నారు. ఈసందర్భంగా కేయూ కాంట్రాక్టు జేఏసీ చైర్మన్ డా.బి.కరుణాకర్‌రావు మాట్లాడుతూ రాష్ట్ర ఆవిర్భావంలో యూనివర్శిటీల పాత్ర అద్వితీయమైనది, విద్యార్థి యువకులను ఈ ఉద్యమంలో భాగస్వామ్యం చేయడంలో అధ్యాపకుల పాత్ర గుర్తించదగినదన్నారు. యూనివర్శిటీలలో అనేక సంవత్సరాల పాటు ఉన్నతమైన విద్యార్హతలను కలిగి ఉండి ఒకే ఒక అవకాశం కోసం ఏళ్ల తరబడి పనిచేస్తూ వివిద రకాల ప్రభుత్వ వ్యవస్థలో వైఫల్యాల మూలంగా యూనివర్శిటీలలో పేరుకపోయిన ఖాళీగా ఉన్న అసిస్టెంట్ ప్రొఫెసర్ల పోస్టు భర్తీకి నోచుకోలేని నేపథ్యంలో కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్లుగా మిగిలిపోయామని, తెలంగాణ రాష్ట్రంలో ప్రస్తుతం 12యూనివర్శిటీలలో రెండువేలకు పైగా కాంట్రాక్టు ప్రొఫెసర్లు గా పనిచేస్తున్నారన్నారు. రాష్ట్రంలో కాంట్రాక్టు అధ్యాపకులందరిని రెగ్యులరైజ్ చేస్తామని రాష్ట్ర అసెంబ్లీ సాక్షిగా సీఎం కేసీఆర్ ప్రకటించడమే కాకుండా స్వయంగా ఆయన వరంగల్ పర్యటకు వచ్చిన సందర్భంగా కేయూ కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్ జేఏసీ కలిసిన సందర్భంగా ఆయనే స్వయంగా మిమ్మల్ని రెగ్యులర్ చేస్తామని హామీ ఇచ్చారన్నారు. సీఎం ప్రకటించిన హామీ మేరకు కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్‌లందరిని రెగ్యులరైజ్ చేయాలని కేయూ కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్ జేఏసీ కోరుతుందన్నారు. ఈ నేపథ్యంలో ఉద్యమాలకు పుట్టినిల్లు త్యాగాల చరిత్ర కలిగిన వరంగల్ కేయూ ఈసందర్భంగా ఛలో కాకతీయ పేరిట రాష్ట్ర సదస్సును ఏర్పాటు చేస్తుందన్నారు. ఈ సదస్సును జయప్రదం చేయాల్సిందిగా రాష్ట్రంలో 12యూనివర్శిటీలలో పనిచేస్తున్న కాంట్రాక్టు అసిస్టెంట్ ప్రొఫెసర్లను మేధావులను కెయుసీటీఎ-జేఏసీ కోరుతుందన్నారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ డాక్టర్ చిర్ర రాజు, డాక్టర్ సాధు రాజేశ్, డాక్టర్ మామిడాల లింగయ్య, డాక్టర్ కనకయ్య, డా.పుల్లా రమేష్, డా.సదాశివ్, డా.ఫిరోజ్‌పాషా, డా.అరూరి సూరనయం, డా.ఎస్.సతీష్ తదితరులు పాల్గొన్నారు.




## ఘనంగా ఎన్‌టీఆర్ శతజయంతి ఉత్సవాలు

**రఘునాథపల్లి, మే28 ప్రభాతవార్త :**



బడుగు బలహీనవర్గాల ఆశాజ్యోతి మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారకరామారావు అని తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు బొక్క రామచంద్రయ్య అన్నారు. ఆదివారం మండలకేంద్రంలోని తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు స్వర్గీయ నందమూరి తారకరామారావు శతజయంతి ఉత్సవాల సందర్భంగా రఘునాథపల్లి మండలకేంద్రంలో మండలపార్టీ అధ్యక్షులు బొక్క రామచంద్రయ్య ఆధ్వర్యంలో ఎన్‌టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి పార్టీ జెండా ఆవిష్కరణ చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ తెలుగు వారి ఆత్మగౌరవాన్ని ప్రపంచానికి చాటిచెప్పి తొమ్మిదినెలల వ్యవధిలోనే అప్పటి ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో సమాజమే దేవాలయం ప్రజలే నాదేవుళ్లు అనే నినాదంతో రాష్ట్రంలో అధికారంలోకి రావడం జరిగిందన్నారు. కూడు, గూడు, నీడ అనే నినాదంతో పటేల్ పట్వారి వ్యవస్థను కూకటి వేళ్లతో పీకేసి ప్రజాస్వామ్యాన్ని ప్రజలకు అందుబాటులోకి తీసుకవచ్చిన మహనీయుడు స్వర్గీయ ఎన్‌టీఆర్ అని కొనియాడారు. బడుగు బలహీన వర్గాలకు అండగా ఉంటూ సమాజంలో అనేక రుగ్మతలను రూపుమాపి స్త్రీలకు ఆర్థిక, సామాజిక స్వేచ్ఛను కల్పించిన గొప్ప వ్యక్తి అని కొనియాడారు. రాబోయే రోజులలో టీడీపీ పార్టీకి పూర్వ వైభవం తీసుకరావడానికి ప్రజలు, కార్యకర్తలు కృషి చేయాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో రాష్ట్రపార్టీ కార్యదర్శి ఎడ్ల మల్లేశ్, రాష్ట్ర బీసీసెల్ కార్యదర్శి ఉమ్మగోని నరసయ్య, మాజీ ఎంపీటీసీ ఎడ్ల బాలక్క, పార్టీసీనియర్ నాయకులు అడ్డూరి శ్రీనివాస్, పన్నాల శ్రీనివాస్, కాదునూరి మధుసూదన్ పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌పార్టీ హన్మకొండ జిల్లా కోఆర్డినేటర్‌గా కొలిపాక సతీష్

**స్టేషన్‌ఘన్‌పూర్, మే28 ప్రభాతవార్త :** కాంగ్రెస్‌పార్టీ హన్మకొండ జిల్లా కోఆర్డినేటర్‌గా స్టేషన్‌ఘన్‌పూర్ డివిజన్‌కేంద్రానికి చెందిన కొలిపాక సతీష్ నియమితులయ్యారు. ఈసందర్భంగా ఆదివారం సతీష్ మాట్లాడుతూ ఆను గతంలో ఎన్ఎస్‌యుఐ స్టేషన్‌ఘన్‌పూర్ పట్టణ అధ్యక్షునిగా, ఉమ్మడి వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శిగా, రాష్ట్ర కోఆర్డినేటర్‌గా, యువజన కాంగ్రెస్ జిల్లా ఉపాధ్యక్షునిగా, ప్రాబగండ కమిటీ సభ్యునిగా, కాంగ్రెస్‌పార్టీ ఉమ్మడి జిల్లాలో జాయింట్ కార్యదర్శిగా, ప్రధాన కార్యదర్శిగా పనిచేయడం జరిగిందన్నారు. దాదాపు 24సంవత్సరాల నుంచి కాంగ్రెస్‌పార్టీలో పనిచేయడం జరిగిందని, ప్రస్తుతం క్షేత్రస్థాయిలో కాంగ్రెస్‌పార్టీ బలోపేతానికి కృషి చేస్తానన్నారు. అలాగే రానున్న ఎన్నికల్లో కాంగ్రెస్‌పార్టీ అభ్యర్థి గెలుపుకోసం పనిచేస్తానని, తనపై నమ్మకంతో తనకు ఈ పదవి అప్పగించిన ఏఐసీసీ మాజీ అధ్యక్షులు సోనియాగాంధీ, రాహుల్‌గాంధీకి ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే, ప్రధాన కార్యదర్శి ప్రియాంక గాంధీ, టీపీసీసీ అధ్యక్షులు రేవంత్‌రెడ్డి, రాష్ట్ర ఇన్‌చార్జి మాణిక్ ఠాక్రే, మాజీ టీపీసీసీ అధ్యక్షులు పొన్నాల లక్ష్మయ్య, సీఎల్‌పీ నాయకులు భట్టి, ములుగు ఎమ్మెల్యే సీతక్క, హన్మకొండ జిల్లా అధ్యక్షులు నాయిని రాజేందర్‌రెడ్డి తదితరులకు సతీష్ కృతజ్ఞతలు తెలిపారు.

## నేటి ప్రజావాణి కార్యక్రమం రద్దు

**ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :** నేడు (సోమవారం) జరిగే ప్రజావాణి కార్యక్రమాన్ని రద్దు చేస్తున్నట్లు జిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య ఆదివారం ఒక ప్రకటనలో పేర్కొన్నారు. జిల్లాలో దశాబ్ది ఉత్సవాల సందర్భంగా ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతకుమారి వీడియోకాన్ఫరెన్స్ ఉన్నందున, సీఎం క్రీడా పోటీల నిర్వహణకు జిల్లా అధికారులకు ప్రత్యేక విధులు కేటాయించిన నేపథ్యం, జిల్లాలో ఎండల తీవ్రత ఎక్కువగా ఉన్న దృష్ట్యా ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు రావద్దనే ఉద్దేశంతో ఈనెల 29న( సోమవారం) ప్రజావాణి కార్యక్రమాన్ని వాయిదా వేస్తున్నట్లు తెలిపారు. జిల్లాలోని ప్రజలు నేడు కలెక్టరేట్ కార్యాలయానికి రావద్దని ఆయన కోరారు.

# బిజెపి సంక్షేమ పథకాలు ప్రజలకు వివరించాలి

**బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు**

**కొండేటి శ్రీధర్**




**ఐనవోలు ప్రభాతవార్త మే 28:**
భారతీయ జనతా పార్టీ ప్రజా శ్రేయస్సు కోసం ప్రతిష్టాత్మకంగా ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు ఇంటింటికి చేరేలా ప్రణాళికలు సిద్దం చేయాలని బిజెపి వరంగల్ జిల్లా అధ్యక్షులు కొండేటి శ్రీధర్ అన్నారు. ఆదివారం ఐనవోలు మండలంలో మండల పార్టీ అధ్యక్షులు అడ్డగట్ల రాజేంద్రప్రసాద్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన మండల కార్యవర్గ సమావేశంలో ఆయన ముఖ్య అతిదిగా పాల్గొన్నారు, ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బిజెపి అధికారంలోకి వచ్చి తొమ్మిదేళ్ళు అవుతుందని ఇప్పటికీ కేంద్ర ప్రభుత్వం ప్రవేశ పెట్టిన సంక్షేమ పథకాలు ప్రతి ఇంటికి చేరడం లేదని అన్నారు. గ్రామ స్థాయినుండి ప్రతి ఒక్క కార్యకర్త నాయకులు కంకణ భద్దులై బిజెపి సంక్షేమ పథకాలు ఇంటింటికి చేరేలా ప్రణాళికా బద్ధంగా ఈ నెల 30నుండి వచ్చేనెల జూన్ 30వరకు ప్రజా క్షేత్రంలో కార్యక్రమాలు నిర్వహించాలని అన్నారు. బూతు స్థాయి కార్యకర్తలతో కలిసి మహాజన్ సంపర్క్ అభియాన్‌ను కార్యకర్తలు సంయుక్తంగా నిర్వహించాలని సూచించారు. రాబోయే ఎన్నికల్లో బిజెపి గెలుపు కాయమని అధికార పార్టీపై ప్రజల్లో ఉన్న వ్యతిరేకత బిజెపిని గెలిపిస్తుందని ధీమా వ్యక్తం చేశారు. అనంతరం కక్కిరాలపల్లికి చెందిన గూబ దేవేందర్‌కు బిజెపి మండల ఉపాధ్యాక్షులుగా భాధ్యత అప్పజెప్పారు. ఈ కార్యక్రమంలో వర్ధన్నపేట నియోజవకర్గ కన్వీనర్ ముత్తిరెడ్డి కేశవ రెడ్డి, హన్మకొండ జిల్లా కార్యదర్శి గుండెకారి కోటేశ్వర్‌రావు, జిల్లా కోశాదికారి బొల్లపల్లి మహేశ్ గౌడ్, జిల్లా నాయకులు లక్ష్మణ్ రావు, సీనియర్ నాయకులు దండు కిషన్, బిజెవైఎం వర్ధన్నపేట నియోజవకర్గ కన్వీనర్ గుండపు యుగెందర్, మండల నియోజక వర్గం, జిల్లా నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయ విప్లవ కారుడు స్వర్గీయ ఎన్‌టిఆర్

**కన్నుల పండుగలా జరిగిన ఎన్‌టిఆర్ శతదినోత్సవ వేడుకలు**

**టిడిపి రాష్ట్ర నామకులు చిలువేరు రవిందర్**



**వరంగల్ ప్రభాతవార్త మే 28:**
రాజకీయంలో విప్లవం సృష్టించిన తెలుగు ప్రజల ఆరాధ్యదైవం స్వర్గీయ నందమూరి తారక రామారావు శతదినోత్స వ జన్మదిన వేడుకల్లో పాల్గొనే అవకాశం రావడం సంతోష దాయకమని టిడిపి రాష్ట్ర నాయకులు చిలువేరు రవిందర్ తన అబిప్రాయం వ్యక్తం చేశారు. ఆంధ్రప్రదేశ్‌లోని రాజమహేంద్రవరం జిల్లాలో ఏర్పాటు చేసిన ఎన్‌టిఆర్ శతదినోత్స వ జన్మదిన వేడుకలకు వరంగల్ జిల్లా తూర్పు నియోజక వర్గం నుండి టిడిపి శ్రేణులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా రాజమహేంద్రవరం జిల్లాలోని రావుల పాలెంలోని స్వర్గీయ ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాలులు అర్పించారు. అనంతరం చిలువేరు రవిందర్ మాట్లాడుతూ దేశంలోని తెలుగు ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్న మహానీయుడు యుగపురుషుడు అని కొనియాడారు. ఎన్‌టిఆర్ చేపట్టిన రెండు రూపాయలకు కిలో బియ్యం, పేదవాడికి పక్కా ఇండ్ల నిర్మాణం, రైతన్నకు ఆర్ఫ్ ఫవర్ సబ్సిడీ, మహిళా మణులకు చేసిన సేవలు, బడుగు బలహీన వర్గాల ఎస్సీ ఎస్టీ బీసీ ప్రజలకు రాజకీయ చైతన్యం నేర్పిన ఘనత ఎన్‌టిఆర్‌కే దక్కుతుందని అన్నారు. తెలుగు వారి ఆత్మ గౌరవాన్ని ప్రపంచ నలుమూలలా వ్యాపింప చేసిన రాజకీయ విప్లవ కారకునికి భారత రత్న ఇచ్చి గౌరవించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

# వీర సావర్కర్ దేశానికి చేసిన సేవలు చిరస్మరణీయం

**రెండు సార్లు యావజ్జీవ శిక్ష అనుభవించిన దేశ భక్తుడు**

**గ్రేటర్ వరంగల్ 40వ డివిజన్ అధ్యక్షులు మాచర్ల చిన్నారావు**



**వరంగల్ ప్రభాతవార్త మే 28:**
స్వాతంత్ర్య సమరయోధుడు అమరవీరుడు వీర సావర్కర్ దేశానికి చేసిన సేవలు ఆయన దేశ భక్తి చిరస్మరణీయమని సీనియర్ బిజెపి నాయకులు గ్రేటర్ వరంగల్ 40వ డివిజన్ అధ్యక్షులు మాచర్ల చిన్నారావు అన్నారు. ఆదివారం ఉర్సు బొడ్రాయి సమీపంలో వీర సావర్కర్ జయంతి సందర్భంగా ఆయన చిత్రపటానికి పూల మాలలు వేసి ఘనంగా నివాలులు అర్పించారు. ఈ సందర్భంగా చిన్నారావు మాట్లాడుతూ అప్పటి బ్రిటీష్ పాలనలో ఫ్రీ ఇండియా సొసైటీ అనే సంస్థను ఏర్పాటు చేసి 1857లో తిరుగుబాటు తరహాలో గెరిల్లా యుద్ధానికి రూపకల్పన చేశాడు. భారత స్వాతంత్ర్యం యుద్ధ చరిత్ర పేరుతో రాసిన పుస్తకానికి స్వేఛ్చకోసం బ్రిటీష్ వారికి వ్యతిరేకంగా ఎందరో భారతీయులను ప్రేరేపించింది. బ్రిటీష్ ప్రభుత్వంపై ఎన్నోరకాల తిరుగు బాటు చేయడంతో యాభై ఏళ్ళ జైలు శిక్ష అండమాన్ నికోభార్ ద్వీపంలో అనుభవించాడు. వీర సావర్కర్ జీవిత చరిత్ర, దేశ భక్తి భావితరాలకు అందించాల్సిన భాధ్యత కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలపై ఉందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌టిఐ సెల్ కన్వీనర్ మాచర్ల దీన్‌దయాల్, ఆమంచ శ్యాం, మేకల లింగమూర్తి, కె.రవినాథ్, మాచర్ల శారద, నీరజ, లలిత, కాంతమ్మ తదితరులు పాల్గొన్నారు.

# వరంగల్ వార్త

## మీసేవా కేంద్రంపై తాహశీల్దార్‌కు పిర్యాదు

**ఎల్కతుర్తి ప్రభాతవార్త మే 28:**



మండల వివారులోని మీసేవా కేంద్రం స్థానిక సిపిఐ నాయకులు కుమ్మక్కై సూరారం గ్రామ శివారులోని ప్రభుత్వ భూములను ఆన్‌లైన్ చెయ్యడంపై గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఆ రికార్డులను పిరశీలించి తక్షణమే నిలిపి వేయాలని స్థానిక తహశీల్దార్‌కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా గ్రాములు మాట్లాడుతూ గ్రామ శివారులోని ప్రభుత్వ భూమిని మండల పరిదిలోని ఇండ్లు లేనివారికి ఇప్పిస్తున్న సిపిఐ నాయకులు స్థానికేతరులకు ఇవ్వడం పై ఆగ్రహం వ్యక్తం చేశారు. సిపిఐ నాయకుల ఆన్‌లైన్ నిర్వాహకులు సంయుక్తంగా చేస్తున్న మోసాలను విచారించి తక్షణమే నిలిపి వేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ సంఘం రాష్ట్ర నాయకులు జిల్లా ఇంచార్జి మేకల చేరాలు, మాజీ సర్పంచ్ బిఎ కొమురయ్య, ఈసంపెల్లి స్వామి, మేకల వాసుదేవ్, ములుగూరు సంజీవ్ కుమారస్వామి, మేకల ప్రవీణ్, మారుపాక మొండయ్య, మేకల రవిందర్, బుగ్గ మంకయ్య, మేకల దేవయ్య తదితరులు పాల్గొన్నారు.

## అజర హాస్పిటల్స్‌కు కిడ్నీ ట్రాన్స్ ప్లాంటేషన్ మంజూరు



**ప్రభాతవార్త-పోచమ్మమైదాన్**
గ్రేటర్ హనుమకొండ మహానగరం ములుగు రోడ్డు ప్రాంత పరిధిలోని అజర హాస్పటల్స్‌కు రాష్ట్ర ప్రభుత్వం నుండి ఉత్తర తెలంగాణలోనే తొలి కిడ్నీ ట్రాన్స్ ప్లాంటేషన్‌కు అనుమతి లభించింది.ఈ మేరకు తెలంగాణ రాష్ట్ర వైద్య,ఆరోగ్య శాఖకు చెందిన మానవ అవయవ మార్పిడి కమిటీ విభాగం చైర్మన్ అనుమతి మంజూరు సర్టిఫికేట్ జారీ చేశారు.దీంతో ఉమ్మడి వరంగల్ జిల్లా పరిధిలో ప్రజలకు మొదటి సారిగా కిడ్నీ ట్రాన్స్ ప్లాంటేషన్ వైద్యం అందుబాటులోకి రావడం హర్షనీయం అని ఇప్పటికే పలు వైద్య విభాగాలలో అత్యాధునిక వైద్య సేవలు అందిస్తూ వస్తున్న అజర హాస్పిటల్స్‌లో హైదరాబాద్‌కే పరిమితం అయిన కిడ్నీ ట్రాన్స్ ప్లాంటేషన్ లాంటి అత్యాధునికమైన వైద్య సదుపాయం అందుబాటులోకి రావడం జరిగింది.ఈ సందర్భంగా అజర హాస్పిటల్స్ ఎం.డి.శివసుబ్రమణ్యం మాట్లాడుతూ తమ హాస్పిటల్స్‌కు కిడ్నీ ట్రాన్స్ ప్లాంటేషన్ అనుమతి రావడం ద్వారా ఉమ్మడి జిల్లాల ప్రజలకు మరింత మెరుగైన అత్యాధునిక వైద్య సేవలు అందుబాటులోకి వచ్చినట్లుగా ఆయన తెలిపారు.ఈ సేవలను ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని ఎం.డి సూచించారు.

## సురగాని వెంకటేశ్వర్లు మృతి భాదాకరం



**మునగాల, మే 28 ప్రభాతవార్త**

సురగాని వెంకటేశ్వర్లు మృతి భాదాకరమని కోదాడ ఎమ్మెల్యే బొల్లం మల్లయ్య యాదవ్ అన్నారు. ఆదివారం మండల పరిధిలోని నారాయణ గూడెం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ గ్రామశాఖ అధ్యక్షుడు సురగాని రాంబాబుగౌడ్ తండ్రి వెంకటేశ్వర్లు ఇటీవల కాలంలో మృతి చెందగా ఎమ్మెల్యే వారి నివాసంలో ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా కుటుంబ సభ్యులను పరామర్శించి వారికి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో రైతు సమన్వయ సమితి మండల అధ్యక్షుడు సుంకర అజయ్‌కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు తొగరు రమేష్, మాజీ జడ్పీటీసి కోల ఉపేందర్, సొసైటీ చైర్మన్ తొగరు సీతారాములు, మాజీ ఎంపిటిసి వీరారెడ్డి, బిఆర్ఎస్ నాయకులు లింగయ్య యాదవ్, నాగిరెడ్డి, ఎల్‌పి రామయ్య, దొంగరి శ్రీనివాస్, విద్యార్థి విభాగం అధ్యక్షుడు పాషా, గ్రామ పెద్దలు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## టిడిపి ఆధ్వర్యంలో ఎన్‌టిఆర్ శత జయంతి వేడుకలు



**కోదాడ టౌన్, మే 28 ప్రభాతవార్త**

ఎన్‌టిఆర్ శత జయంతి సందర్భంగా పట్టణంలోని ఖమ్మం క్రాస్ రోడ్డులో ఉన్న ఎన్‌టిఆర్ విగ్రహానికి తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో అభిమానులు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొని ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. టిడిపి పట్టణ అధ్యక్షుడు ఉప్పగండ్ల శ్రీనివాసరావు ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి మిఠాయిలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ రాజకీయాలకు వన్నె తెచ్చిన మహనీయుడని, బడుగు బలహీన వర్గాలకు రాజకీయాల్లో పెద్ద పీట వేసి కాంగ్రెస్ పాలనకు చరమగీతం పాడిన యోధుడని, సినీ రంగం, రాజకీయ రంగంలో తనదైన శైలిలో ప్రజల ఆదరాభిమానాలు పొందడంతో పాటు రాష్ట్ర, జాతీయ రాజకీయాల్లో తెలుగు ప్రజలకు పేరు ప్రఖ్యాతలు తీసుకువచ్చారని ఈ సందర్భంగా వారి సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శి నంబూరి సూర్యం, మండల కన్వీనర్ పిట్టల శోభన్‌బాబు, వేమూరి సురేష్, ముత్తవరపు కోటేశ్వరరావు, ఏటుకూరి సురేష్, రేవంత్‌రెడ్డి, షేక్ బాబా, కొత్తా రాంబాబు, ఈవిఆర్ చౌదరి, చల్లా బాబు, జనార్ధన్‌రెడ్డి, దామరచర్ల వీరప్రసాద్, చావా హరి, నర్రా రమేష్, హన్మంతరావు, వనపర్తి నాగేశ్వరరావు, బత్తిని రవి, కోటి వీరయ్య తదితరులు పాల్గొన్నారు.

## గంగమ్మ తల్లి దేవాలయానికి విరాళం అందించిన కందుల మధు



**కోదాడ రూరల్, మే 28 ప్రభాతవార్త**

పట్టణ పరిధిలో గల కొమరబండ శ్రీశ్రీశ్రీ గంగమ్మ తల్లి దేవాలయానికి ఓయు జెఎసి రాష్ట్ర అధ్యక్షుడు కందుల మధు రూ. 30 వేలు విరాళ ం అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలందరూ గంగమ్మ తల్లి ఆశీస్సులతో సుఖ సంతోషాలతో ఆయురారోగ్యాలతో పది కాలాల పాటు చల్లగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రెస్ క్లబ్ జిల్లా అధ్యక్షుడు కారింగుల అంజన్‌గౌడ్, గ్రామ పెద్దలు, యాదవ సంఘం నాయకులు పాల్గొన్నారు.

# ఎన్‌టిఆర్ పిలుపుతోనే తాను రాజకీయాల్లోకి వచ్చా

***కోదాడ రూరల్, మే 28 ప్రభాతవార్త***

సాధారణ రైతు కుటుంబంలో జన్మించిన తనకు 1985లో ప్రత్యేకంగా పిలిచి కోదాడ నుండి సీటు వచ్చి తనను రాజకీయాల్లోకి ఆహ్వా నించిన మహానుభావుడు ఎన్‌టిఆర్ అని మాజీ ఎమ్మెల్యే వేనేపల్లి చందర్‌రావు అన్నారు. ఆదివారం ఎన్‌టిఆర్ శతజయంతి సందర్భంగా మండల పరిధిలోని నల్లబండ గూడెం గ్రామంలో ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివా ళులు అర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ ఎన్‌టిఆర్ నాడు కల్పించిన అవకాశం తోనే తను రాజకీయాల్లోకి వచ్చి నాలుగు సార్లు ఎమ్మెల్యేగా ఈ స్థాయికి ఎదిగి ఈ ప్రాంత ప్రజలకు సేవ చేసే భాగ్యం దక్కింద న్నారు. నాలాంటి ఎందరికో రాజకీయాల్లో అవకాశం కల్పించిన గొప్ప మహనీయుడు ఎన్‌టిఆర్ అని ఈ సందర్భంగా వారిని స్మరించారు. రాజకీయాలకు వన్నె తెచ్చిన మహనీయుడని, మహిళల్లో రాజకీయ చైతన్యం తెచ్చి బడుగు బలహీన వర్గాలకు రాజకీయాల్లో పెద్దపీట వేసి సినీ, రాజకీయ రంగంలో తనదైన శైలిలో ప్రజల మన్ననలు పొందిన మహ నీయుడు ఎన్‌టిఆర్ అని కొనియాడారు. అనంతరం పేదలకు అల్పాహారాన్ని పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, ముండ్రా రంగారావు, మేకల ప్రతాప్, ము ండ్రా గోపి, నారాయణ, నాగార్జున, బెంజిమెన్, ఈదర వెంకటేశ్వర్లు, యరమాల నాగార్జున, నాగేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.



## కాకతీయ సేవా సమితి ఆధ్వర్యంలో ఎన్‌టిఆర్ శత జయంతి వేడుకలు

**కోదాడ టౌన్, మే 28 ప్రభాతవార్త**

ఎన్‌టిఆర్ శత జయంతి సందర్భంగా పట్టణంలోని ఖమ్మం క్రాస్‌రోడ్డులో ఉన్న ఎన్‌టిఆర్ విగ్రహానికి కాకతీయ సేవా సమితి సభ్యులు ఆదివారం పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు. ఎన్‌టిఆర్ అభిమానుల మధ్య భారీ కేక్‌ను కట్ చేసి నినాదాలు చేశారు. అనంతరం పేదలకు అల్పాహారాన్ని పంపిణీ చేసి పట్టణంలో ర్యాలీగా తరలివెళ్లి ప్రభుత్వ వైద్యశాలలో రోగులకు పండ్లు, బ్రెడ్ అందజేశారు. ఈ సందర ్భంగా సేవా సమితి సభ్యులు మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీ స్థాపించిన అనతి కాలంలోనే పార్టీకి అధికారంలోకి తీసుకువచ్చి పేదలకు సంక్షేమ పథకాలు అమలు చేసి బడుగు బలహీన వర్గాలకు రాజకీయ చైతన్యం కల్పించిన గొప్ప మహోన్నత వ్యక్తి ఎన్‌టిఆర్ అని ఈ సందర్భంగా వారి సేవలను కొనియాడారు. సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్ల అని చాటి చెప్పి పేద ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోయిన మహనీయుడు అని తెలుగు జాతికి ప్రపంచ స్థాయిలో గుర్తింపు తీసుకువచ్చారన్నారు. ఈ కార్యక్రమంలో సేవా సమితి అధ్యక్షులు పెదనాటి వెంకటేశ్వర్లు, రావెళ్ల సీతారామయ్య, మాజీ డిసిసిబి చైర్మన్ ముత్తవరపు పాండురంగారావు, బత్తినేని హనుమంతరావు, పోటు రంగారావు, జగన్మోహన్‌రావు, గంట సత్యనారాయణ, డాక్టర్ బోస్, కర్రి సుబ్బారావు, కాకర్ల వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.



## పూర్వ విద్యార్థుల సమ్మేళనం

**కోదాడ రూరల్, మే 28 ప్రభాతవార్త**

పట్టణ పరిధిలోని తమ్మరబండపాలెం ఉన్నత పాఠశాలలో 1997-98 విద్యా సంవత్స రానికి చెందిన పదవ తరగతి విద్యార్థులు ఆదివారం పట్టణంలోని శ్రీరస్తు ఫంక్షన్ హాల్‌లో పూర్వ విద్యార్థుల సమ్మేళన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా పూర్వ విద్యార్థులు గత స్మృతులను స్మరించుకుంటూ గురువులను ఘనంగా సన్మానించారు. అదే విధంగా ఉపాధ్యాయులు మాట్లాడుతూ మీకు విద్య నేర్పిన మేము ఎప్పటికీ ఉపాధ్యాయులుగానే ఉంటామని మా దగ్గర విద్య నేర్చుకున్న విద్యార్థులు డాక్టర్లు, ఇంజనీర్లు, ఉపాధ్యాయులు, ఉన్నత స్థాయి వ్యక్తులుగా ఎదుగుతారన్నారు. ఎంత ఎత్తు ఎదిగినా ఉన్నత స్థాయిలో ఉన్నా గురువులను మరవకుండా ఇలా పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించి ఈ సందర్భంగా గురువులను సన్మానించుకోవడం భారతీయ విద్యార్థుల సాంప్రదాయని తెలిపారు. 25 వసంతాలు పూర్తి చేసుకున్న సందర ్భంగా పూర్వ విద్యార్థులు పాల్గొని గత స్మృతులను స్మరించుకుంటూ ఆనందం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సీతారామయ్య, శ్యాంసుందర్, ధనలక్ష్మి, వసంత, వెంకటేశ్వర్లు, బాలేమియా, రామారావు, సంగమేశ్వర, వేనేపల్లి శ్రీను, వెంకటేశ్వర్లు, పూర ్వ విద్యార్థులు వేముల సైదులు, రామలింగాచారి, శ్రీను, వీరబాబు, అల్వాల వెంకట్, రాధాకృష్ణ, స్వామి, జానిపాషా, గోరే, డాక్టర్ శ్రీను, పూర్ణచందర్‌రావు, జగదీష్, ఇస్మాయిల్, శంకర్, జానకి, సుజాత, లక్ష్మి, నాగమణి, రాధిక, కల్పన, పార్వతి తదితరులు పాల్గొన్నారు.



## ఆర్‌ఎంపిల నూతన కమిటీ ఎన్నిక

**మునగాల, మే 28 ప్రభాతవార్త**



రూరల్ మెడికల్ ప్రాక్టీషనర్స్ అసోసియేషన్ మండల నూతన కమిటీని ఆదివారం స్థానిక పబ్లిక్ స్కూల్‌లో జరిగిన సమావేశంలో ఎన్నుకున్నారు. మండల అధ్యక్షుడిగా ఎరుకల శ్రీశైలం, వర్కింగ్ ప్రెసిడెంట్‌గా చిరందాసు ఉపేంద్రచారి, కోశాధికారి సిహెచ్ బాబు, ఆర్గనైజింగ్ సెక్రటరీ ఎస్‌కె ఖాదర్ లను ఎన్నుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆర్‌ఎంపిల అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు పొనుగోటి భుజంగరావు, ప్రధాన కార్యదర్శి వెంకన్నగౌడ్, క్రమ శిక్షణ సంఘం అధ్యక్షుడు ఎస్పీ వెంకటప్పయ్య, తాళ్లపల్లి భాస్కర్, నాగ రాజు, రవిబాబు, లేల లింగయ్య, వెంకటప్పయ్య, చారి, రజనీకాంత్, లాలు, జగత్‌పాషా, జానీ, వివిధ గ్రామాల నుండి ఆర్‌ఎంపిలు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల అపూర్వ సమ్మేళనం

**మునగాల, మే 28 ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో 1981-82 విద్యా సంవత్స రంలో పదవ తరగతి బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం పాఠశాలలో ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం నిర్వహించారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ నాటి గురువులు తమకు విద్య, క్రమశిక్షణ నేర్పించడంతోనే తాము పలు రంగాల్లో రాణించి ఉన్నత స్థాయిలో స్థిరపడినట్లు తెలిపారు. నేర్చుకున్న విద్య జీవిత కాలం ఉపయోగ పడుతుందన్నారు. ఆనాటి మధుర స్మృతులను జ్ఞాపకం చేసుకున్నారు. ఈ సందర్భంగా నాటి గురువులను పూలమాలలు, శాలువాలతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు, పూర్వ విద్యార్థులు పాల్గొన్నారు.



# ఇందిరా అనాధ వృద్ధాశ్రమంలో అన్నదానం

**మునగాల, మే 28 ప్రభాతవార్త**

దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టిఆర్ శత జయంతి ఉత్సవాల సందర్భంగా ఆదివారం మండల పరిధిలోని ముకు ందాపురం శివారులో గల ఇందిర అనాథ వృద్ధాశ్రమంలో సామాజిక కార్యకర్త వేమూరి సత్యనారాయణ ఆధ్వర్యంలో వృద్ధులు, మానసిక వికలాంగులు, అనాథలకు అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఎన్‌టిఆర్ జయంతి సందర్భంగా కేక్ కట్ చేసి స్వీట్లు, పండ్లు పంపిణీ చేశారు. ముందుగా మండల పరిధిలోని నర్సింహా పురం గ్రామంలో వేమూరి సత్యనారాయణ, బొమ్మ చిన్న వెంకన్న, కారింగుల సైదులుతో కలిసి ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి కేక్ కట్ చేసి పండ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నందమూరి తారకరామారావు తెలుగు జాతి ఖ్యాతిని దశదిశలా వ్యాపింపజేసి ఎన్నో సంస్కరణలకు ఆజ్యం పోసిన ఆధ్యుడని, సమాజమే దేవాలయం ప్రజలే దేవుళ్లని బడుగు బలహీన వర్గాలకు అనేక సంక్షేమ పథకాలు అంద జేసిన మహనీయుడు అని కొనియాడారు. నందమూరి తారకరామారావు



జీవితం ఆదర్శనీయమన్నారు. ఈ కార్యక్రమంలో నరాల రుక్మారావు, అల్లి చిన్నరామయ్య, చెరువుపల్లి లింగయ్య, బారి లక్ష్మయ్య, తోకల లక్ష్మయ్య, వీరబోయిన వెంకన్న, వీరస్వామి, నారయ్య, అల్లి చిన్న, అల్లి వెంకయ్య, రామకృష్ణ, ఆశ్రమ నిర్వాహకురాలు నాగిరెడ్డి విజయమ్మ పాల్గొన్నారు.

# మండలంలో ఘనంగా ఎన్‌టిఆర్ జయంతి వేడుకలు

**నడిగూడెం, మే 28 ప్రభాతవార్త**

తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు. దివంగత మాజీ ముఖ్యమంత్రి ఎన్‌టిఆర్ శత జయంతి వేడుకలను మండలంలోని కాగిత రామచంద్రాపురం, నడిగూడెం, బృందావనపురం, తెల్లబెల్లి గ్రామాల్లో ఆదివారం ఘనంగా నిర్వహించారు. పార్టీ నాయకులు ఎన్‌టిఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షుడు గుండు నాగేశ్వరరావు మాట్లాడుతూ బలహీనవర్గాల అభ్యున్నతికి ఎన్నో సంక్షేమ పథకాలు ప్రవేశపెట్టిన ఘనత ఎన్‌టిఆర్‌కు దక్కుతుందన్నారు. మహిళలకు చట్టసభల్లో రిజర్వేషన్లు కల్పించింది టిడిపి ప్రభుత్వమేనన్నారు. ముఖ్య మంత్రిగా ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర అభివృద్ధికి ఎన్‌టిఆర్ చేసిన కృషి ఎనలేని దన్నారు. ఆయన ఆశయసాధనకు కృషి చేయాలన్నారు. పార్టీ జెండాను



ఆవిష్కరించి స్వీట్లు పంపిణీ చేశారు. బృందావనపురంలో తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు దొంతగాని శ్రీనివాస్ ఆధ్వర్యంలో ఎన్‌టిఆర్ జయంతి వేడుకలను నిర్వహించారు. నాయకులు ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎస్‌కె జహీర్, రఫీ, సతీష్‌రెడ్డి, స్టాలిన్, రాములు, రామకృష్ణ, వెంకన్న, రబాని, లింగయ్య, మల్సూరు తదితరులు పాల్గొన్నారు.

# వ్యవసాయ కార్మిక సంఘ నాయకులపై దాడి అమానుషం

**నడిగూడెం, మే 28 ప్రభాతవార్త**



మోతె మండలం విభళాపురం, అప్పన్నగూడెం గ్రామాల్లో అర్హులకు డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇవ్వాలని ఆందోళన చేస్తున్న వ్యవసాయ కార్మిక సంఘం నాయకులపై మోతె ఎస్‌ఐ దాడికి పాల్పడడం అమానుషమని డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్షుడు కాసాని కిషోర్ అన్నారు. ఆదివారం స్థానిక పార్టీ కార్యాలయంలో జరిగిన సంఘ మండల సమావేశంలో ఆయన మాటా ్లడారు. ఎస్‌ఐ చర్యను తీవ్రంగా ఖండించారు. శాంతియుతంగా నిరసన చేస్తున్న వారిపై ఎస్‌ఐ విచక్షణ కోల్పోయి దాడి చేయడ ం సరైంది కాదన్నారు. ఈ విషయమై సమగ్ర విచారణ జరిపి ఎస్‌ఐపై చర్యలు తీసుకోవాలని కోరారు. అర్హులందరికీ డబుల్ బెడ్‌రూమ్ ఇళ్లు ఇవ్వాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఎల్లయ్య, అంజి, వీరబాబు, సతీష్, వెంకీ, దినేష్ తదితరులు పాల్గొన్నారు.

# స్వచ్ఛంధంగా కంపచెట్లు తొలగించిన గ్రామ ప్రజలు

**అనంతగిరి, మే 28 ప్రభాతవార్త**



అది అడవి కాదు... ఊరే... అయినా అడవిని తలపించేలా ఏపుగా కంపచెట్లు పెరిగాయి. నివాసాల మధ్య ఇవి ఉండడంతో స్థానిక ప్రజలు అగచాట్లకు గురవుతున్నారు. దీనికి తోడు చెత్త చెదారం ఎక్కువగా ఉండడంతో ఆ ప్రాంతంలో దుర్వాసన వెదజల్లుతుంది. దీంతో స్థానికులే పాలకులై స్వచ్ఛంధంగా జెసిబితో కంపచెట్లను తొలగించిన ఘటన మండల పరిధిలోని అమీనాబాద్ గ్రామంలో చోటుచేసుకుంది. ఈ సమస్యను స్థానికులు పలుమార్లు పంచాయితీ కార్యదర్శి, సర్పంచ్ దృష్టికి తీసుకెళ్లినా వారు స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఓ వైపు రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన స్పెషల్ డ్రైవ్ పారిశుధ్య కార్యక్రమాలు పూర్తి చేయాలని ఆదేశాలు జారీ చేసినా స్థానిక సర్పంచ్, కార్యదర్శి నేటి వరకు 10 శాతం పనులు కూడా పూర్తి చేయకపోవడం గమనార్హం. మండల అధికారుల పర్యవేక్షణ లోపంతో గ్రామ అభివృద్ధి కుంటుపడిందని, ఇప్పటికైనా జిల్లా అధికారులు స్పందించి గ్రామాన్ని సందర్శించి ప్రజల సమస్యలు పరిష్కరించాలని గ్రామ ప్రజలు కోరుతున్నారు.

# ఈ నెల 31న విగ్రహాల ఆవిష్కరణ

**మునగాల, మే 28 ప్రభాతవార్త**

మండల పరిధిలోని గణపవరం గ్రామంలో ఏర్పాటు చేసిన భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్, బాబూ జగ్జీవన్‌రామ్, మహాత్మ జ్యోతిరావుపూలే విగ్రహాల ఆవిష్కరణ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు తెలిపారు. ఆదివారం వారు గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో మాట్లాడుతూ జాతీయ నాయకుల విగ్రహావిష్కరణ కార్యక్రమాన్ని ఎమ్మార్పీఎస్ వ్యవస్థాపకులు మందకృష్ణ మాదిగ, భరత్ భూషణ్, ఉస్మానియా యూనివర్సిటీ ప్రొఫెసర్ కాశీంతో పాటు జిల్లా నాయకులు పాల్గొంటారని తెలిపారు. విగ్రహాల ఆవిష్కరణ అనంతరం గ్రామంలో భారీ బహిరంగ సభ నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు.

# పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**సంస్థాన్‌నారాయణపురం, మే 28 ప్రభాతవార్త**



సంస్థాన్‌నారాయణపురం జెడ్పీ ఉన్నత పాఠశాలకు చెందిన 1977–78 ఎస్సెస్సీ పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ఘనంగా నిర్వహించారు. నాటి ఉపాధ్యాయులు నేలపట్ల రఘు నాథం, పుల్లయ్యలను ఘనంగా సత్కరించారు. నాటి చిన్ననాటి జ్ఞాపకాలను నెమరు వేసుకుంటూ ఆనందోత్సవాల మధ్య నిర్వహించుకున్నారు. కార్యక్రమంలో కానుగుల వెంటకయ్య, కొండోజు శ్రావణ్‌కుమార్, సికిలంమెట్ల వెంకటేశ్వర్లు, వడ్డెపల్లి రాములు, గుత్తా శేఖర్, వి.నర్సింహా, ఎస్.కిష్టయ్య, అచ్చయ్య, రాంమూర్తి, ఆంజనేయులు తదితరులున్నారు.

## పాలకుర్తి వార్త

# పజ్జూరిగోపయ్య సత్కరించిన వాసవిక్లబ్ గాలక్సీ



**జనగామ, మే28 ప్రభాతవార్త :**

వాసవి కన్యకాపరమేశ్వరి చారిటబుల్ ట్రస్టు అధ్యక్షులు పజ్జూరి గోపయ్య జనగామ రెడ్‌క్రాస్ సొసైటీకి వైస్‌చైర్మన్‌గా ఎన్నికైన సందర్భంగా వాసవిక్లబ్ గాలక్సీ జనగామ తరపున చిరుసత్కారం చేశారు. ఈ కార్యక్రమంలో బుద్దా రమేష్, అరుగుల శ్రీనివాస్, వాసవిక్లబ్ గాలక్సీ జనగామ జోన్ చైర్మన్ గందె వేణు, క్లబ్ అధ్యక్షులు అయిత శ్రీకాంత్, తడుపునూరి ప్రసాద్, బస్సు పాండు, కాసాల సంతోష్‌కుమార్, తడకమల్ల నర్సింహారావు, గట్టు శ్రీనివాస్, వాసవిక్లబ్ గాలక్సీ జనగామ సభ్యులు పాల్గొన్నారు.

# ఎన్టీఆర్‌కు భారతరత్న ఇవ్వాలి

**చౌటుప్పల్, మే 28 ప్రభాతవార్త**

టిడిపి వ్యవస్థాపక అధ్యక్షులు నందమూరి తారక రామారావు శత జయంతి వేడుకలను ఆదివారం దండుమల్కాపురం 6వ వార్డు సభ్యులు దేప శ్యామ్‌సుందర్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి నివాల్లు అర్పించారు. ఎన్టీఆర్‌కు భారత రత్న అవార్డు ఇవ్వాలని ఆయన డిమాండ్ చేశారు. వేడుకల్లో నందమూరి అభిమానులు బుర్ర ముత్యాలు, పబ్బు శ్రీనివాస్, దౌడి వెంకటేశం, చామట్ల భిక్షపతి, జింక ముత్యం, పటేల్ వెంకట్‌రెడ్డి, సాధిక్, సిలివేరు భిక్షపతి, మల్కాజిగిరి మల్లేశం, ఎండబెట్ల మహేష్, చందుపట్ల సాయినేత, బుర్ర విజయ్, గుండ్ల లింగస్వామి, అప్పిసు లింగస్వామి తదితరులున్నారు.

# ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

**సంస్థాన్‌నారాయణపురం, మే 28 ప్రభాతవార్త**

తెలుగుదేశం వ్యవస్థాపక అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి ఎన్టీరామారావు శత జయంతి వేడుకలను టిడిపి ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర ్భంగా ఆయన చిత్ర పటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళ్లు అర్పించారు. ఆయన తెలుగు ప్రజలకు చేసిన సేవలను కొనియాడారు. జన్మదిన కేక్ కట్ చేశారు. మిఠాయి, పండ్లను పంపిణీ చేశారు. ఈ సందర ్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ రాష్ట్ర ప్రజల్లో చైతన్యం తీసుకొచ్చి వారికి నీతి, నిజాయితిగా పాలన అందించిన ఘనత ఎన్టీఆర్‌కే దక్కిందన్నారు. ఆయన ఆశయ సాధన కోసం ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో టిడిపి మండల అధ్యక్షులు ఏర్పుల సుదర్శన్ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో భువనగిరి పార్లమెంటరీ ఎస్సీ సెల్ ప్రధాన కార్యదర్శి ముత్యాల విజయ్‌కుమార్, నాయకులు వలిగొండ మాధవులు, వావిళ్ల సత్తయ్య, సామ రాంరెడ్డి, నీళ్ల జంగయ్య, మొగుదాల రాములు, దంటిక ఎట్టయ్య తదితరులున్నారు.

# ఆలయ నిర్మాణం కోసం ఎమ్మెల్యే రూ.25 వేల విరాళం అందజేత

**సంస్థాన్‌నారాయణపురం, మే 28 ప్రభాతవార్త**

సంసా ్థన్‌నార్యాణపురం పట్టణంలోని అంబేద్కర్ కాలనీలోని శ్రీశ్రీశ్రీ రేణుకా ఎల్లమ్మ విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవానికి మునుగోడు ఎమ్మెల్యే కూసుకుంట్ల ప్రభాకర్‌రెడ్డి తనవంతు సహాయంగా సమకూర్చిన రూ. 25 వేల నగదును నారాయణపురం సింగిల్‌విండో చైర్మన్ జక్కిడి జంగారెడ్డి, బిఆర్‌ఎస్ మండల ప్రధాన కార్యదర్శి గుత్తా ప్రేమ్‌చందర్‌రెడ్డిల చేతుల మీదుగా మాజీ సర్పంచు ఏర్పుల అంజమ్మకు ఆదివారం అందజేశారు. ఈ కార్యక్రమంలో బిఆర్‌ఎస్ గ్రామశాఖ అధ్యక్షులు భిక్షం, జక్కిడి ఆదిరెడ్డి, బొడ్డుపల్లి గాలయ్య, సోమనబోయిన చంద్రశేఖర్, చిరంజీవి శ్రీకాంత్, కొండ నవీన్, నీళ్ల లింగస్వామి, కొండ నవీన్ తదితరులున్నారు.

# మున్నూరుకాపుల అభివృద్ధికి సహకరిస్తా

### జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్



జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :
మున్నూరుకాపులను అన్ని విధాలుగా ఆదుకోవడానికి వారి అభివృద్ధికి సహకరిస్తానని జగిత్యాల ఎమ్మెల్యే డా.సంజయ్ కుమార్ అన్నారు.ఆదివారం తిప్పన్నపేట్ గ్రామ శివారులో రూ.30 లక్షల నిధులతో చేపట్టనున్న మున్నూరుకాపు కళ్యాణ మండపానికి ఎమ్మెల్యే సంజయ్ కుమార్,జిల్లా పరిషత్ చైర్మన్ దావ వసంతసురేష్‌లు శంకుస్థాపన చేశారు.అనంతరం బిఎల్ఎన్ గార్డెన్‌లో జరిగిన మున్నూరుకాపుల ఆత్మీయ సమ్మేళనంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతును రాజును చేయడమే లక్ష్యంగా ముఖ్య మంత్రి కెసిఆర్ రైతుబంధు, రైతుభీమా,ఉచిత కరెంటు వంటివి అమలు చేస్తున్నారని,వీటి ఫలాలు వ్యవసాయం పైనే ఆధారపడిన మున్నూరుకాపులకు ఎక్కువ దక్కుతున్నాయన్నారు. జిల్లా పరిషత్ చైర్మన్ దావ వసంతసురేష్ మాట్లాడుతూ ముఖ్యమంత్రి కెసిఆర్ మున్నూరుకాపులకు తగిన గుర్తింపు నిస్తున్నారన్నారు.హైదారాబాద్‌లో మున్నూరు కాపు సంఘ భవనానికి 5 ఎకరాలతో పాటు నిర్మాణం కోసం రూ.5 కోట్లు కేటాయించడం జరిగిందని గుర్తు చేశారు.జిల్లాలోని మున్నూరు కాపులు అన్ని రంగాలలో రాణించాలని పిలుపు నిచ్చారు.ఈ కార్యక్రమంలో మున్నూరుకాపు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు కొండ దేవయ్య,రాష్ట్ర కార్యదర్శి హరి అశోక్‌కుమార్,జిల్లా అధ్యక్షుడు బాధినేని రాజేంధర్,నిర్మాణ కమిటీ అధ్యక్షులు రాజ్‌కుమార్,కార్యదర్శి తోట మల్లికార్జున్,అర్బన్ ఎంపిపి ములాసపు లక్ష్మి,తిప్పన్నపేట్ సర్పంచ్ రౌతు జయ,జిల్లా వైద్యాధికారి పుప్పాల శ్రీధర్, కూసరి అనిల్,సమిండ్ల శ్రీనివాస్, మున్నూరు కాపు ప్రజాప్రతినిధులు, నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం



శంకరపట్నం, ప్రభాత వార్త:
మండలంలోని తాడికల్ గ్రామంలో ఇటీవల విద్యుత్ షాక్ తో మృతి చెందిన కుటుంబానికి తెలంగాణ రాష్ట్ర పద్మశాలి సంఘం జిల్లా సమన్వయ కర్త శ్రీనివాస్ రూ. 5వేలు మృతుని కుటుంబ సభ్యులకు అందజేశారు. ఈ సందర్భంగా శ్రీనివాస్ మాట్లాడుతూ.... పద్మశాలి కుటుంబాలకి ఎవరైనా ఆకాల మరణం చెందితే రాష్ట్ర ప్రభుత్వం తప్పకుండా ఆర్థిక సహాయం చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా కో కన్వీనర్ సత్యనారాయణ, మండల కన్వీనర్ ఒడ్నాల శ్రీనివాస్, సభ్యులు కోటేశ్వర్, ఉషకోయిల మహేష్, కూరపాటి మారుతి తదితరులు పాల్గొన్నారు.

## ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో ఇద్దరికి గాయాలు

శంకరపట్నం, ప్రభాత వార్త:
శంకరపట్నం మండలం అంబాలపూర్ గ్రామంలో ఆదివారం ప్రమాదవశాత్తు విద్యుత్ షాక్ తో ఇద్దరికి గాయాలైనట్లు గ్రామస్థులు తెలిపారు. గ్రామస్థులు తెలిపిన వివరాల ప్రకారం కామెరా నారాయణ అనే వ్యక్తి తన ఇంటి వద్ద రేకుల షెడ్డు నిర్మాణం చేస్తుండగా ప్రమాదవశాత్తు రేకుల షెడ్డు వేస్తున్న గంగాధర మండలం వడ్డారం కు చెందిన రామగిరి శ్రీనివాస్, శంకరపట్నం మండలం మక్త గ్రామానికి చెందిన నేరెళ్ళ సాయి కుమార్ అనే ఇద్దరు వ్యక్తులకు ఇంటి పై ఉన్న 11 కెవి విద్యుత్ వైర్ కు ప్రమాదవశాత్తు షాక్ రావడంతో 108 వాహనం ద్వారా కరీంనగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు 108 సిబ్బంది తెలిపారు.



## గొర్రెల పంపిణీపై అధికారులకు అవగాహన



జగిత్యాల బ్యూరో,ప్రభాతవార్త :
రెండో విడత గొర్రెల పంపిణీతో భాగంగా ప్రొక్యూర్‌మెంట్ అధికారులుగా నియమితులైన జిల్లా స్థాయి అధికారులకు శనివారం అవగాహన కల్పించినట్లు పశుసంవర్ధక శాఖ ఇంచార్జీ డిడి గోపాల కృష్ణ తెలిపారు.కరీంనగర్ జిల్లా గంగాధర మండలంలోని ఓ అంగడిలో గొర్రెలకు సంబంధించి అవగాహన కల్పించినట్లు తెలిపారు.గొర్రెల ఆరోగ్యం,మేలు జాతి గొర్రెల ఎంపిక,వ్యాధి లక్ష్మణాలు,గొర్రెల కొనుగోలులో తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించినట్లు తెలిపారు.

## పాత్రికేయుడి కుటుంబాన్ని పరామర్శించిన బిజెపి అసెంబ్లీ కన్వీనర్

వీణవంక, ప్రభాత వార్త:
వీణవంక మండలం పోతిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన మండల వార్త విలేకరి మాతృమూర్తి మిడిదొడ్డి లక్ష్మి నర్సమ్మ గత 10 రోజుల క్రితం అనారోగ్యంతో మృతి చెందగా సమాచారం అందుకున్న బిజెపి హుజురాబాద్ అసెంబ్లీ కన్వీనర్ మాడ గౌతం రెడ్డి, బిజెపి నేత ఉడుత కుమార్ లు ఆ గ్రామానికి చేరుకుని బాధిత కుటుంబ సభ్యుల మృతికి గల కారణాలను తెలుసుకుని, ప్రగాఢ సానుభూతిని తెలిపారు.



## కుల సంఘ భవన నిర్మాణానికి మంత్రి కొప్పుల హామీ

### ధన్యవాదాలు తెలిపిన మాల మహానాడు అధ్యక్షులు కడారి రమేష్



గొల్లపల్లి,ప్రభాతవార్త :
జగిత్యాల జిల్లా గొల్లపల్లి మండలం రాఘవపట్నం మాల మహానాడు అధ్యక్షులు కడారి రమేష్ ఆధ్వర్యంలో కులస్తులు తెలంగాణ రాష్ట్ర సంక్షేమ శాఖ మంత్రి కొప్పుల ఈశ్వర్‌ను కరీంనగర్ క్యాంపు కార్యాలయంలో కలిసి కమ్యూనిటీ హాల్,ఫంక్షన్ హాల్ మంజూరు చేయాలని మంత్రిని కోరగా,మంత్రి సానుకూలంగా స్పందించి నిధుల మంజూరుకు కృషి చేస్తానని వారికి హామీ ఇచ్చారు.ఈ సందర్భంగా అధ్యక్షులు రమేష్ మాట్లాడుతూ కులసంఘ భవనానికి నిధులు మంజూరు చేస్తానని హామీ ఇచ్చిన మంత్రి కొప్పుల ఈశ్వర్‌కు రాఘవపట్నం గ్రామ మాల మహానాడు కులసంఘ సభ్యుల తరుపున ధన్యవాదాలు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రాగం శంకరయ్య,ఎంపిటిసి సింగిరెడ్డి మధుకర్‌రెడ్డి,ఉప సర్పంచ్ ఒడ్నాల అంజయ్య,పబ్బ బీరయ్య,మురళి,బొమ్మెళ్ల బీరయ్య,శ్రీనివాస్,రాజుల జనార్దన్,కడారి రాజేంధర్,రాజు,కారంగుల అభిషేక్,మాల మహానాడు కులస్తులు తదితరులు పాల్గొన్నారు.

## రాజారాంపల్లిలో ఎన్టీఆర్ శత జయంతి వేడుకలు



ఎండపల్లి,ప్రభాతవార్త :
జగిత్యాల జిల్లా ఎండపల్లి మండలంలో తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు శత జయంతి సందర్భంగా ఎండపల్లి మండలం రాజారాంపల్లిలో మాజీ తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రాయించు సదాశివ్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.తదుపరి ఆటో డ్రైవర్లకు మజ్జిగ పంపిణీ చేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో సముద్రాల రమేష్ గుప్త తాళ్లపల్లి సత్తయ్య కేశవ్ కూస వినోద్ కొండ స్వామి,మెకినపల్లి నరసయ్య,రాజలింగం తదితరులు పాల్గొన్నారు.

## అప్పారావుపేటలో పెద్దమ్మ బోనాలు

కొడిమ్యాల,ప్రభాతవార్త :
జగిత్యాల జిల్లా కొడిమ్యాల మండలంలోని అప్పారావుపేటలో గ్రామంలో పెద్దమ్మ బోనాలను ఆదివారం ముదిరాజ్ కులస్తులు ఘనంగా జరుపుకున్నారు.ఈ సందర్భంగా బోనాలతో వెళ్లి పెద్దమ్మ గుడిలో మొక్కులు చెల్లించుకున్నారు.ఈ కార్యక్రమంలో సర్పంచ్ గరిగంటి మల్లేషం పాల్గొన్నారు.



# ఉపాధి పనిలో కార్యదర్శులదే రాజ్యం

-ఆ మూడు గ్రామాలేనా.. మిగతా గ్రామాల్లో జరిగాయా..-ఉపాధిహామిలో తిమింగలం అధికారి ఎవరు-ఆడిట్‌లో బయటపడ్డ అవినీతి భాగోతం

మహబూబాబాద్ రూరల్, ప్రభాతవార్త

గ్రామీణ ప్రాంతంలో గత ప్రభుత్వం ప్రజలకు మహాత్మగాంధీ ఉపాధిహామి పథకం ద్వారా పనికల్పించాలనే సదుద్దేశ్యంతో ఈ పథకాన్ని అమలు చేసింది. అయితే గతంలో ప్రతి గ్రామానికి ఫీల్డ్ అసిస్టెంట్‌తోపాటు కొన్ని గ్రామాలకు టెక్నికల్ అసిస్టెంట్, మండలస్థాయిలో ఎపివోలను నియమించి వారి ద్వారా ప్రజలకు ఉపాధి పనులను చేపట్టేవారు. ఇది ఇలా ఉండగా 2019నుండి 2022 వరకు జరిగిన ఉపాధిహామి పనులల్లో భారీమొత్తంలో అక్రమాలు జరిగినట్లు ఆడిట్ సిబ్బంది గ్రామాలల్లో సర్వే చేసిన క్రమంలో బయటపడ్డాయి. కంబాలపల్లి, మొట్లతండ, సంద్రల్లగూడెం, సికింద్రబాద్‌తండా, రెడ్యాల, నడివాడ, గడ్డిగూడెం తండా ఇలా అనేక గ్రామాలల్లో పాత పనులకు కొత్తబిల్లులు చేసినట్లు



ఆడిట్‌లో వెల్లడైంది. అంతేకాకుండా ఆయా గ్రామాలల్లో కొంతమంది ప్రజలు గుంపుగా ఏర్పడి వారి ద్వారా పనులు చేయించగా ప్రజలకు ఉపయోగంలేని పనులు చేయడమేకాకుండా ఆ గ్రూపులో సభ్యులు ఉపాధిహామి పనులకు రాకున్నప్పటికీ ఆ రోజు ఒక్కొక్క సభ్యునిపేరు మీద పనులకు హాజరైనట్టు మస్టర్‌లలో హాజరు నమోదు చేసి బిల్లులు చేసినట్లు చర్చ జరుగుతుంది. వీటికి కారణం ఆ గ్రామాలకు సంబందించి టెక్నికల్ అసిస్టెంట్‌గా, సిసిగా, మండల ఇంచార్జ్ ఎపివోగా విధులు నిర్వహించిన వ్యక్తే గ్రామ కార్యదర్శుల సహకారంతో ఈ బాగోతం నడిపినట్లు ఆడిట్‌లో తేలింది. ఇలా చెప్పుకుంటూ పోతే మండలంలోని మిగతా గ్రామాలల్లో ఇలాగనే అవినీతి అక్రమాలు జరుగవచ్చనే చర్చ గ్రామస్థాయి ఉపాధి కూలీలలో జరుగుతుంది. అయితే ఆ ఇంచార్జ్ ఎపివోగా విదులు నిర్వహించిన వ్యక్తికి ఆడిట్‌లో భాగోతం బయటపడడంతో సుమారు 2లక్షల రూపాయలు రికవరి పేరుతో జరిమానా విదించినట్లు సమాచారం. ఇప్పటికైనా అధికారులు అన్నిగ్రామాలల్లో పూర్తిస్థాయిలో ఉపాధిహామి పథకంపై విచారణ చేస్తే మరింత అవినీతి బాగోతం బయటపడే అవకాశాలు ఉంటాయని ఆవిధంగా చర్యలు తీసుకోవాలని ఉపాధి కూలీలు అధికారులను కోరుతున్నారు.

# ఉద్యమకారులను విస్మరించిన రాష్ట్ర ప్రభుత్వం

మహబూబాబాద్, మే28, ప్రభాతవార్త

తెలంగాణ రాష్ట్ర ఏర్పాటుకోసం ఉద్యమించిన అనేక మంది ఉద్యమకారులను, ప్రజాసంఘాలను, ఉద్యమ సంస్థలను రాష్ట్ర ప్రభుత్వం విస్మరించిందని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు తక్కెలపల్లి శ్రీనివాసరావు విమర్శించారు. ఆదివారం వీరభవన్‌లో ఏర్పాటు చేసిన జిల్లాకార్యవర్గ సమావేశంలో ఆయన పాల్గొని మాట్లాడుతూ.. తెలంగాన రాష్ట్ర ఆవిర్భావ దశాబ్ధిఉత్సవాల సందర్భంగా తెలంగాణ రాష్ట్రసాధన కోసం అనేక ఇబ్బందులకు, కష్టనష్టాలకు ఓర్చి ఉద్యమంలో పాల్గొన్న ఉద్యమకారులను రాష్ట్ర ప్రభుత్వం



గుర్తించి తగిన ప్రాధాన్యత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఉద్యమంలో ప్రత్యక్షంగా పాల్గొన్న సింగరేణి, ఆర్టిసిలాంటి అనేక కార్మికుల సంఘాలను ఉద్యమంలో భాగస్వామ్యం చేసి ఉద్యమానికి వెయ్యిఏనుగుల బలాన్ని ఇచ్చిన విషయాన్ని మరిచిపోరాదన్నారు. తెలంగాణ రాష్ట్రసాధనలో సిపిఐ కార్యకర్తలు ముందువరుసలో నిలిచారని రాష్ట్ర ప్రభుత్వానికి గుర్తుచేస్తున్నట్లు తెలిపారు. అనేక మంది కేసుల పాలైయ్యారని ఆరోపించారు. రాష్ట్రప్రభుత్వం పునరాలోచించి రాష్ట్ర ఆవిర్భావ వేడుకల్లో అందరిని భాగస్వామ్యం చేయాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి బిజయసారధి, బి.అజయ్, తమ్మెర విశ్వేశ్వర్‌రావు, కట్టబోయిన శ్రీనివాస్, పాండురంగాచారి, వరిపెల్లి వెంకన్న, మామిండ్ల సాంబలక్ష్మి, చింతకుంట్ల వెంకన్న, పొగుల శ్రీనివాస్, రేషపల్లి నవీన్, నాగేశ్వర్‌రావు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా ఎన్‌టిఆర్ శతజయంతి వేడుకలు

గార్ల, మే28 ప్రభాతవార్త:

తెలుగుదేశం పార్టి వ్యవస్థాపకులు, నందమూరి తారక రామారావు శతజయంతి వేడుకలను మండలంలో ఘనంగా నిర్వహించారు. శతజయంతిని పురస్కరించుకొని ఆదివారం మండల తెలుగుదేశం అద్యక్షులు యలమరెడ్డి కృష్ణారెడ్డి ఆద్వర్యంలో పార్టిజెండాను



ఆవిష్కరించి ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళ్ళు అర్పించారు. ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు పాలు, పండ్లు పంచిపెట్టారు. ఉమ్మడి రాష్ట్రంలో టిడిపి అధికారంలో పేద బడుగు బలహిన వర్గాల ప్రజలకు అనేక సంక్షేమపథకాలు ప్రవేశపెట్టి అభ్యున్నతికి ఎంతగానో కృషి చేశారన్నారు. ఈకార్యక్రమంలో టౌన్ అద్యక్షులు పిడమిర్త రమేష్, జిల్లా నాయకులు కత్తిసత్యం, మృదులాకర్ శివాజీ, సీనియర్ నాయకులు మేడేపల్లి దశరథ్, సొసైటి మాజీ చైర్మన్ పి.సుజ్ఞాన ప్రసాద్, ఈసి మండల కన్వినర్ రామ్‌జీ, మహిళా నాయకురాలు సంపసాల మాధవి, షేక్ ఖాసీంభీ, మండల నాయకులు మేడేపల్లి దశరథ్, కత్తియాదగిరి, పార్టి సీనియర్ నాయకులు జిత్తు అగ్రవాల్, సిరిపంగి నారాయణ, అభిమానులుపల్లెబోయిన లింగయ్య, గిన్నారపు మురళి తారకరామారావు, తాళ్ళూరి శ్రీనివాస్, కార్యకర్తలు, తదితరులున్నారు.

**తెలుగుజాతి కీర్తిని ప్రపంచానికి చాటిచెప్పిన ఎన్‌టిఆర్**

**మహబూబాబాద్ నెహ్రూసెంటర్,** తెలుగు జాతి ఔన్నత్యాన్ని ప్రపంచానికి చాటిచెప్పిన మహనీయుడు నందమూరి తారకరామారావు



అని మహబూబాబాద్ పార్లమెంట్ అధ్యక్షుడు కొండపల్లి రాంచందర్‌రావు అన్నారు. ఆదివారం తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో నియోజకవర్గ ఇంచార్జ్ భూక్య సునితమంగిలాల్‌తో కలసి ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. తెలుగుదేశం పార్టీని స్థాపించి బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికొరకు రెండు రూపాయలకే కిలోబియ్యం, జనతావస్త్రాలు, పక్క ఇళ్లు లాంటి విప్లవాత్మక మార్పులు తెచ్చి ప్రజల హృదయాలలో చిరస్థాయిగా నిలిపోయారన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిటిసి కొండపల్లి రాంచంద్రమ్మ, టిడిపి రాష్ట్ర కార్యదర్శి సుతారపు వెంకటనారాయణ, హరికిషన్, పిట్టల రాము, రాంమూర్తి, దిడుగు సుబ్బారావు, కట్ల వెంకన్న, కటకం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్ సేవలు మరువలేనివి

మహబూబాబాద్, మే28, ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీని స్థాపించి అనతికాలంలో అధికారంలోకి వచ్చి పెద, బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతిగా నిలిచి, ప్రజల మనసులను గెలిచిన నాయకుడు నందమూరి తారకరామారావు సేవలు మరువలేనివని మహబూబాబాద్‌పార్లమెంట్ నాయుడు ప్రేమ్‌చంద్‌వ్యాస్ అన్నారు. ఆదివారం రాజమండ్రిలో ఏర్పాటు చేసిన మహానాడు కు హాజరై ఎన్టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం వారు



మాట్లాడుతూ.. దేశంలో నూతనంగా పార్టీని ఏర్పాటు చేసి 6నెలల్లోనే అధికారంలోకి వచ్చి ప్రభుత్వాన్ని ఏర్పాటు చేసిన మహనీయుడని కొనియాడారు. స్త్రీలకు ఆస్థిలో సమాన హక్కు కల్పించాడన్నారు. మహిళ సంఘాలను ఏర్పాటు చేసి వారి అభ్యున్నతికి కృషిచేశాడన్నారు. మహిళలు ఒంటింటికే పరిమితం కాకుండా రాజకీయంలో ప్రాధాన్యత కల్పించి వారిలో చైతన్యాన్ని నింపాడన్నారు. అతని ఆశయాలను ప్రజలందరు ముందుకు తీసుకెళ్లాలని కోరారు. ఈ కార్యక్రమంలో రంజిత్‌కుమార్, వర్దన్నపేట ఇంచార్జ్ సురేఖ తదితరులు పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## గిరిజన విశ్వవిద్యాలయంపై కేంద్రం నిర్లక్ష్యం తగదు

మరిపెడ, మే28, ప్రభాతవార్త



గిరిజన విశ్వవిద్యాలయంపై కేంద్రం నిర్లక్ష్యం తగదని బిఆర్‌ఎస్ రాష్ట్ర నాయకులు భూక్య ప్రవీణ్‌నాయక్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ.. విశ్వవిద్యాలయాల ఏర్పాటుపై మంత్రి సత్యవతిరాథోడ్ పలు దఫాలుగా కేంద్రానికి లేఖలు రాసినా ఎలాంటి స్పందన లేదన్నారు. కేంద్రమంత్రి కిషన్‌రెడ్డి, బాజాపా ఎంపిలు, ఎమ్మెల్యేలు పట్టించుకున్న దాఖలాలు లేవన్నారు. గవర్నర్‌కి అధికారాలు ఉన్నా గిరిజనుల సమస్యలపై ఏనాడు స్పందించలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సమావేశంలో టిఆర్‌ఎస్ విద్యార్థి నాయకులు పవన్, విజయ్, శ్రీనివాస్, శశి, హేమ, వంశీ, రాకేష్, కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ఎన్టీఆర్ జయంతి వేడుకలు

కురవి, మే28, ప్రభాతవార్త



మండలంలోని బలపాల గ్రామంలో ఎన్టిఆర్ 100వ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఎన్టిఆర్ గ్రామ అసోసియేషన్ అధ్యక్షుడు నామా పద్మాకర్ మాట్లాడుతూ.. ఎన్టిఆర్ ఒక తరానికి మార్గదర్శకుడిగా పనిచేశారని, పటేల్ పట్వారి వ్యవస్థను రద్దుచేసి మండల వ్యవస్థను ప్రవేశపెట్టిన మహనీయుడని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎన్టిఆర్ అభిమానులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## గ్రీవెన్స్‌డే రద్దు

మహబూబాబాద్, మే28, ప్రభాతవార్త

జిల్లా కలెక్టరేట్ సమావేశమందిరంలో ప్రతి సోమవారం నిర్వహించే గ్రీవెన్స్‌డేను అనివార్య కారణములచే తాత్కాలికంగా రద్దు చేసినట్లు జిల్లా కలెక్టర్ కె.శశాంక ఆదివారం ఒక ప్రకటనలో తెలిపారు. సోమవారం ప్రజలు విజ్ఞప్తులు ఇచ్చేందుకు కలెక్టర్ కార్యాలయానికి రావోద్దని కోరారు.

## మరుగునపడ్డ కొమురంభీం విగ్రహం

మహబూబాబాద్, మే28, ప్రభాతవార్త



గిరిజన, ఆదివాసి విప్లవ యోధుడు కొమురంభీం విగ్రహాన్ని రోడ్డు వెడల్పులో భాగంగా మూలన పడేశారని వెంటనే అట్టి విగ్రహాన్ని నెలకొల్పాలని తెలంగాణ గిరిజన సామాజిక చైతన్యవేధిక వ్యవస్థాపక అధ్యక్షుడు గుగులోతు కిషన్‌నాయక్ అధికారులను కోరారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ. గిరిజనుల హక్కుల కోసం పోరాడి రక్తతర్పణం చేసిన మహనీయుడని కొనియాడారు. ఆనాడు తుడుందెబ్బ నాయకులు ముత్తుదొరతో కలసి కష్టించి విగ్రహాన్ని నెలకొల్పామని, ఇప్పుడు అభివృద్ధి పేరుతో రోడ్డువెడల్పులో భాగంగా వివేకానంద సెంటర్‌లో ఉన్న విగ్రహాన్ని తొలగించి ఏటిగడ్డతండా సమీపంలో వేశారని గత ఐదు సంవత్సరాల నుండి విగ్రహం అక్కడే ఉందని ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా అధికారులు చొరవతీసుకొని ఎక్కడ నుండి అయితే విగ్రహాన్ని తీశారో అక్కడే మరల విగ్రహాన్ని నెలకొల్పాలని లేని పక్షంలో దశాలవారిగా ఆందోళనలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఆదివాసి మహిళసంఘం జిల్లా అధ్యక్షురాలు వట్టం భాగ్యమ్మ, పెనక సుశీల తదితరులు పాల్గొన్నారు.

## పురుషోత్తంరెడ్డికి నివాళులు అర్పించిన నాయకులు

మహబూబాబాద్, మే28, ప్రభాతవార్త



కేసముద్రం మాజి జెడ్పిటిసి, మాజి ఎమ్మెల్యే వేం నరేందర్‌రెడ్డి సొదరుడు వేం పురుషోత్తంరెడ్డి గత రెండు రోజుల క్రితం ప్రయాణిస్తున్న కారు గంగదేవిపల్లి సమీపంలో ఆర్టిసి బస్సును ఢికొట్టడంతో అందులో ప్రయాణిస్తున్న పురుషోత్తంరెడ్డి తీవ్ర గాయాల పాలై అక్కడిక్కడే మరణించాడు. ఆదివారం జిల్లా కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు జెన్నారెడ్డి భరత్‌చందర్‌రెడ్డి, పార్టీ నియోజకవర్గ ఇంచార్జ్ డాక్టర్ మురళీనాయక్‌తో కలసి వరంగల్ హంటర్‌రోడ్డులోని తన స్వగృహంలో పురుషోత్తంరెడ్డి బౌతికకాయానికి నివాళులు అర్పించి ఆయన కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఆయన వెంట కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు తదితరులు ఉన్నారు.

## వెంటవెంటనే ధాన్యం దించుకోండి,ఇబ్బంది కల్గించొద్దు : ఎమ్మెల్యే శంకర్‌నాయక్

నెల్లికుదురు, మే 28, ప్రభాతవార్త



కొనుగోలు కేంద్రాలనుండి తీసుకొచ్చిన ధాన్యం భస్తాలను వెంటవెంటనే దించు కున్నట్లైయితే లారీల తరలింపుకు సులభం అవుతుందని, రైతులకు ఏలాంటి ఇబ్బందులు కలుగకుండా చూసుకోవాలని స్థానిక ఎమ్మెల్యే శంకరనాయక్ హామానీలకు సూచించారు. ఆదివారం మండలంలోని రామన్నగూడెం వద్ద ఇటీవల నిర్మించిన గొదాంకు ధాన్యం భస్తాలను తరలిస్తున్న క్రమంలో ఎమ్మెల్యే శంకర్‌నాయక్, నెల్లికుదురు పిఏసిఏస్ చైర్మెన్ కాసం లక్ష్మిచంద్రశేఖర్‌రెడ్డితో కలిసి పరిశీలించి హామానీలకు పలుసూచనలు, సలహాలు అందచేశారు.

## రైతుల సంక్షేమాన్ని గాలికొదిలేసిన బిఆర్ఎస్ ప్రభుత్వం

దంతాలపల్లి, మే28, ప్రభాతవార్త



బిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నాటి నుండి రైతుల పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ వారిని గాలికొదిలేశారని బిజెపి జిల్లా ఉపాధ్యక్షుడు రంగు రాముగౌడ్ విమర్శించారు. ఆదివారం మండలపార్టీ అధ్యక్షుడు సందెల శ్రీనివాస్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ.. వర్షాకాలం ప్రారంభ సమయంలో కూడా రైతులు పండించిన ధన్యాన్ని కొనుగోలు చేయడంలో రాష్ట్రప్రభుత్వం పూర్తిగా విఫలమైందన్నారు. కొనుగోలు చేసిన ధాన్యంలో బస్తాకు 10కేజిల చొప్పున తరుగు తీస్తూ సంబందిత అధికారులు, మిల్లర్లు వాటాలుగా పంచుకుంటున్నా ఈ ప్రభుత్వం పట్టించుకోకపోవడం బాధాకరం అన్నారు. ఇదంతా రైతులు గమనిస్తున్నారని రాబోయే రోజుల్లో బిఆర్ఎస్ ప్రభుత్వానికి తగిన బుద్ధిచెపుతారని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో తాడ పూర్ణచందర్‌రెడ్డి, దాసరి మురళి, సాయికుమార్, ఉమేష్‌యాదవ్, రాణిరెడ్డి, వెంకన్న, శోభన్, బిక్షపతి, రాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## తండ్రిపై కొడుకు దాడి

తొర్రూరు రూరల్, మే28, ప్రభాతవార్త



పట్టణంలోని బస్టాండ్ ఆవరణలో భూతగాదాలతో కన్నతండ్రిపై కొడుకు కత్తితో దాడిచేసిన సంఘటన ఆదివారం చోటు చేసుకుంది. వివరాల్లోకి వెళితే.. నెక్కొండ మండలం అమినా పురం శివారు టిక్యతండాకు చెందిన మాలో తు రాములుకు ఇద్దరు కుమారుడు, ఇద్దరు కుమార్తెలు ఉన్నారు. రాములు వద్ద ఉన్న మూడెకరాల భూమిని ఇద్దరు కొడుకులకు సమానంగా వాటా ఇవ్వలేదని తండ్రిపై కోపం పెంచుకున్న చిన్నకుమారుడు స్వామి తండ్రి రాములు బందువుల ఇంటికి వెళ్లోచ్చే క్రమంలో తొర్రూరు బస్టాండ్‌లో నెక్కొండ బస్సు ఎక్కుతున్న క్రమంలో స్వామి కత్తితో తండ్రి రాములుపై ఒక్కసారిగా దాడిచేసి బైక్‌పై పరారయ్యాడు. రాములు తలకు, చేతికి తీవ్ర గాయాలు కాగా విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటనా స్థలానికి చేరుకొని రాములను వరంగల్ ఎంజిఎంకు తరలించారు.

## దీక్ష దివాస్‌ను జయప్రదం చేయండి

తొర్రూరు రూరల్, మే28, ప్రభాతవార్త



ఎన్నో పోరాటాల తర్వాత అనేకమంది ప్రాణత్యాగాలతో ఏర్పడిన బౌగోళిక తెలంగాణలో ఆశించిన ఆకాంక్షలు నెరవేరలేదని దీనిపై జూన్ 2నుండి 12వరకు మండల, డివిజన్, జిల్లా కేంద్రాలలో సిపిఐ(ఎం.ఎల్) ప్రజాపంధ ఆధ్వర్యంలో తలపెట్టే దీక్షదివాస్‌ను జయప్రదం చేయాలని సంఘం ఉమ్మడివరంగల్ జిల్లా స హాయ కార్యదర్శి కొత్తపల్లి రవి అన్నారు. ఆదివారం పార్టీ కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ.. ఉద్యమ సమయంలో ఉచ్చిన ఏ ఒక్క హామిని నెరవేర్చలేదన్నారు. కేసీఆర్ కుటుంబం మాత్రమే లబ్ధిపొందుతుందన్నారు. అందులో భాగంగా తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన జూన్ 2నుండి దీక్షలు, ప్రదర్శనలు, ధర్నాలు, రాస్తారోకోలు లాంటి నిరసనలు తెలియ జేయాలన్నారు. ఈ కార్యక్రమంలో వీరన్న, యాకయ్య, బాలు, యాకయ్య తదితరులు పాల్గొన్నారు.

## దశధిన ఖర్మకు హాజరైన ఎమ్మెల్యే శంకర్‌నాయక్

నెల్లికుదురు, మే 28, ప్రభాతవార్త



మండలంలోని రావిరాల గ్రామానికి చెందిన గోరంట్ల భద్రయ్య ఇటీవల రోడ్డు ప్రమాధంలో తమిళనాడు రాష్ట్రంలో మృతి చెందిన విషయం విధితమే.కాగ ఆదివారం మండలంలోని పార్వతమ్మగూడెం ఎంకెఆర్ గార్డెన్‌లో ఆదివారం నిర్వహించిన దశదిన ఖర్మకు స్థానిక ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్,సతీమణి సీతామహాలక్ష్మి దంపతులు హాజరై గాయిత్రి గ్రూప్ ఆఫ్ కంపెణి అధినేత వద్దిరాజు కిషన్‌రావు,స్థానిక జడ్పిటీసి మేఖపోతుల శ్రీనివాస్‌రెడ్డి,నెల్లికుదురు భారాస మండల పార్టీ అధ్యక్షులు పరుపాటి వెంకట్‌రెడ్డి, తేళ్ళ శ్రీను, విజయ్ యాదవ్, చిన్న మల్లన్న,శ్రీనివాస్‌రెడ్డి, సుమన్‌తోపాటు పలువురు నాయకులతో కలిపి మృతుని చిత్రపటానికి పూలుచల్లి ఘన నివాళ్ళర్పించారు.

## గుండెపోటుతో మహిళ మృతి

ఇనుగుర్తి, మే 28, ప్రభాతవార్త



మండల కేంద్రానికి చెందిన గంజి ఆహాల్య (65) ఆదివారం హాటాత్తుగా వచ్చిన గుండెపోటుకు గురై మృతి చెందిన సంఘటన చోటు చేసుకుంది. ఇదిఇలా ఉంటే గత ఇటీవల మృతురాలు భర్త గంజి నరసింహారెడ్డి గుండెపోటుతో మృతిచెందటం భార్యభర్తలకు విదిరాసిన గీత గుండెపోటు వెంటాడింది. గతంతో గుండె పోటుతో తండ్రిని కొల్పొగా, నేడు తల్లి గుండెపోటుకు గురై మృతి చెందటంతో మృతుల కుమారులు వెంకట్ రెడ్డి, చందం రెడ్డిలతోపాటు భందువులు కన్నీరుము న్నీరుగా విలపిస్తున్నారు.

### రేణుక ఎల్లమ్మ దేవాలయానికి నగదు అందజేత

సుల్తానాబాద్, ప్రభాతవార్త.

సుల్తానాబాద్ మండలంలోని తొగర్రాయి గ్రామంలో గౌడ కులస్థుల ఆరాధ్య దైవమైన రేణుక ఎల్లమ్మ దేవాలయానికి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు చిలుక సతీష్ ఐదు వేల పదహారు రూపాయలు గుడి నిర్మానానికి తనవంతు సహాయంగా తొగర్రాయి గ్రామ శాఖ అధ్యక్షులు గడ్డం అనిల్ గౌడ్, కోల విజయ్ గౌడ్, ఊటుకూరి శ్రీనివాస్ గౌడ్ ద్వారా దేవాలయ కమిటీకి అందజేశారు. ఆర్థిక సహాయం అందించిన చిలుక సతీష్‌కు ఆలయ కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు

# తొర్రూరు వార్త

## ఘనంగా గంగమ్మ పండుగ

నెల్లికుదురు, మే 28, ప్రభాతవార్త



మండల కేంద్రంలోని పెద్దచెర్వు కట్టపై మొండి చింతవద్ద ఉన్న గంగమ్మ గుడిలో యాదవ సంఘం ఆధ్వర్యంలో అద్యక్షులు కావటి యాకన్న,పెద్దమనిషి మంచాల వెంకన్న నేతృత్వంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. గంగమ్మ పండుగను పురస్కరించుకుని వేకువ ఝూమున గంగమ్మ గుడిని పూదించి,ఆపై గంగమ్మకు యాదవ భక్తులు డప్పుచప్పుల్లు నృత్యాలతో భక్తిశ్రద్దలతో మొక్కులు చెల్లించుకునుటకు అధికసంఖ్యలో పాల్గొని, భక్తులు అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. గంగమ్మ పండుగను పురస్కరించుకుని మండల కేంద్రంలోని వాడల్లో ఓం శక్తి అమ్మవారి భక్తుల విన్యాసాలు,పాటలు,నృత్యాలు ఆకట్టుకున్నాయి.ఈ కార్యక్రమంలో పలువురు పాల్గొన్నారు.

## విద్యుత్‌షాక్‌తో దుక్కిటెద్దు మృతి

నెల్లికుదురు, మే 28, ప్రభాతవార్త



మండలంలోని మునిగలవీడు శివారు జయరాం తండాకు చెందిన గుగులోతు జేత్యాకు చెందిన దుక్కిటెద్దు ప్రమాధవశాత్తు విద్యుత్‌షాక్‌కు గురై మృతిచెందినట్లు బాదితుడు జేత్యా తెలిపారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ....రోజు మాదిరిగానే ఆదివారం మేతమేసుకుంటూ పోయిన దుక్కిటెద్దుకు పక్కనే ఉన్న విద్యుత్ ట్రాన్సుఫార్మర్ వైర్లు తాకడంలో విద్యుత్‌షాక్‌కు గురై రూ.60వేల విలువైన అరకమీది దుక్కిటెద్దు మృతిచెందిందని భోరున విలపిస్తూ తెలిపారు.కాగ సంఘటన స్థలాన్ని పరిశీలించిన సర్పంచ్ నల్లాని నవీన్‌రావు బాదితున్ని ప్రభుత్వం ఆదుకోవాలని, ఆ..దిశలో తాము కృషిచేయనున్నట్లు తెలిపారు.

## కవి సమ్మేళనంలో రాజిరెడ్డి దంపతులకు సన్మానం

ఇనుగుర్తి, మే 28, ప్రభాతవార్త



మండల కేంద్రానికి చెందిన శీలం రాజిరెడ్డి దంపతులకు షిర్డీసాయి ఆధ్యాత్మిక సేవాసమితీ ఆధ్వర్యంలో శ్రీషిరిడి సాయినారాయణ బాబా ఆశ్రయం సాయిబాబా సన్నిదిలో శనివారం రాజిరెడ్డి దంపతులకు సన్మానంను సాహిత్య కవి సమ్మెళన నిర్వాహాకులు నిర్వహించారు. నిర్వాహాకులు ఇచ్చిన అంశం దైవభక్తి..దేశభక్తి సమ్మిళితం చేసి ఊహించని రీతిలో అందరికన్న బిన్నంగా కవిత రాసి కవితాగానం చేసినందుకుగాను ఈ అరుదైన అవకాశం దక్కింది.కాగ మండలానికి కవి దంపతులను పలువురు మేదావులు అభినందిస్తున్నారు.

# ప్రజా వ్యతిరేక విధానాలపై యువత ఉద్యమించాలి




**గూడూరు, మే 28, ప్రభాతవార్త**

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పాలకుల ప్రజా వ్యతిరేక విధానాలపై యువత ఉద్యమించాలని పివైఎల్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఆలకంటి రాజేందర్ అన్నారు. గూడూరు మండల కేంద్రంలో ఆదివారం నిర్వహించిన పివైఎల్ జిల్లా ప్రథమ మహాసభలో ఆయన పాల్గొని మాట్లాడారు. ప్రపంచ గతి గమనాన్ని మార్చేది యువకులేనని, అయితే పాలకులు వారిని తమ రాజకీయ ప్రయోజనాల కొరకు వాడుకుంటున్నారని ఆరోపించారు. దేశ వ్యాప్తంగా ఉన్న 70 కోట్ల యువత ప్రజా సమస్యల వైపు, ప్రభుత్వాల పనితీరు వైపు తమ దృష్టి సారించాలన్నారు. టిపిటిఎఫ్ జిల్లా అధ్యక్షుడు సుంచు శ్రీశైలం మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి కులం మతం పేరుతో దేశాన్ని రెండుగా విడదీసే ప్రయత్నం చేస్తున్నదన్నారు. దేశ సంపదను సామ్రాజ్యవాద పెట్టుబడిదారి సంస్థలకు కారుచౌకగా అమ్ముతున్నదన్నారు. దేశంలో ప్రతి సంవత్సరం కోటి ఉద్యోగాలు ఖాళీ అవుతున్నా ఉద్యోగాల భర్తీ లేదన్నారు. యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించడంలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పూర్తిగా విఫలమయ్యాయని విమర్శించారు. బాధ్యతారహితంగా పాలన కొనసాగిస్తున్నారన్నారు. సభ అనంతరం పట్టణంలోని ప్రధాన వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. సభ ప్రారంభానికి ముందు సభాప్రాంగణంలో పివైఎల్ జెండా ఎగురవేసి ఉద్యమంలో అసువులు బాసిన అమరులకు నివాళులర్పిస్తూ మౌనం పాటించారు. ఈ మహాసభల్లో ఎన్డీపార్టీ జిల్లా కార్యదర్శి గౌని ఐలయ్య, పి.శ్రీశైలం, జోగ రణధీర్, వీరభద్రం, రవి, పిఓడబ్ల్యు జిల్లా కార్యదర్శి ఊకె పద్మ, గుజ్జు దేవేందర్, బూర్క వెంకటయ్య, గజ్జి లింగయ్య, పుల్లన్న, అచ్చన్న, మురళీకృష్ణ, సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.

నూతన కార్యవర్గ ఏర్పాటు...

జిల్లా ప్రథమ మహాసభ సందర్భంగా పివైఎల్ జిల్లా నూతన కార్యవర్గాన్ని ఎంపిక చేసినట్లు పివైఎల్ నాయకులు తెలిపారు. అధ్యక్షుడిగా తుడుం వీరభద్రం, ఉపాధ్యక్షులుగా బండి ప్రభాకర్, గౌని భద్రయ్య, వల్లపు సాంబరాజు, ప్రధాన కార్యదర్శిగా బట్టు చైతన్య, సహాయ కార్యదర్శులుగా ఇర్రి రవి, పొన్నం చంద్రశేఖర్, కోశాధికారిగా కరుణాకర్‌లను, మరో పదిమందిని కార్యవర్గ సభ్యులుగా ఎన్నుకున్నారు.

# ఆదివాసీల మనుగడ పరిరక్షణకు దశల వారి పోరాటం



**కొత్తగూడ, మే 28, ప్రభాతవార్త**

తెలంగాణ రాష్ట్రములోని ఆదివాసుల మనుగడ పరిరక్షణ కోసం రాష్ట్ర వ్యాప్తంగా ఆదివాసీ తుడుందెబ్బ జన చైతన్య యాత్ర సాంస్కృతిక కళా రూపాల కార్యక్రమాల ద్వారా ఆదివాసీలను మమేకం చేస్తూ భారత రాజ్యాంగంలో కల్పించబడ్డ ఆదివాసీ హక్కుల అమలు కోసం రాజీ లేని నిర్మాణాత్మక క్షేత్రస్థాయిలో పోరాటాలను దశల వారిగా కొనసాగించడం కోసం ఆదివాసీ హక్కుల పోరాట సమితి తుడుందెబ్బ ఆదివాసీలకు పిలుపునిస్తుందని రాష్ట్ర నాయకుడు ఆగబోయిన రవి అన్నారు. రాష్ట్రములో ఆదివాసీలను బూర్జువ రాజకీయ పాలక వర్గ పార్టీలు ఓటు బ్యాంకుగా మాత్రమే వాడుకుంటూ ఆదివాసీలను ఏ రంగంలోను అభివృద్ధి చేయకపోగా కనీస గుర్తింపు ఇవ్వడం లేదని వివిధ రాజకీయ పార్టీలలో ప్రజా ప్రతినిధులుగా చలామణి అవుతున్న ఆదివాసీ రాజకీయ నాయకులు పాలక వర్గ వంచన చేరి ప్రభుత్వం,పార్టీలు ఆదివాసీలకు తీరని అన్యాయం తలపెడుతున్నారన్నారు. వారి రాజకీయ మనుగడ కోసం మాత్రమే పరితపిస్తున్నారే తప్ప ఆదివాసీల భవిష్యత్ కోసం పట్టింపు లేకుండా వ్యవహరిస్తూ తమ అవసరాలకు మాత్రమే ఆదివాసీ జాతి సెంటిమెంట్ వినియోగించుకుంటూ పబ్బం గడుపుకుంటున్నారని, ఆదివాసీల ప్రాంతంలో రాజకీయ పార్టీ కనుసన్నల్లో ఆదివాసీల హక్కులు,చట్టాల ఉల్లంఘనతో పాటు అనేక రకాలుగా దోపిడి కొనసాగుతుందని వాటిని కట్టడి చేయాల్సిన అధికార యాంత్రాంగం కళ్ళుమూసుకొని ఏమి నకపదనట్లుగా నటిస్తుందని అందుకే తుడుందెబ్బ ఉద్యమాన్ని బలోపేతం చేస్తూ ఆదివాసీలనే చైతన్య పరిచి దశల వారీగా పోరాటంను చేయాలని ఇందుకోసం ఆదివాసీ యువత మహిళలు మేధావులు తుడుదెబ్బ నిర్వహించబోయే పోరాటం కలిసి వచ్చి ఆదివాసీ జాతి మనుగడను కాపాడుకోవాలని అన్నారు.

## ఘనంగా పూర్వ విద్యార్థుల సమ్మేళనం



**కేసముద్రం, మే 28, ప్రభాతవార్త**

మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలకు చెందిన 1982–83 ఎస్ఎస్‌సి బ్యాచ్ పూర్వ విద్యార్థులు ఆదివారం సమ్మేళన కార్యక్రమం నిర్వహించారు. పూర్వ విద్యార్థులందరు సతీసమేతంగా తరలివచ్చి పాఠశాల ప్రాంగణం వేదికగా కలుసుకున్నారు. చిన్ననాటి జ్ఞాపకాలను నెమరువేసుకున్నారు. వారి బ్యాచ్‌మెట్ సుమలత ఆర్థిక ఇబ్బందులు ఎదర్కొంటున్నట్లు తెలుసుకొని అందరు కలిసి ఆమెకు రూ.50వేలు ఆర్థికసాయమందించారు. ఈ కార్యక్రమంలో మచ్చ ఐలయ్య, పోలేపల్లి సంజీవరెడ్డి, పాల్వాయి రమాదేవి, మంచన మనోహర్, పొక్కుల సదానందం, ఓలం శ్రీనివాస్, చెవుల అమరేందర్, గంటా రఘోత్తంరెడ్డి, ఉప్పల ఏకాంతం పాల్గొన్నారు.

## పురుషోత్తంరెడ్డికి నివాళులర్పించిన రవిచంద్ర



**కేసముద్రం, మే 28, ప్రభాతవార్త**

రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కేసముద్రం మండల మాజీ జెడ్పీటీసి పురుషోత్తం రెడ్డి మృతదేహాన్ని రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర సందర్శించి నివాళులర్పించారు. రోడ్డు ప్రమాదంలో పురుషోత్తంరెడ్డి అకాల మరణం చెందడం బాధాకరమన్నారు. ఎమ్మెల్సీ బసవరాజు సారయ్యతో కలిసి హన్మకొండ శాంతినగర్‌లోని పురుషోత్తంరెడ్డి నివాసగృహానికి వెళ్లిన రవిచంద్ర తన సంతాపాన్ని ప్రకటించి పురుషోత్తంరెడ్డి పార్థివదేహంపై పుష్పగుచ్ఛం ఉంచి శ్రద్ధాంజలి ఘటించారు. మృతుడి సోదరుడు మాజీ ఎమ్మెల్యే నరేందర్‌రెడ్డిని, పురుషోత్తంరెడ్డి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఇదిలా ఉండగా మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ కూడా సతీసమేతంగా పురుషోత్తంరెడ్డి పార్థివదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు.

## దీక్షాదివస్‌ను జయప్రదం చేయండి



**కొత్తగూడ, మే 28, ప్రభాతవార్త**

ఎన్నో పోరాటల తర్వాత అనేక మంది ప్రాణ త్యాగాలతో ఏర్పడిన భౌగోళిక తెలంగాణలో ఆశించిన ఆకాంక్షలు నెరవేరలేదని దీనిపై జూన్ 2 నుండి 12 వరకు మండల, డివిజన్ జిల్లా కేంద్రాలలో దీక్షదివస్ జరపాలని సిపిఐ(ఎంఎల్) ప్రజాపంద కొత్తగూడ, గంగారం మండలాల కార్యదర్శి పూనెం ప్రభాకర్ అన్నారు. కొత్తగూడ మండల కేంద్రంలో నేడు ఏర్పాటు చేసిన ముఖ్య కార్యకర్తల సమావేశంలో ఆయన ప్రసంగిస్తూ తెలంగాణ ఏర్పడి రెండు దశాబ్దాలు గడించిందని అన్నారు. ఉద్యమ సమయంలో ఇచ్చిన హామీలు ఏవి నెరవేరలేదని కేసిఆర్ కుటుంబం మాత్రమే రెండు శతాబ్దాలుగా లబ్ధిపొందుతుందని ఆయన అన్నారు. ఇంటికో ఉద్యోగం ఇవ్వలేదని, రైతు రుణమాఫీ అమలు కాలేదని, పోడు భూములకు పట్టాలు ఇవ్వలేదని, నిరుద్యోగ భృతి అందటం లేదని, రేషన్ కార్డుల పంపిణీ అటుకెక్కిందని, అర్హులైన వారందరికి పెన్షన్స్ అందటం లేదని, రేషన్ కార్డుల పంపిణీ అటుకెక్కిందని అర్హులైన వారందరికి పెన్షన్స్ అందటం లేదని, అర్హులందరికి ఇళ్ల నిర్మాణం పూర్తి కాలేదని తదితర డిమాండ్లను పరిష్కరించటంలో విఫలమైన రాష్ట్ర ప్రభుత్వం ఉత్సవాలు జరపటానికి అర్హత లేదన్నారు. ఈ కార్యక్రమంలో ప్రజలు పెద్ద ఎత్తున పాల్గొని జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఇంకా డివిజన్ నాయకులు, ఈక బిక్షం, సంయుక్త మండలాల నాయకులు కంగాల పాపయ్య, కురుసము రంగయ్య, చిత్తారి పాపయ్య, జోగ రాములు తదితరులు పాల్గొన్నారు.

## దళితరత్న పురస్కారం అందుకున్న ఎల్లయ్య



**గూడూరు, మే 28, ప్రభాతవార్త**

గూడూరు ఎస్సీ కాలనీకి చెందిన ఎమ్మార్పీఎస్ టిఎస్ జిల్లా ప్రధాన కార్యదర్శి బోడ ఎల్లయ్య దళితరత్న పురస్కారాన్ని అందుకున్నారు. ఈమేరకు మహబూబాబాద్ ఎమ్మెల్యే శంకర్‌నాయక్ ఆదివారం ఎల్లయ్యను శాలువాతో సత్కరించి సర్టిఫికెట్ అందజేసారు. ఈ సందర్భంగా ఎల్లయ్య మాట్లాడుతూ డాక్టర్ బిఆర్‌అంబేద్కర్ 132వ జయంతి సందర్భంగా ప్రభుత్వం తనకు దళితరత్న అవార్డు ప్రకటించిందన్నారు. ఎమ్మార్పీఎస్ ఉద్యమంలో పని చేయడంతో పాటు పలు సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించిన నేపథ్యంలో తనకు ఈ పురస్కారం దక్కిందన్నారు. కరోనా సమయంలో బాధితులకు తన స్వంత ఖర్చులతో నిత్యావసర సరుకులు అందజేసానని, మృతుల కుటుంబాలకు నగదు, బియ్యం రూపంలో సాయమందించి ఆదుకోవడం జరిగిందని, ప్రభుత్వం ద్వారా దళితబంధు పథకం కింద లబ్ధిపొందిన సమయంలో 40 నిరుపేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు, కూరగాయలు పంపిణీ చేయడం జరిగిందని బోడ ఎల్లయ్య తెలిపారు. తనకు దళితరత్న అవార్డు లభించడానికి సహకరించిన వారందరికీ ఎల్లయ్య ఈ సందర్భంగా కృతజ్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే సత్కరించిన కార్యక్రమంలో కత్తి వెంకన్నతో పాటు పలువురు ఎమ్మార్పీఎస్ నాయకులు పాల్గొన్నారు.

# దివ్యాంగులకు ప్రత్యేక కమ్యూనిటీ హాల్‌ను ఏర్పాటు చేయాలి

**వరంగల్ జిల్లా కలెక్టర్‌కు వినతి పత్రం అందజేత**

**నవతెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎండి అజీమ్**

**వరంగల్ ప్రభాతవార్త మే 28:** దివ్యాంగుల అవసరాల నిమిత్తం గ్రేటర్ వరంగల్‌లో ప్రత్యేక కమ్యూనిటీ హాల్‌ను ఏర్పాటు చేయాలని నవతెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు ఎండి అజీమ్ అధ్యక్షతన దివ్యాంగుల కోసం ప్రతి నెల చివరి శనివారం ఏర్పాటు చేసిన గ్రీవెన్‌సెల్‌లో వరంగల్ జిల్లా కలెక్టర్ పి.ప్రావీణ్యకు వినతి పత్రం అందజేశారు. ఈ సంధర్బంగా అజీమ్ మాట్లాడుతూ దివ్యాంగులు సమావేశాలు లేదా ఇతరత్రా అవసరాలకోసం గ్రేటర్ వరంగల్‌లో కమ్యూనిటీ హాల్ కోసం ప్రభుత్వ స్థలం కెటాయించి నిర్మించాలని అన్నారు. నిలువ నీడ సరిగా లేని కొందరు దివ్యాంగులు అద్దె ఇండ్లల్లో ఉండే దివ్యాంగులు కాలం చేస్తే వారికి ఉండడానికి సరైన చోటు లేదని కలెక్టర్ పెద్ద మనుసుతో ఆలోచించి కమ్యూనిటీ భవణం ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు. వినతి పత్రం తీసుకున్న కలెక్టర్ సానుకూలంగా స్పందించి వీలైనంత త్వరలో పరిష్కరిస్తానని



హామీ ఇచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో వరంగల్ జాల్లా అధ్యక్షులు బండి చక్రపాణి, జిల్లా కార్యదర్శి అంబటి రాజేందర్, జిల్లా కోశాధికారి గై.సతీష్, సభ్యులు అశోక్, శ్రీధర్, సాదీక్, షబ్బీర్, బత్తిని రాజు తదితర దివ్యాంగులు పాల్గొన్నారు.

# రాజనాలలను పరామర్శించిన ఎంపి వద్దిరాజు చైర్మన్ ఎమ్మెల్యే



**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:** గ్రేటర్ వరంగల్ జిల్లా తూర్పు నియోజకవర్గానికి చెందిన బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు రాజనాల శ్రీహరి మాతృమూర్తి రాజనాల సత్యకళావతి ఇటీవల గుండెపోటుతో మరణించిన విషయం తెలుసుకున్న ఎంపి వద్దిరాజు రవిచంద్ర టిఎస్ఆర్టీసి చైర్మన్ మెట్టు శ్రీనివాస్, వర్ధన్నపేట ఎమ్మెల్యే, బిఆర్ఎస్ వరంగల్ జిల్లా అధ్యక్షులు అరూరి రమేష్, వీరు రాజనాల శ్రీహరి నివాసానికి వెళ్లి ఆయనను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కూసం శ్రీనివాస్, డివిజన్ అధ్యక్షులు మర్రి రవి, బండ్ల సురేందర్, సంపత్, కోలా గోపాల్, పోలెపాక ప్రసాద్, జన్వ కుమార్‌తో పాటు కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# జూన్ 4న జరిగే ప్రజాగర్జన బహిరంగసభను జయప్రదం చేయండి

**జఫర్‌గడ్, మే28 ప్రభాతవార్త :** జూన్ 4న జరిగే చలో కొత్తగూడెం ప్రజాగర్జన బహిరంగ సభను జయప్రదం చేయాలని సీపీఐ పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు, మండల కార్యదర్శి జువారి రమేష్ తెలిపారు. ఆదివారం మండలకేంద్రంలో వాల్‌పోస్టర్ విడుదల చేశారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాలు ఎండగట్టేందుకు ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై నెలరోజులపాటు రాష్ట్రమంతటా ఇంటింటికి సీపీఐ కార్యక్రమాన్ని నిర్వహించి కొత్తగూడెంలో లక్షమందితో భారీ మహాగర్జనను చేపట్టిందన్నారు. మోడీ హఠావో దేశ్ బచావో అనే నినాదంతో సీపీఐ అనేక ఉద్యమాలు నిర్వహించిందన్నారు. రాష్ట్రంలో కేసీఆర్‌పాలన సంక్షేమ పథకాలు అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని అన్నారు. చెప్పేది ఒకటి చేసేది మరొకటని, ఇచ్చిన హామీలు ప్రజల చెంత చేరకుండా ప్రజాప్రతినిదులే అధికార దుర్వినియోగానికి




పాల్పడుతున్నారన్నారు. అయినా కొట్లాడి తెచ్చుకున్న కొంతమంది చేతుల్లో తెలంగాణ బంధీ అయ్యిపోయిందన్నారు. పాలకుల మెడలు వంచాలంటే కమ్యునిస్టుల ప్రాతినిథనయం చట్టసభల్లో ఉండాలని, కార్మికులు, కర్షకులు స్పందించాలన్నారు. మహాగర్జన బహిరంగ సభకు లక్షలాదిగా తరలిరావాలని పిలుపు నిచ్చారు. కార్యక్రమంలో ఎండి.యాకూబ్‌పాషా, పెండ్యాల సమ్మయ్య, సీనియర్ నాయకులు కూరపాటి చంద్రమౌళి, మంద బుచ్చయ్య, అన్నెపు అజయ్, కలకోట ప్రభాకర్, వెంకటయ్య, రాజయ్య పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయిలో సీఎం కప్‌కు ఎంపికైన క్రీడాకారులను

**అభినందించిన మేయర్**

**- 9మంది క్రీడాకారులకు రాకెట్లు అందజేసిన మేయర్**



**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:** గ్రేటర్ వరంగల్ జిల్లా స్థాయిలో జరిగిన సీఎం కప్ బ్యాడ్మింటన్ పోటీల్లో గెలుపొంది రాష్ట్రస్థాయిలో సీఎం కప్‌కు ఎంపికైన క్రీడాకారులను మేయర్ గుండు సుధారాణి అభినందించారు. ఆదివారం జిడబ్ల్యూఎంసి ఇండోర్ స్టేడియంలో బాడ్మింటన్‌లో శిక్షణ పొంది రాష్ట్రస్థాయిలో ఎంపికైన వరంగల్ జిల్లా నుండి ఏడుగురు హనుమకొండ జిల్లా నుండి ఇద్దరు మొత్తం 9మంది క్రీడాకారులను అభినందిస్తూ ప్రోత్సహకంగా మేయర్ రాకేట్లు(బ్యాడ్మింటన్ బ్యాట్లను) అందజేశారు. సోమవారం నుండి హైదరాబాద్‌లో జరిగే రాష్ట్రస్థాయి సీఎం కప్ పోటీల్లో విజేతలుగా నిలవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో బ్యాడ్మింటన్ కోచ్ శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

# మంత్రిని మర్యాదపూర్వకంగా కల్సిన మున్సిపల్ కమీషనర్



**ప్రభాతవార్త- పోచమ్మమైదాన్:** గ్రేటర్ వరంగల్ మున్సిపల్ కార్పొరేషన్ నూతన కమీషనర్గఆ ఇటీవల నియమితులైన రిజ్వాన్ బాషాషేక్ ఆదివారం రాష్ట్ర పంచాయతీ రాజ్ గ్రామీణాభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖల మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావును హన్మకొండ కలెక్టరేట్ కార్యాలయంలో మర్యాదపూర్వకంగా కలిసి పుష్పగుచ్చాలను అందజేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ ఉన్నతాధికారులు తదితరులు ఉన్నారు.

# ఎమ్మెల్యే రాజయ్యతో తోటిపూర్వ విద్యార్థుల సమావేశం

**స్టేషన్‌ఘన్‌పూర్, మే28 ప్రభాతవార్త :** డివిజన్‌కేంద్రంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఎమ్మెల్యే రాజయ్యతో శివునిపల్లి ప్రభుత్వ బాలుర హైస్కూల్‌కు సంబంధించిన ఎమ్మెల్యేతోటి పూర్వ విద్యార్థుల అసోసియేషన్ అధ్యక్షులు జొన్నల రాజేశ్వరరావు, ఉపాధ్యక్షులు యంజాల ప్రభాకర్, సెక్రటరీ ఎండి.ఖాజామోయినుద్దీన్ ఆదివారం ప్రత్యేకంగా సమావేశమయ్యారు.



ఈసందర్బంగా శివునిపల్లి ప్రభుత్వ బాలుర హైస్కూల్‌కు సంబంధించి 1973నుంచి 2023వరకు 50సంవత్సరాల పూర్వ విద్యార్థులతోరానున్న రోజులలో ఒక గొప్ప సమావేశం ఏర్పాటు చేయాలని నిర్ణయించారు. అలాగే ఒకే పాఠశాలలో చదివి 50సంవత్సరాలు గడిచిన పూర్వ విద్యార్థులతో పాఠశాలలో మౌళిక వసతుల కల్పనకు పూర్వ విద్యార్థుల అసోసియేషన్ ద్వారా చేపట్టే ఇతర సేవా కార్యక్రమాల గురించి తోటి పూర్వ విద్యార్థి రాజయ్యతో సమావేశమై సమాలోచనలు చేయడం జరిగింది.